

రెండున్నర కేజీల వాసవీమాత బంగారు విగ్రహాన్ని ఆవిష్కరించిన బాలకృష్ణ దంపతులు

# వినుకొండ వార్త


దినపత్రిక

epaper.vinukondavartha.com

vnkvarta66@gmail.com

సంపుటి : 7 సంచిక : 8 గుంటూరు మంగళవారం 6 మే 2025 పేజీలు : 8 వెల : రూ. 2.00/-


శ్రీ విశ్వావసు నామ సంవత్సరం వైశాఖ మాసం వసంత ఋతువు ఉత్తరాయణం తిథి – నవమి రాహుకాలం – ప. 3.00 నుండి 4.30 వరకు. యమగండం – ఉ. 9.00 నుండి 10.30 వరకు. దుర్ముహూర్తం ఉ. 8.24 నుండి 9.12 వరకు. వర్జ్యము – ఉ. 6.27 నుండి 8.06 వరకు. అమృత ఘడియలు సా. 4.24 నుండి 6.04 వరకు




### ప్రపంచానికి తెలిసేలా పాక్ పై....

# త్రిముఖ దాడులు

## బ్లూప్రింట్ సిద్ధం.. మోదీ భారీ వ్యూహం!

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, ఉగ్రవాదులకు అండగా ఉంటున్న పాకిస్తాన్ పైన భారత్ యుద్ధానికి సిద్ధమైందా? ప్రపంచ దేశాలకు భారత సత్తా తెలిసేలాగా, పాకిస్తాన్ ను దెబ్బ కొట్టి దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అయ్యేలాగా పక్కా ప్లాన్ తో ముందుకు వెళుతుందా? పహల్గామ్ లో ఉగ్రదాడి ప్రతీకారంలో భాగంగా పాకిస్తాన్ తోక కత్తిరించడానికి భారత్ రెడీ అయిందా? త్రివిధ దళాలతో త్రిముఖవ్యూహంతో భారత్ వడివడిగా అడుగులు వేస్తోందా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తుంది.

**పాకిస్తాన్ పై దాడికి బ్లూ ప్రింట్ రెడీ...** పక్కా ప్లాన్ తో భారత్ యుద్ధానికి సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం భారత్ తీసుకుంటున్న చర్యలు, వేస్తున్న అడుగులు పాకిస్తాన్ పైన భారీ దాడికి సంకేతాలుగా కనిపిస్తున్నాయి. భారత్ పాకిస్తాన్ బోర్డర్ లో వేగంగా పరిణామాలు మారుతున్నాయి. ఇప్పటికే త్రివిధ దళాలతో సమావేశాలు నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోదీ త్రిముఖ దాడులకు సిద్ధమయ్యారు. పాకిస్తాన్ కు ఊపిరి సలపనివ్వకుండా దాడి చేసేందుకు బ్లూ ప్రింట్ కూడా రెడీ చేస్తున్నట్టు సమాచారం.

**అరేబియా సముద్రంలో నేవీ సిద్ధం...** వారం రోజుల్లో కార్యచరణ చేపట్టి, నిర్దిష్ట చర్యలు కూడా తీసుకోవడానికి భారత్ సిద్ధమైంది .ఇక అరేబియా సముద్రంలో నేవీ సర్వ సన్నద్ధమైంది. ఎల్ ఓ సి వెంబడి ఎనిమిది చోట్ల పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడితే అక్కడ భారత్ దీటుగా సమాధానం ఇచ్చింది. ఇప్పటికే సరిహద్దుల్లో భారీ సైన్యాన్ని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను మోహరించి భారత్ సిద్ధమవుతోంది.

**వ్యూహ ప్రతివ్యూహాలతో సిద్ధం అవుతున్న భారత్.. మోదీ వరుస భేటీలు...** పెద్ద ఎత్తున ఆర్మీ కదలికలు కూడా పాకిస్తాన్ పైన త్వరలో భారీ దాడి జరగబోతుంది అన్న సంకేతాలను ఇస్తున్నాయి. రష్యా నుంచి ఇగ్లా ఎస్ క్షిపణులను కొనుగోలు చేసి భారత్ సమరానికి సై అంటుంది. అటు ప్రధాని మోదీ వరుసగా త్రివిధ దళాధిపతులతో భేటీ అవుతూ యుద్ధ సన్నద్ధత పైన ఆరా తీస్తున్నారు.

పాకిస్తాన్ తమపైన ఎదురు దాడి చేస్తే తిప్పి కొట్టేందుకు భారత్ అన్ని రకాల అస్త్ర, శాస్త్రాలతో సిద్ధమవుతోంది.

**ఈ వారం కీలక నిర్ణయం...** వ్యూహ, ప్రతివ్యూహాలతో త్రివిధ దళాలు పాకిస్తాన్ ను చుట్టుముట్టి కోలుకోలేని విధంగా దెబ్బ కొట్టే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మోదీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఏ క్షణమైనా యుద్ధం ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే రెండు దఫాలుగా భద్రతా వ్యవహారాల క్యాబినెట్ భేటీ జరిగింది. ఈవారం మరో మారు సమావేశం జరగనున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా వేగంగా మారుతున్న పరిణామాలు భారత్ పాకిస్తాన్ కు చుక్కలు చూపిస్తుంది అన్న భావన కలిగిస్తుంది. యుద్ధమే జరిగితే భారత్ ప్రపంచానికే తమ సత్తా తెలిసేలా చెయ్యాలనే ప్లాన్ లో ఉంది.



## బెంగళూరులో ఒకే వేదికపై చంద్రబాబు, రేవంత్

హైదరాబాద్ / అమరావతి : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బెంగళూరులో కలుసుకుంటున్నారు.ఒకే వేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచుకుంటున్నారు. ఈ నెల 9వ తేదీన ఈ నెల 9న బెంగళూరుకు సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి లు హాజరు కానున్నారు. ఓ మీడియా సంస్థ సదస్సులో పాల్గొననున్న ఇద్దరు సీఎంలు వివిధ అంశాలపై చర్చించనున్నారు.

వేర్వేరు అంశాలపై...సదస్సులో పాల్గొననున్న కేంద్రమంత్రులు, పలువురు ప్రముఖులు కూడా హాజరు కానున్నారు. సామాజిక న్యాయం, తెలంగాణ ప్రభుత్వం సర్వేపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటమ్ వ్యాలీ, ఎడ్యుకేషనల్ హబ్స్, సంకీర్ణ రాజకీయాలు, సుపరిపాలనపై ప్రసంగించనున్నారు.

## అఫిషియల్ : ప్రధాని వస్తున్నారు.. ఏర్పాట్లు చేసుకోండి!




అమరావతి : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రెండు రోజుల కిందటే అమరావతి రాజధాని ప్రాంతంలో పర్యటించారు. రాజధాని పనులకు పునః ప్రారంభం కూడా చేశారు. అయితే.. ఇప్పుడు మరోసారి ప్రధాని రాకకు సంబంధించిన అధికారిక సమాచారం.. రాష్ట్రానికి చేరింది. ప్రధాన మంత్రి కార్యాలయ సెక్రటరీ రాష్ట్ర ప్రభుత్వానికి, అదేసమయంలో విశాఖపట్నం కలెక్టర్‌కు కూడా.. లేఖ రాశారు. 'ప్రధాని వస్తున్నారు.. ఏర్పాట్లు చేసుకోండి' అని ఆయన పేర్కొన్నారు. కాగా.. ప్రధాని వచ్చే నెల జూన్ 21న మరోసారి రాష్ట్రానికి వస్తున్నారు. ఇది కూడా సీఎం చంద్రబాబు ఆహ్వానం మేరకే కావడం గమనార్హం. ఇటీవల అమరావతి పనుల పునః ప్రారంభం సందర్భంగా.. సీఎం చంద్రబాబు.. ప్రధానిని యోగా దినోత్సవానికి పిలిచారు. ఆయ న అప్పుడు దాదాపు ఓకే చెప్పారు. అయితే.. యోగా కు ప్రపంచ ప్రఖ్యాతి తీసుకువచ్చిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా కూడా కేంద్రం దీనిని నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధాని రాకపై సందేహాలు ఉన్నాయి. అయితే.. ఏమనుకున్నారో.. ఏమో ప్రధాని అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లిన రెండో రోజే.. ఏపీకి జూన్ 21, యోగా దినోత్సవానికి వస్తున్నట్టు ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో స్పష్టం చేయడం గమనార్హం. అయితే.. ప్రధాని ఎంచుకున్న జిల్లా విశాఖపట్నం కావడం గమనార్హం.

వాస్తవానికి సీఎం చంద్రబాబు అమరావతిలో యోగా నిర్వహించాలని భావిస్తున్నట్టు తెలిసింది. అమరావతి పేరును మరింత ప్రచారం చేసుకునేందుకు.. అందరి దృష్టి పడేలా చేసేందుకు సీఎం చంద్రబాబు.. అమరావతిలోనే యోగా చేపడితే బెటర్ అని అనుకుంటున్నారు. కానీ.. తాజాగా ప్రధాని మాత్రం విశాఖను ఎంచుకున్నారు. దీంతో ఇటీవలే వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రఖ్యాత విశ్వవిద్యాలయం.. ఆంధ్రా యూనివర్సిటీలో రాష్ట్రం పక్షాన అధికారికంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని.. ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. ప్రధాని మోడీ కూడా అక్కడకే వస్తున్న నేపథ్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వేదికగా.. యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. మొత్తానికి ప్రధాని పర్యటన మరోసారి ఖరారు కావడం పట్ల కూటమి నాయకులు హ్యాపీగా ఫీలవుతున్నారు.




### తల్లికి వందనం - అన్నదాత సుఖీభవ

# జూమలుకు కసరత్తు!

## ఈ నెల నుండే రెండు పథకాలు!!

అమరావతి : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ముహూర్తం ఖరారు చేసిన చంద్రబాబు ఇంకా ఎంతో కాలం నిరీక్షించాల్సిన అవసరం లేదని తాజా ప్రకటనతో స్పష్టం చేశారు. గతంలో ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతు ఖాతాలో 20000 జమ చేస్తామని చెప్పిన చంద్రబాబు, ఇచ్చిన మాట ప్రకారం పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. పార్టీ కార్యవర్గంతో మాట్లాడిన చంద్రబాబు ఇక ఇదే విషయాన్ని వెల్లడించారు. కడపలో 27, 28, 29తేదీలలో మహానాడు జరగనున్న నేపథ్యంలో ఈనెల 18వ తేదీ నాటికి రాష్ట్ర స్థాయి కమిటీలు మినహా మిగతా అన్ని కమిటీలను వేయాలని చంద్రబాబు సూచించారు. ఇక మహానాడు తర్వాత రాష్ట్ర స్థాయి కమిటీలను వేయనున్నట్టు గుజరాత్ మోడల్ రాష్ట్రంలోనూ అమలవ్వాలని, సుస్థిర ప్రభుత్వం ఉండడంతో గుజరాత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు.

**తల్లికి వందనంపై చంద్రబాబు ప్రకటన...** ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నా, పార్టీకి కూడా అంతే ప్రాధాన్యత ఇస్తున్నామని, సంవత్సరం పాలనలో స్పష్టమైన మార్పు చూపించి ప్రజలకు నమ్మకాన్ని కలిగించామన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో తమ ప్రభుత్వం ముందు వరుసలో ఉందని తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలకు పాఠశాలల ప్రారంభానికి ముందే 15 వేల రూపాయలు చొప్పున అందజేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

**ప్రజల్లోకి ఈ విషయాలు తీసుకెళ్ళండి.. చంద్రబాబు ఆదేశం...** 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలా పని చేయనున్నామని, పోలవరానికి నిధులు రాబట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన పింఛన్లు అందజేస్తున్నామని, దీపం 2 కింద కోటి మందికి పైగా లబ్ధిదారులకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, 16347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని వీటన్నింటినీ ప్రజలలోకి తీసుకువెళ్లాలని చంద్రబాబు పార్టీ శ్రేణులకు సూచించారు. ఇదే సమయంలో అన్నదాత సుఖీభవ పైన తీపి కబురు చెప్పి ఈ నెలలో ప్రారంభిస్తామన్నారు.

# రక్తకన్నీరు నాగభూషణం పుస్తక ఆవిష్కరణ



గుంటూరు(వి.ఎన్. కె.వార్త)/నాటక రంగం నుండి ఆవిర్భవించిన మహానటుడు నాగభూషణం కళలకు, కళాకారులకు, సమాజానికి చేసిన సేవ నిస్వార్థమైనదని అన్నమయ్య గ్రంథాలయ వ్యవస్థాపకుడు లంకా సూర్యనారాయణ పేర్కొన్నారు. నటుడు చుండి నాగభూషణం గురించి తొలిసారిగా ప్రచురించిన పుస్తకాన్ని సోమవారం నాగభూషణం వర్ధంతి సందర్భంగాసూర్యనారాయణ ఆవిష్కరించారు. గుంటూరు బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య గ్రంథాలయంలో జరిగిన 'రక్తకన్నీరు నాగభూషణం'పుస్తకావిష్కరణ కార్యక్రమంలో లంకా సూర్యనారాయణ మాట్లాడుతూ..పాశ్చాత్య వ్యామోహంలో సనాతన సంప్రదాయాలను తొక్కేసి, స్త్రీ లోలుడైన ఒక వ్యసన పరుడు పశ్చాత్తాపంతో తన తప్పును తెలుసుకున్న పాత్రలో నాగభూషణం రక్తకన్నీరు నాటకం మరియు చిత్రం ద్వారా అద్భుతమైన నటనను అందించారని కొనియాడారు. కుష్టురోగం వచ్చి, కళ్ళు పోయిన పాత్రలో రక్తకన్నీరులో నాగభూషణం పలికిన సంభాషణ ఉచ్చారణ ప్రేక్షకుల గుండెల్ని పిండేస్తుందన్నారు. కేవలం నాటకాల ద్వారానే ఆయన సమాజ చైతన్యాన్ని తీసుకువచ్చారని ప్రశంసించారు. సెంట్రల్ ఎక్సైజ్ విశ్రాంత సూపరింటెండెంట్ గుమ్మడి సీతారామయ్య మాట్లాడుతూ..ముప్పై ఏళ్ల పాటు రంగస్థలం మీద నాగభూషణం రక్తకన్నీరు నాటకం వెలిగిందని, వేల ప్రదర్శనలు సాగాయన్నారు. రక్తకన్నీరు నాటకం పేరును ఇంటి పేరుగా మార్చుకున్న నాగభూషణం, సినిమాల్లో నటిస్తున్నా, నాటక రంగాన్ని మర్చిపోలేదన్నారు. రక్తకన్నీరు ఒక కొత్త చరిత్ర లిఖించిందన్నారు.

అందులో ఆయననటనచిరస్మరణీ యమన్నా రు. తెలుగు నాటకరంగ పుటలలో రక్తకన్నీరుకు సుస్థిరస్థానం దక్కుతుందన్నారు జి.ఎన్.టి నావ రింటెండెంట్ మిక్కిలినేని శ్రీనివాస్ మాట్లాడుతూ..నాగభూషణం నటనలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ ప్రజాదరణ పొందారన్నారు. నటుడిగా విభిన్న పాత్రలు చేసిన ఆయనకు అరుదైన ఖ్యాతి దక్కిందన్నారు. విలన్ పాత్ర పోషణలో సొంత శైలి సృష్టించుకొనిరాణించారన్నారు. వెటకారం, వ్యంగం, హాస్యం ఆయన లో ఉట్టిపడేవన్నారు. నటన ఆయనకు కొట్టిన పిండి అని, ఏ పాత్రనైనా సునాయాసంగా పోషించగల నటదిగ్గజం అని కీర్తించారు. రజీ పబ్లికేషన్స్ ప్రతినిధి వేగి దుర్గారావు మాట్లాడుతూ.. ఎ.పి లో ఈ పుస్తకం తొలి ప్రతినిలంకాసూర్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించి, విడుదల చేస్తున్నామన్నారు. ఈ పుస్తకాన్ని ఒక అభిమాని ప్రచురించడంవిశేషమన్నారు.అన్నమయ్య గ్రంథాలయ పాలకులు సుహాసిని మాట్లాడుతూ..తమ గ్రంథాలయంలో మహానటుల అందరి జీవిత చరిత్రలు అందుబాటులోఉన్నాయన్నారు.ఈ పుస్తకాన్ని జర్నలిస్టు ఉదయగిరి ఫయాజ్ రచించారు.

# గుంటూరు జిల్లా వార్తలు





నగర పాలక సంస్థ, గుంటూరు(వి.ఎన్. కె.వార్త)గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు, కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. పిజిఆర్ఎస్ లో మేయర్ గారు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 23 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమ ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని మేయర్ గారు, కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా అర్జీలను ర్యాండమ్ గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకివెళ్లడానికివీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలుజిఎంసికార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారంతెలియచేయాలన్నారు.సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 33 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 20, ఇంజనీరింగ్ విభాగం 4, రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబంధించి 1 ఫిర్యాదు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగాపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు,సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిపి రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, మేనేజర్ బాలాజీ బాషా తదితరులు పాల్గొన్నారు.



నగర పాలక సంస్థ, గుంటూరు(వి.ఎన్. కె.వార్త)గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య కార్మికులు పిన్ పాయింట్ ప్రోగ్రాం మేరకు ఇళ్ల నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఆదేశించారు. సోమవారం కమిషనర్ బ్రాడీపేట, అశోక్ నగర్, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య విభాగ కార్మికులు తమకు కేటాయించిన ఇళ్ల నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రజలు రోడ్ల మీద, కాల్వల్లో వ్యర్థాలు వేయడం తగ్గుతుందన్నారు. కార్మికులు, కార్యదర్శులు ప్రతి రోజు చెత్త సేకరణకు వెళ్లే సమయాన్ని ప్రజలకుతెలియచేయాలన్నారు. వార్డ్ ల వారీగా బ్లాక్ స్పాట్స్ లేకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా గ్రీన్ మ్యాట్ లు, చెత్త వేయకూడదని బ్యానర్లను ఇంజినీరింగ్ అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేయాలన్నారు. వీధి వ్యాపారులు రోడ్ల మీద వ్యర్థాలు వేస్తే భారీ అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. లాడ్జి సెంటర్ హెచ్ఎల్ఆర్ నుండి బ్రాడీపేట వెళ్లే రోడ్ లో కొందరు రాత్రి సమయంలో చెత్త వేస్తున్నారని, ప్రజారోగ్య సిబ్బంది వారిని గుర్తించి, అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. అలాగే హెచ్ఎల్ఆర్ నుండి ప్రజలు నీరు పట్టుకునే ట్యాప్ దగ్గర అశుభ్రంగా ఉండడం గమనించి వెంటనే శుభ్రం చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, బయాలజిస్ట్ రామారావు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.





నగర పాలక సంస్థ, గుంటూరు(వి.ఎన్. కె.వార్త)గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు, కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. పిజిఆర్ఎస్ లో మేయర్ గారు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 23 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమ ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని మేయర్ గారు, కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా అర్జీలను ర్యాండమ్ గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకివెళ్లడానికివీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలుజిఎంసికార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారంతెలియచేయాలన్నారు.సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 33 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 20, ఇంజనీరింగ్ విభాగం 4, రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబంధించి 1 ఫిర్యాదు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగాపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. .కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు,సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిపి రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, మేనేజర్ బాలాజీ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రభుత్వ పథకాల అమలుకు ప్రాధాన్యత

**ఏడాది కాలంలో ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ప్రాజెక్టు-5.00 లక్షలుసమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి**



అమరావతి, మే 5:(వి.ఎన్.కె .వార్త.) ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రభుత్వ పథకాల అమలు తీరును మెరుగు పర్చేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంతృప్తి, ప్రభుత్వ సేవలను ఎంత మెరుగ్గా ప్రజలకు అందించబడుతున్నాయో అనే ఆలోచనతో కూటమి ప్రభుత్వంపని చేస్తున్నదన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఆర్టీజీఎస్, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు ఏవిధంగా అందుతు న్నాయి, వారి సంతృప్తి స్థాయి ఏ విధంగా ఉంది, ఏమైనా అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయా, అధికారులు ప్రజలను ఏ విధంగా అయినా ఇబ్బందులకుగురిచేస్తున్నారా అనే పలు అంశాలపై ఐవిఆర్ఎస్, ఇతర మార్గాల ద్వారా కొన్ని వేల మంది లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేసి నివేదికలను సేకరించడంజరుగుచున్నదన్నారు.గత కొన్ని మాసాలుగా సేకరించిన నివేదికలను పరిశీలిస్తే ప్రజల సంతృప్తి స్థాయి క్రమేణా పెరుగుతూ వస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఉదాహరణకు ఎన్.టి.ఆర్. భరోసా పింఛను పథకం అమలు తీరును గత మూడు నాలుగు మాసాలుగా పరిశీలిస్తే ప్రతి నెలా పింఛనుదార్ల సంతృప్తి స్థాయి పెరుగుతూ రావడం గమనించడం జరిగిందన్నారు. ఇంటి వద్దనే పింఛను ఇవ్వడం జరిగిందని 87.8% మంది, అధికారులు ప్రవర్తన బాగుందంటూ 85% మంది మరియు చాలా తక్కువ మంది అక్రమ వసూలుకుపాల్పడుతున్నారనే విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. రాజకీయ దృక్కోణంలో కొంత మంది లబ్ధిదారుల ప్రవర్తన ఏ విధంగా ఉన్నా సరే, వారిని శాంతపరుస్తూ వారి సంతృప్తి స్థాయిని కూడా మరింత పర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రెవిన్యూ సేవలు, హౌసింగ్ పై జరిగిన సమీక్షలో లబ్ధిదారులు అన్ని కోణాల్లో సంతృప్తి కరంగా ఉన్నట్లు ఐ.వి.ఆర్.ఎస్. నివేదికలు తెలుపుతున్నాయని మంత్రితెలిపారు.ప్రాజెక్టు-5.00 లక్షలు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుచున్నదని, ఆ లక్ష్య సాధనలో భాగంగా ఏడాది కాలంలో ఐదు లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యంతో ప్రాజెక్టు-5.00 లక్షల వినూత్నమైన కార్యాచరణను ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్స్ అందరికీ ఒక స్కిల్ టెస్టు పెట్టి, వారి స్కిల్స్ ను అంచనా వేసి, అందుకు దగ్గట్టుగా వారికి రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఇందుకై ఒక మానిటరింగ్ ఏజన్సీని మరియు సర్వే ప్లాట్ ఫార్మును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ర్యాండమ్ గా, శాంపుల్ గా దాదాపు 1,000 మందికి సచివాలయం వద్ద స్కిల్ టెస్టును నిర్వహించగా, ఇంజనీరింగ్ విద్యా ర్థులు అందరూ ఎటు వంటి శిక్షణ లేకుండా ఉద్యోగాలు పొందేందుకు అర్హత సాధించారన్నారు. అయితే సైన్సు, ఇతర విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించాల్సిన అవసరాన్ని గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఇదే విధంగా రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్స్ అందరికీ స్కిల్ టెస్టు పెట్టి వారి వృత్తి నైపుణ్యాన్ని గుర్తించడం, అవసరమైన వారికి వృత్తి నైపుణ్య శిక్షణను అందజేసే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇందుకై రియల్ టైమ్ ఎక్స్ట్రాక్ట్ ఆఫ్ జాబ్ డాటా యాంట్ యాప్స్ ను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.రియల్ టైమ్ గవర్నెన్సు ధరఖాస్తుల సకాలంలో పరిష్కారం....రియల్ టైమ్ గవర్నెన్సు, వాట్సాప్ గవర్నెన్సు అంశాలపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించడం జరిగిందని, జనవరి 30 నుండి ఏప్రిల్ 25 మధ్య కాలంలో దాదాపు 73.1 లక్షల ధరఖాస్తులు అందాయని, వాటిలో 36.38 లక్షల ధరఖాస్తులను విజయవంతంగా పరిష్కరించడం జరిగిందని మంత్రి తెలిపారు. వారానికి దాదాపు ఏడు లక్షల ధరఖాస్తులు వస్తున్నాయని, వాటిలో 50 శాతం వరకూ విజయవంతంగా పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి. పథుత్వం ధాన్యం కొనుగోలుకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేసినట్లు మంత్రి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఆదివారం కురిసిన అకాల వర్షం వల్ల ఏమైనా పంట, ఆస్తి, ప్రాణ నష్టాలు జరిగినట్లైతే మంగళవారానికల్లా సంబంధిత నివేదికను ప్రభుత్వానికి పంపాలని ముఖ్యమంత్రిఆదేశించారన్నారు. విపత్తుల నిర్వహణ నియమ నిబంధనల మేరకు మానవ, పశు నష్టాలకు సంబంధించి నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాలని విపత్తుల నిర్వహణ సంస్థను ముఖ్యమంత్రిఆదేశించారన్నారు.ప్రకృతి విపత్తులపై నెల రోజుల్లో ముందస్తు హెచ్చరిక..... ఉరుములు, మెరుపులు, పిడుగులు, వర్షాలు, తుఫాను, భూగర్భ జలాలు, వడగాల్పులు తదితర 30 రకాల ప్రకృతి విపత్తులు, అంశాలకు సంబంధించి ప్రజలను హెచ్చరిస్తూ అప్రమత్తం చేసేందుకు అవసరమైన సేవలను నెల రోజుల్లో అందుబాటులోకి తీసుకు రావాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. పిడుగులు పడటం వల్ల చాల మంది గొర్రెల కాపరులు మరణిస్తున్న నేపథ్యంలో దగ్గర్లోని సచివాలయ అధికారులు ఆయా ప్రాంతాలకు ముందుగానే చేరుకుని వారిని అప్రమత్తం చేసేందుకై ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

# అడ్వాన్స్ డ్ కోర్సుల్లో శిక్షణ కోసం ఒరాకిల్ తో ఏపి ప్రభుత్వ కీలక ఒప్పందం.మూడేళ్లలో 4లక్షలమందికి ఒరాకిల్ మై లెర్న్ ప్లాట్ ఫాం ద్వారా శిక్షణమంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒరాకిల్ ఎపిఎస్ఎస్డీసి నడుమ ఎంఓయు







అమరావతి:(వి.ఎన్. కె. వార్త) ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి చెందుతున్న ఐటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్ డ్ టెక్నాలజీస్ లో యువతకు శిక్షణఇచ్చి, వర్క్ ఫోర్స్ ను సిద్ధం చేయడానికి ప్రఖ్యాత సంస్థ ఒరాకిల్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒరాకిల్, ఏపిఎస్ఎస్డీసి ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. దీనిద్వారా ఎంపిక చేసిన యువతకు ఒరాకిల్ యూనివర్సిటీ లెర్నింగ్ సబ్ స్క్రిప్షన్ కంటెంట్ ఉచితంగా లభిస్తుంది. మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల యువతలో ఒరాకిల్ క్లౌడ్ నైపుణ్యాల కోసం చేయూత అందించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. తొలివిడాది లక్షమందికి, రెండు, మూడు సంవత్సరాల్లో లక్షన్నర మందికి చొప్పున మొత్తం 4లక్షలమందికి ఒరాకిల్ మై లెర్న్ డిజిటల్ ప్లాట్ ఫాం ద్వారా శిక్షణ ఇస్తారు.ఒరాకిల్ క్లౌడ్ ఎసెన్షియల్స్, ఓసిఐ ఫౌండేషన్స్, ఎఐ ఫౌండేషన్స్, డేటా సైన్స్, క్లౌడ్ సెక్యూరిటీ క్యూరేటెడ్ లెర్నింగ్ పాత్స్ పై శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. అప్ డేటెడ్ వర్షన్స్ లో గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ల కోసం లెర్నింగ్ కంటెంట్ ను ఎప్పటికప్పుడు నవీనీకరణ చేసి అభ్యర్థులకు అందిస్తారు. అదనపు మద్దతు, నెట్ వర్కింగ్ కోసం ఒరాకిల్ యూనివర్సిటీ కమ్యూనిటీలో అభ్యర్థులకు యాక్సెస్ కూడా లభిస్తుంది. ఒరాకిల్ ఇన్ హౌస్ బృందం అభివృద్ధి చేసిన ఈ కోర్సులను నేర్చుకోవడానికి అభ్యర్థులు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఒరాకిల్ అందించే ఎస్ ఐఐ సేవలను అభ్యర్థులు నమోదు చేసుకోవడానికి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ప్రత్యేకంగా వెబ్ సైట్ రూపొందిస్తుంది. ఒరాకిల్ నిర్దేశించిన అర్హత ప్రమాణాలకు లోబడి అభ్యర్థులను ఎంపికచేస్తారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ ఎండి %ం% సిఈఓ గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్ కుమార్, ఒరాకిల్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్రకుమార్, సీనియర్ సేల్స్ డైరెక్టర్ దేబప్రియ నందన్, వైస్ ప్రెసిడెంట్ (ఇపాక్ స్కిల్ డెవలప్ మెంట్) తపన్ రాయ్, బెంటలీ సేల్స్ మేనేజర్ షకీల్ అహ్మద్ మొహమ్మద్, ప్రిన్సిపాల్ క్లౌడ్ ఆర్కిటెక్ట్ వెంకటశివ సక్కా, కంట్రీ హెడ్ అక్షేష్ ఖండేపార్కర్ తదితరులు పాల్గొన్నారు.




పోలవరం: పోలవరం ప్రాజెక్టును అంతర్జాతీయ నిపుణుల బృందం సందర్శించింది. ఇక్కడ జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ బృందం తగు సూచనలు, సలహాలను జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు ఇవ్వనుంది. అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొన్నెల్లి, సీన్ హించ్ బెర్గర్, జియాన్ఫ్రాన్కో డి సికో, డేవిడ్ బి పాల్ ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించారు. వీరితో పాటు పీపీఏ సభ్య కార్యదర్శి ఎం.రఘురాం, కేంద్ర జలసంఘం అధికారులు, సరబ్జిత్ సింగ్ భక్షి, రాకేశ్, అశ్వనీ కుమార్ వర్మ, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, సీఎస్ఎంఆర్ఎస్ అధికారులు మనీష్ గుప్తా, లలిత్ కుమార్ సోలంకి పనులు జరుగుతున్న తీరుపై సమీక్షించారు. ప్రాజెక్టు సీఈ కె.నరసింహమూర్తి, ఎంఈఐఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్‌బాబు పనుల పురోగతిని వారికి వివరించారు. నిపుణుల బృందం సభ్యులు డయాఫ్రం వాల్ పనులు, ఎగువ కాఫర్ డ్యామ్ పటిష్ఠతపై ఆరా తీశారు.

**కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఏపీ ప్రభుత్వం లేఖ..** కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. ఇవాళ్టి త్రిసభ్య కమిటీ సమావేశానికి హాజరు కాలేమని అందులో పేర్కొంది. పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు నిపుణులు వస్తున్నారని అందులో వివరించింది. ఈ నెల 10 తర్వాత త్రిసభ్య కమిటీ భేటీ ఏర్పాటు చేయాలని ఏపీ ఈఎన్‌సీ కోరారు. ఇకపై కృష్ణా బోర్డు సమావేశాలు విజయవాడలోనే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# లిక్కర్ స్కాం.. జగన్ బ్యాచ్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ




న్యూఢిల్లీ, మే 5: ఏపీ లిక్కర్ స్కామ్‌లో జగన్ బ్యాచ్‌కు సుప్రీం కోర్టు ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసుకు సంబంధించి కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్పకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈనెల 7న ఏపీ హైకోర్టులో విచారణ ఉన్నందున జోక్యం చేసుకోబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. ముగ్గురిని అరెస్ట్ చేయాలనుకుంటే చేయవచ్చని చెబుతూ.. తదుపరి విచారణను సుప్రీం కోర్టు ఈనెల 8కి వాయిదా వేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నిందితులు కె.ధనంజయ రెడ్డి, పి.కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప సుప్రీంను ఆశ్రయించారు. ఈ పిటిషన్స్‌పైన జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు (సోమవారం) విచారణ జరిపింది. అయితే ఏపీ హైకోర్టులో విచారణ పెండింగ్‌లో ఉన్నందున ఎటువంటి మధ్యంతర ఉపశమనం కలిగించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎల్లుండి ఏపీ హైకోర్టులో విచారణ ఉన్నందున తాము వెంటనే జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. అయితే ఈ కేసుకు సంబంధించి ఈనెల 7న ఏపీ హైకోర్టులో విచారణ ఎలా సాగింది, హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుందనే విషయాన్ని తెలియజేయాలని.. ఆ తరువాత ఈనెల 8న దీనిపై తదుపరి విచారణ జరుపుతామని ధర్మాసనం వెల్లడించింది. అప్పటి వరకు అయినా అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉపశమనమైనా కలిగించాలంటూ ముగ్గురు తరపున న్యాయవాదులు కోర్టును కోరారు. కానీ అందుకు ధర్మాసనం నిరాకరించింది.

ఈనెల 7 వరకు కూడా మిమ్మల్ని మీరు రక్షించుకోలేరా అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది ధర్మాసనం. అరెస్ట్ చేయబోమంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అయినా స్టేట్‌మెంట్ ఇవ్వాలని ముగ్గురు నిందితుల తరపున న్యాయవాదులు కోరారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధి, అధికారాల ప్రకారం కావాలంటే అరెస్ట్ కూడా చేసుకోవచ్చని.. ఆ స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని జస్టిస్ పార్థివాలా ఈ సందర్భంగా తెలిపారు. ఎల్లుండి విచారణలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని ఏపీ హైకోర్టుకు సుప్రీం కోర్టు సూచించింది. కేసుకు సంబంధించిన మెరిట్స్‌పై తాము ఎలాంటి కామెంట్ చేయడం లేదని.. నిర్ణయాధికారం హైకోర్టుదే అని సుప్రీం కోర్టు వెల్లడించింది. హైకోర్టులో విచారణ ముగిసి ఆదేశాలు ఇచ్చిన తర్వాత తదుపరి విచారణ చేపడతామని, హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను వెంటనే సుప్రీం కోర్టులో దాఖలు చేయాలని పిటిషనర్లకు ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 8కి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.






# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: కొలుసు పార్థసారథి

అమరావతి: పింఛను పంపిణీలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఏపీ సమాచారశాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా పింఛను అందించే బాధ్యత అధికారులదేనని చెప్పారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల పంపిణీలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అకాల వర్షాలు, పంట నష్టంపై సీఎం సమీక్ష నిర్వహించారని, కొన్ని చోట్ల ధాన్యం తడిసినట్లు కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. “రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏ రైతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధాన్యం ఎలా ఉన్నా ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేస్తుంది. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది”అని పార్థసారథి తెలిపారు.


## రెండున్నర కేజీల వాసవీమాత బంగారు విగ్రహాన్ని ఆవిష్కరించిన బాలకృష్ణ దంపతులు




శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వార్షికోత్సవం ఘనంగా జరుగుతోంది. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ చేసి 85 ఏళ్లు గడిచిన సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇటీవల రెండున్నర కేజీల బంగారంతో (విలువ సుమారు రూ.3 కోట్లు) తయారు చేసిన వాసవీమాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే బాలకృష్ణ దంపతులు ఆ విగ్రహాన్ని ఆవిష్కరించి బంగారు పుష్పాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు బాలయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.

# సింహాచలం దుర్ఘటన.. ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన త్రిసభ్య కమిషన్

అమరావతి: సింహాచలం గోడ దుర్ఘటనపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ప్రాథమిక నివేదికను కమిషన్ ఛైర్మన్ సురేశ్‌కుమార్ సీఎం చంద్రబాబుకు అందించారు. “తాత్కాలికంగా కట్టిన గోడకు పునాది కూడా లేదు. భారీ వర్షం వల్ల పెద్ద ఎత్తున నీరు, బురద చేరి గోడ కూలింది. గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హోల్స్ కూడా లేవు. చందనోత్సవానికి వారం ముందు హడావిడిగా గోడ నిర్మించారు. ప్రసాద్ పథకంలో భాగంగా గోడకు అనుమతి ఇచ్చారు. డిజైన్, పునాది లేకుండానే గోడను కట్టేశారు. గోడ సామర్థ్యం, భక్తుల భద్రత గురించి తనిఖీలు చేయలేదు. విశాఖ సీపీ, సాక్షుల నుంచి వాంగ్మూలాలు నమోదు చేశాం. దుర్ఘటనకు ఆలయ ఈవో, ఇంజినీరింగ్ సిబ్బంది, పర్యాటకశాఖ అధికారులు, గుత్తేదారులే బాధ్యులు. వారిపై తీవ్ర చర్యలు తీసుకోవాలి”అని కమిషన్ తమ నివేదకలో పేర్కొంది. విశాఖలోని సింహాచలం దేవస్థానంలో గత నెల 30న అప్పన్న స్వామి నిజరూప దర్శనం కోసం వేచిచూస్తున్న భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. దానిపై రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిషన్‌ను నియమించింది.







## పాక్ నీళ్లకు ఎసరు.. ఆ రెండు డ్యామ్‌ల నిల్వ సామర్థ్యాన్ని పెంచుతున్న భారత్..!

పహల్గాం ఉగ్రదాడికి భారత్ సైలెంట్‌గా ప్రతీకార చర్యలు మొదలుపెట్టింది. ఇప్పటికే బాగ్‌లిహార్ డ్యామ్ నీటిని ఆపేయగా.. తాజాగా సలాల్ డ్యామ్‌ను కూడా మూసివేసింది. అంతేకాదు.. ఈ రెండు హైడ్రోపవర్ ప్రాజెక్టుల రిజర్వాయర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన పనులు మొదలుపెట్టినట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ కథనం వెలువరించింది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో.. దీనికి సంబంధించిన సమాచారాన్ని పాక్‌కు వెల్లడించలేదు. తొలిసారి ఆ ఒప్పందానికి భిన్నంగా భారత్ తీసుకొన్న తొలి చర్యగా నిపుణులు చెబుతున్నారు. గత గురువారం నుంచి ఒక రిజర్వాయర్‌లో బురదను తొలగించేందుకు ఫ్లషింగ్ ప్రక్రియను మొదలుపెట్టింది. దాదాపు మూడు రోజులపాటు ఇది కొనసాగింది. ఈ పనులను ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పీసీ చూసుకొంటోంది. కాకపోతే పాక్‌కు ఇప్పటికిప్పుడు నీటి సరఫరా పూర్తిగా నిలిపివేయడం సాధ్యం కాకపోయినా.. భవిష్యత్తులో మాత్రం సమస్యలు ఎదురుకావచ్చని నిపుణులు చెబుతున్నారు. సింధు జలాల ఒప్పందం కిందకు వచ్చే నదులపై ఇలాంటివి దాదాపు అరడజను ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిల్లో నిల్వ సామర్థ్యం పెంచితే మాత్రం పాక్‌కు నీటి కరవు తప్పదు. సలాల డ్యామ్‌ను 1987లో .. బాగ్‌లిహార్‌ను 2009లో ప్రారంభించారు. ఈ డ్యామ్‌లపై మొదలైన పనుల గురించి, ప్రభుత్వం లేదా ఎన్‌హెచ్‌పీసీ స్పందించడం లేదు. ఇక బురదను, నీటిని బయటకు పంపే ఫ్లషింగ్ ప్రక్రియ కారణంగా విద్యుత్తును మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసే అవకాశంతో పాటు.. టర్బైన్ దెబ్బతినకుండా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇక సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో.. పాక్‌కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం భారత్‌కు లేదు. మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ అధిపతి కుష్వీందర్ వోహ్రా పేర్కొన్నారు.

ఇక ఈ ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తే.. ఎదుర్కొనేందుకు పాక్ వద్ద పరిమిత ఆప్షన్లు మాత్రమే ఉన్నాయి. ఈ ఒప్పందానికి మధ్యవర్తి అయిన ప్రపంచ బ్యాంక్ వద్దకు వెళ్లడం తప్ప మిగిలిన వాటివల్ల దానికి పెద్దగా ప్రయోజనం లేదు. వరల్డ్‌బ్యాంక్‌కు చట్టబద్ధమైన పాత్ర ఏమీ లేదు. అంతేకానీ ఒప్పందాన్ని అమలుచేసే అధికారం లేదు. ఏమైనా అభిప్రాయభేదాలు వస్తే.. చర్చలకు మాత్రమే ప్రోత్సహించగలదు. తటస్థ నిపుణుల నియామకం, కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఛైర్మన్లను నియమించడం వరకే దాని పాత్ర పరిమితం.




భారత్-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ కాల్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తాము బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన “ది రెసిస్టెన్స్ ఫ్రంట్” బాధ్యత ప్రకటించుకుంది. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది.

ఇక ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ.. ఐరాస భద్రతామండలిలో సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ ఫోన్ చేశారు. ఇంతకుముందు పహల్గాం ఘటన తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోదీకి పుతిన్ లేఖ రాశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి క్రూరమైన నేరానికి ఎలాంటి సమర్థన లేదని పేర్కొన్నారు.

# వైకాపా పాలనలో రాష్ట్రాభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి: కొల్లు రవీంద్ర



సబ్బవరం: వైకాపా దుర్మార్గపు పాలనలో ఏపీ అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని రాష్ట్ర గనులు, భూగర్భ జలాలు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. అనకాపల్లి జిల్లా సబ్బవరంలోని జీఎస్ కళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనిశ్చితి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు తెదేపా, జనసేన ఒక తాటి మీదకు వచ్చాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. పెందుర్తి నియోజకవర్గంలో తెదేపా కార్యకర్తల్లో నెలకొన్న అనిశ్చితిని గ్రహించానని, పొత్తుల్లో భాగంగా ఇక్కడ జనసేనకు సీటు ఇవ్వాల్సి వచ్చిందని చెప్పారు.

ఇక్కడి తెదేపా కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తనదన్నారు. రాష్ట్రంలో జనసేన, భాజపా, ఎవరి పార్టీని వారు బలోపేతం చేసుకున్నందువల్ల మనం కూడా తెదేపాను బలోపేతం చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని చెప్పారు.

# ఆ రెండు దేశాలు సహకార స్ఫూర్తితో సమస్యలను పరిష్కరించుకోవాలి...

అమరావతి: ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. “నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నాను” అని పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది..** “కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది”... అని




ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు.

**నాడు చెప్పాం.. నేడు చేస్తున్నాం...** అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్లు నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు.

కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సమయంలో... తమ కన్నీళ్లు తుడిచే వారు ఉన్నారా... మా కష్టాలు ప్రధాని మోదీకి తెలుస్తాయా అని నన్ను అప్పట్లో అడిగారు. మోదీకి తెలియకుండా ఏదీ ఉండదు... అమరావతే శాశ్వత రాజధానిగా ఉంటుందని ఆనాడే మాట ఇచ్చాం. గత ప్రభుత్వం ఈ త్యాగాన్ని అవమానించిందని పవన్ కల్యాణ్ అన్నారు.

## నిరుపేదలకు సహాయం చేస్తున్న అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ కు అభినందనలు.
## రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు...



బాపట్ల:వినుకొండ వార్త:బాపట్ల టౌన్ ఇస్లాం పేటలో నివాసం ఉంటున్నటువంటి డ్రైవర్ షబ్బీర్ ఇటీవల కాలంలో కిడ్నీలు, ఊపిరితిత్తులు పాడయినాయని అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి వ్యక్తికి అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ తరఫునుంచి అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ సభ్యులందరూ ప్రోత్సాహంతో మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు చేతుల మీదుగా వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ నిజంగా ఆరోగ్య పరిస్థితి బాగాక అనారోగ్యంతో ఉన్నటువంటి వారిని గుర్తించి, అనారోగ్యంతో ఉన్నవారికి వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం అనేది చాలా మంచి కార్యక్రమం అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను చేస్తున్న వారికి మరియు ఈ ఆర్గనైజేషన్ ని ప్రోత్సహిస్తున్న వారికి పేరుపేరునా కృతజ్ఞతలు అని ఆయన తెలియజేశారు. ఇలాంటి ఒక మంచి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావటం చాలా ఆనంద దాయకంగా ఉందని ఇటువంటి కార్యక్రమాలకి ఎప్పుడు తన సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ముందు ముందు నిరుపేద విద్యార్థులకు కూడా సహాయ సహకారాలు అందించే ఆలోచనలో అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ ఉండటం సంతోష దాయకం అని తెలియ జేసి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు. కార్యక్రమంలో కొండపాటూరు అనిల్ కుమార్, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, ఉప్పాల మురళి, షేక్ కరిముల్లా మొదలగువారు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి....



బాపట్ల:వినుకొండ వార్త:బాపట్ల, జిల్లాలో సాగునీటి చెరువులను ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు, త్రాగునీటి చెరువులు ఆక్రమణల గురైతు న్నట్టు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలో అర్జీలు పెద్ద ఎత్తున వస్తున్నాయని ఆయన అన్నారు. జిల్లాలో సాగునీటి త్రాగునీటి చెరువులు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ , పంచాయ తీరాజ్ శాఖ అధికారు లు సర్వే శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేపట్టి గ్రామ పెద్దల సమక్షంలో హద్దులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. చెరువులకు హద్దులు నిర్ణయించిన తర్వాత బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలో వ్యవసాయ సీజన్ ముగిసినందున రైతుల నుండి నీటి పన్ను వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీటి పన్ను వారం రోజుల్లో నూరు శాతం వసూలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో గృహ నిర్మాణశాఖ ద్వారా గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్, కులము, ఆదాయము సర్టిఫికెట్లను తహసీల్దార్లు, వెంటనే ఇవ్వాలని ఆయన చెప్పారు. జిల్లాలో పి4 పథకాన్ని అమలు చేయడానికి ప్రతి మండలానికి 200 మంది మార్గ దర్శకులను ఎంపిక చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. మున్సిపాలి టీల్లో 500వంతున ఎంపిక చేయాలని ఆయన సూచించారు. బంగారు కుటుంబా లను10 చొప్పున అధికారులు దత్తత చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , జిల్లామహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధామాధవి,జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం పాల్గొన్నారు.

## శాంతి భద్రతను కాపాడటంలో, న్యాయ శాసనాలు, చట్టం అమలులో బాపట్ల జిల్లా పోలీస్ భేష్ - డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు....






పీవీ పాలెం:వినుకొండ వార్త:ఈరోజు చందోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట శివకుమార్ ను మండల నాయకులు వెంకటపతి రాజు తో సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడటంలో, లా అండ్ ఆర్డర్ అమలలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, పోలీసు వ్యవస్థకు పూర్తి స్వేచ్ఛ కల్పించిందని, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు చట్టాలను కఠినతరం చేసిందిని, వీటిని అమలు చేయుటలో బాపట్ల జిల్లా పోలీసు వ్యవస్థ పనితీరు చాలా బాగుందని, మరి ముఖ్యంగా చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి, భద్రతలు కాపాడటంలోనూ, లా అండ్ ఆర్డర్ అమలులో పోలీస్ సిబ్బంది ముందున్నారు, మండలం మొత్తం స్వేచ్ఛ, శాంతియుతంగా ఉందని ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని అభినందించారు, శాంతి భద్రతలు విఘతాం కల్పించే వారిని, లా అండ్ ఆర్డర్ అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బర్మా జాన్ బాబు, బర్మా శామ్యూల్, బర్మా చంటిబాబు, బర్మా బుల్లయ్య, చందోలు రవి, వడ్లమూడి పండు బాబు, మాట్లాపూడి నిఖిల్, చందోలు జగ్జీవన్ రావు పాల్గొన్నారు.

# 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

అమరావతి(వి.ఎన్. కె.వార్త) కర్నూలు జిల్లా గుట్టపాడు గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభించిన మంత్రి టి.జి భరత్ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని గుట్టపాడు గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కును ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డితో కలిసి రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు చెప్పారు. దీని ద్వారా ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు వస్తాయని.. తద్వారా స్థానికులకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. స్థానికులకు ఉద్యోగాలు లభించేందుకు వీలుగా స్కిల్ డెవలప్ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పరిశ్రమల్లో పనిచేసేందుకు కావాల్సిన నైపుణ్యాలు యువతకు అందిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేయాలన్న గొప్ప ఆలోచన సీఎం చంద్రబాబుకు వచ్చిందన్నారు. అప్పటి చంద్రబాబు విజన్తో ఇప్పుడు హైదరాబాద్ ఎంతో ఎదిగిపోయిందన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతాయన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఇలాగే కొనసాగితేనే ఇది సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తమపై నమ్మకం పెట్టుకోవాలని ఆయన చెప్పారు. ఓర్వకల్లు పారిశ్రామికవా డలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. దూపాడు నుండి బేతంచర్ల వరకు ఓర్వకల్లు నోడ్ మీదుగా రైల్వే సైడింగ్ కోసం ఇటీవల కేంద్ర రైల్వే మంత్రిని కలిసి వివరించానని మంత్రి టి.జి భరత్ తెలిపారు. అంతేకాకుండా పరిశ్రమలకు నీరు అందించడంతో పాటు ఇతర సౌకర్యాలుకల్పిస్తామన్నారు. ఇప్పటికే 14 వేల కోట్లతో సెమీ కండక్టర్ పరిశ్రమ ఓర్వకల్లులో పెట్టేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. దీంతో పాటు ఓర్వకల్లు మొబిలిటీ వ్యాలీ ప్రాజెక్టు కూడావచ్చిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితోనే ఇదంతా సాధ్యమవుతుందన్నారు. ఓర్వకల్లులో జైరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమ గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రారంభమైందన్నారు. టిడిపి ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ సమయానికి పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభమవ్వడంతో పాటు పరిశ్రమ విస్తరణ కూడా జరిగి ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటర్ పైప్ లైన్ వర్క్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. త్వరలో ఇది పూర్తవుతుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 9 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని.. వీటి ద్వారా ఐదున్నర లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిటిడి బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్తలు

## శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ నిత్యవసరకులు అందజేత



కర్లపాలెం(వి.ఎన్.కే వార్త).శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం జామ్ జామ్ హోటల్ పక్కన కాళ్లు చేతులు పడిపోయిన ఒక కుర్రవాడికి 10 కేజీలు బియ్యం ఫౌండేషన్ అధ్యక్షులు శివాజీ రాజు అందజేశారు. మా వంతు సహాయంగా బియ్యము నిత్యవసరకులు దుప్పట్లు ఆరోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క రమేష్ మంతన అంజి రాజు మంతెనసతీష్ కుమార్,కె వీరాంజనేయులు,కృష్ణ కాంతు,వేగేశాన నాగసాయివర్మ తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిస్కార వేదిక



కర్లపాలెం(వి.ఎన్.కే వార్త).కర్లపాలెం రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిస్కార వేదికలో పాల్గొన్న మండల స్థాయి అధికారులు.ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిస్కార వేదికను సమస్యలు ఉన్న వారు ఉపయోగించుకోవాలని తహశీల్దార్ సుందరమ్మ కోరారు

## రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి తాండ్ర సాంబశివరావు కు సన్మానం



కర్లపాలెం(వి.ఎన్.కే వార్త).ప్రజా ప్రతినిధిగా మండల, నియోజకవర్గ స్థాయిలలో రాణిస్తూ ఏకంగా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి అధ్యక్షులుగా విజయం సాధించిన ఘనత ఎంపీటీసీ తాండ్ర సాంబశివ రావు కే దక్కిందని బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం -2 ఎంపీటీసీ సభ్యులు షేక్ ఆసిఫ్, మరియు చింతాయపాలెం ఎంపీటీసీ సభ్యులు రాతంశెట్టి లక్ష్మణలు కొనియాడారు. ఇటీవల రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన తాండ్ర సాంబశివ రావు ను ఎంపీటీసీలు ఆసిఫ్ మరియు లక్ష్మణ రావు శాలువా కప్పి పూల మాల వేసి సన్మానం చేశారు.

## కర్లపాలెం మండలంలో సర్వ సభ్య సమావేశంలో ఆమోదించిన అంశాలను అధికారులు అమలు చేయడంలేదని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి ఆరోపించారు.

కర్లపాలెం(వి.ఎన్.కే వార్త).కర్లపాలెం మండలంలో సర్వ సభ్య సమావేశంలో ఆమోదించిన అంశాలను అధికారులు అమలు చేయడంలేదని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి ఆరోపించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఈ మేరకు పిర్యాదు చేశారు.నిర్ణయాలు తీసుకున్న విషయాలలో అవసరానికి మించి జాప్యం జరుగుతుంచని ఆయన పేర్కొన్నారు. ప్రజల చేత ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు కాబట్టి వారి హక్కులను ఎవరు కాలరాయలేరని అన్నారు. ప్రజల అభీష్ట మేరకు పనులు జరిగే విధంగా



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరి, మినుములు కొనుగోలు విషయంలో లోపాలు అందరికీ తెలుసని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తడి ధాన్యం కూడా రైతు భరోసా కేంద్రాలవద్ద కొనుగోలు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఎంపీపీ యరం వనజ, బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ సీతారామిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.



అమరావతి (వి.ఎన్. కె.వార్త): ధ్రువీకరణ పత్రం అందుకున్న పాకా సత్యనారాయణ.వైసీపీ మాజీఎంపీవిజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి పోటీ చేసినపాకాసత్యనారాయణ.ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్వో నుంచి ధ్రువీకరణ పత్రం.





అమరావతి(వి.ఎన్. కె.వార్త) రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. సభ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతోసమావేశమయ్యారు. ఎక్కడా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేశారని ప్రశంసించారు. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో సమిష్టిగా సమన్వయంతో పని చేసి ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమయ్యేలా చూడాలని సూచించారు. పర్యటన ఆసాంతం సక్సెస్ అయ్యేలా సమన్వయం కోసం అన్ని స్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకోవడం, విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం ద్వారా సభ సజావుగా సాగిందని అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంత్రి నారాయణ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'పల్లె'వించని ప్రగతి

నంద్యాల : ఊళ్లను మున్సిపాలిటీల్లో విలీనం చేసి ఉపాధికి దూరం చేశారు. గత పాలకుల స్వార్థంతో 2021 పుర ఎన్నికల ముందు లక్ష్మీపురం, పెద్దపాడు, పందిపాడు గ్రామాలను కర్నూలు నగర పాలకలో, రైతునగరం, కాంతినగర్, పొన్నాపురం కాలనీ, బీటీ నగర్, పొన్నాపురం, వెంకటేశ్వరపురం, ఉడుమాల్పురం గ్రామాలను నంద్యాల మున్సిపాల్టీలో విలీనం చేశారు. పంచాయతీలుగా ఉన్నప్పుడు ఉపాధి నిధులు దండిగా వచ్చేవి.. పనులు జరిగేవి.. కూలీలకు ఉపాధి దొరికేది.. మున్సిపాలిటీల్లో విలీనం చేసి పన్నులు పెంచారు.. ప్రగతిని దూరం చేశారు.. నాలుగేళ్లుగా సమస్యల్లో నలిగిపోతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**61 వేల మందికి అవస్థలు**

విలీనమైన గ్రామాల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారింది. పది గ్రామాల్లో 61 వేల మంది నివాసం ఉంటున్నారు. విలీనానికి ముందు రైతునగరం పంచాయతీ పరిధిలో 275, కాంతినగర్ 125, ఉడుమాల్పురం 285, పొన్నాపురంలో 450, లక్ష్మీపురంలో 350, పెద్దపాడు 250, పందిపాడులో 320 మంది జాబ్‌కార్డులు ఉండేవి.

ఉపాధి జాబ్‌కార్డులున్న వారంతా ఉపాధిహామీ పథకం కింద పనులకు వెళ్తూ సంపాదించుకునే వారు. ఆయా గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసిన తర్వాత పనులు చేపట్టడం లేదు. జాబ్‌కార్డులు చెల్లుబాటు కావడం లేదు. ఉపాధిహామీ పథకానికి అనుబంధంగా ఉన్న అన్ని రాయితీ పథకాలను రద్దు చేశారు.

**వేధిస్తున్న అసౌకర్యాలు**

నంద్యాల మున్సిపాల్టీలో విలీనమైన ఉడుమాల్పురం, వెంకటేశ్వరపురం గ్రామాల్లో తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. కుంట నుంచి మోటార్ల ద్వారా సరఫరా చేస్తున్న నీటినే ఈ గ్రామాల ప్రజలు తాగుతున్నారు. కాంతినగర్ కాలనీలో ట్యాంకు సిద్ధమైనా మున్సిపాల్టీ నుంచి నీరు సరఫరా చేయడం లేదు. దీంతో ప్రజలు నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. పొన్నాపురం, బీటీ.నగర్, పొన్నాపురం కాలనీలు బోరు నీటిపైనే ఆధారపడ్డాయి.

ఒక్కో గ్రామానికి రూ.2 కోట్ల నష్టం

ఒక గ్రామంలో 100 మంది ఉపాధి కూలీలు పనికి వెళ్తున్నట్లయితే.. ఒక్కో వేతనదారు ఏడాదిలో వందరోజుల పనిదినాలు పూర్తి చేసుకుంటే 10 వేల పని దినాలు జరిగినట్లు లెక్క. రోజు కూలి రూ.300 లెక్కన వేసుకుంటే ఏడాదికి రూ.30 లక్షలు కూలి రూపంలో కోల్పోయినట్లే. ఇదే సమయంలో 40 శాతం ఇచ్చే మెటీరియల్ కాంపొనెంట్ నిధులు మరో రూ.20 లక్షలు నష్టపోయినట్లే. మొత్తం రూ.50 లక్షలు కోల్పోయినట్లే. గత నాలుగేళ్లలో ఉపాధిహామీ పనులు జరగకపోవడం వల్ల ఒక్కో విలీన గ్రామం రూ.2 కోట్ల మేర నష్టపోవాల్సి వచ్చింది.


**రాయితీ పథకాలకు దూరం**

ఉపాధిహామీ పథకం గ్రామాలకే పరిమితం. ఈ పథకం కింద కూలి పనులు కల్పించడంతో పాటు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 90 శాతం రాయితీతో మినీ గోకులాలను ప్రభుత్వం మంజూరు చేస్తోంది. జాబ్‌కార్డులు ఉన్న వారికే పశుగ్రాస క్షేత్రాలను మంజూరు చేస్తున్నారు. ఈ రెండు పథకాలకు విలీన గ్రామాల ప్రజలు దూరమయ్యారు. మరోవైపు చిన్న, సన్నకారు రైతుల పొలాల్లో పంటకుంటలు, ఇళ్ల ముంగిట తవ్వుకునే ఇంకుడు గుంతలనూ వీరికి మంజూరు చేయడం లేదు.



రాజుపాలెం(వి.ఎన్.కే. వార్త)పల్నాడు జిల్లా రాజుపాలెం మండలంలోని కొండమోడు పరిధిలో మండుతున్న ఎండల తీవ్రత. దృష్ట్యా .ప్రజల దాహార్తిని తీర్చే మంచి ఉద్దేశంతో చల్లని మజ్జిగ కార్యక్రమం ఏర్పాటు చేసినారు నరసరావుపేట వెళ్లే దారిలో వెళ్లే వాహనదారులకి రైతులకు కూలీలకు అటు నుండి వెళ్లే ప్రతి ఒక్కరికి మజ్జిగ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శాఖమూరినరసింహారావు మనవడు సురేష్ వారి శ్రీమతి అనూష పిల్లలు పాల్గొనడం జరిగింది

## తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు "కన్నా"....!!





సత్తెనపల్లి (వి.ఎన్.కె వార్త).... సత్తెనపల్లి రూరల్ మండలం, కంకణాల పల్లి గ్రామం వావిలాల నగర్ లో ముత్తి మారియమ్మన్ అమ్మవారి తిరణాల మహోత్సవంలో స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వప్రకాష్ గురూజీ ఆరాధన....!!

సత్తెనపల్లి (వి.ఎన్.కె వార్త).శ్రీసనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమ నిర్మాణ, వ్యవస్థాపక ధర్మకర్త మాతాదిపతులు పూజ్య గురుదేవులు చింతాడ స్వప్రకాష్ గురూజీ ఆరాధన సోమవారం ఘనంగా నిర్వహించారు. గురూజీ శిష్యులు వంశ పారం పర్య ట్రస్టీ లు భక్తులు గురూజీ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమ ధర్మకర్త



మాతాధిపతులు లలితాంబ మాతాజీ అధ్యర్యంలో వేద పాఠశాల విద్యార్థులు గురుపూజ నిర్వహించారు. మహమంత్రాపుష్పం మంగళహారతి మహానివేదన సమర్పించిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. బ్రహ్మంగారి ఆరాధన సందర్బంగా ఆశ్రమం లో లక్ష మల్లెలార్చన ప్రత్యేక పూజలు జరుగుతాయని లలితాంబ మాతాజీ తెలిపారు.

## పి జి ఆర్ ఎస్ లో 77 ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ.



నరసరావుపేట (వి.ఎన్. కే. వార్త).పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం తదితర సమస్యలకు సంబంధించి 77 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ కంచి శ్రీనివాసరావు జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు.

## గడ్డివాములో రాజుకున్న అగ్ని స్థానికుల అప్రమత్తతో తప్పిన ప్రమాదం

యడ్లపాడు(వి.ఎన్.కె. వార్త) :మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలోని మేదర వీధిలో సోమవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగి కలకలం రేపాయి. మహాలక్ష్మమ్మ చెట్టు సమీపంలో కొండ సాంబయ్యకు చెందిన వరిగడ్డి వాములో ఉదయం 10.30 గంటల సమయంలో అకస్మాత్తుగా పొగలు రావడం గమనించిన స్థానికులు వెంటనే స్పందించారు. సమీపంలోని ఇంటి వద్ద పనులు చేస్తున్న వారు, గమనించి సత్వరమే స్పందించి మోటర్ సాయంతో



నీళ్లు కొట్టారు. క్షణాల్లో జెసిబిను అక్కడికి తీసుకువచ్చి వామును పక్కకు నెట్టి మంటల వ్యాప్తిని పెరగకుండా చేశారు. వాముకు అతి దగ్గరలో ఉన్న గేదెలను సకాలంలో కట్లు విప్పి బయటకు పంపించేశారు. స్థానికుల సమయస్ఫూర్తి, ఆత్మస్థైర్యం వల్ల మంటలు మరింత వ్యాపించకముందే ఆర్పివేయడంతో అంతా పెనుప్రమాదాన్ని తప్పించారని ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ మంటలు ఆకతాయిల కారణంగా రాచుకున్నవేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ట్రైకోడర్మా విరిడీ మరియు ప్సూడోమోనాస్ ఫ్లోరెసెన్స్‌తో పశువుల ఎరువు అభివృద్ధి పై పద్ధతి ప్రదర్శన కార్యక్రమం

ముప్పాళ్ళ (వి .ఎన్ కే వార్త)పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం, మాదల గ్రామంలో ఆచార్య ఎన్.జి.రంగ వ్యవసాయవిశ్వవిద్యాలయం, బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు తమ గ్రామీణ కృషి అనుభవం (%RAWE%) కార్యక్రమంలో భాగంగా ట్రైకోడర్మా విరిడీ మరియు ప్సూడోమోనాస్ ఫ్లోరెసెన్స్‌తో పశువుల ఎరువు అభివృద్ధి పై పద్ధతి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నరసరావుపేట ఏరువాక కేంద్రం సాంకేతిక సహకారంతో జరిగింది. విద్యార్థులు ఈ సందర్భంగా పశువుల ఎరువును



జీవ సూత్రజీవులతో అభివృద్ధి చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ట్రైకోడర్మా విరిడీ మట్టిలో ఉన్న శిలీంద్రజన్య వ్యాధులను నియంత్రించడంలో సహాయపడుతుందని, ప్సూడోమోనాస్ ఫ్లోరెసెన్స్ హానికర జీవులను నిరోధించి మొక్కల అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు విద్యార్థులు టి.రేణుక, జె.సుమలి, కె.వి.క్రిష్ణవేణి, బి.వర్షిణి స్వరాజ్ పాల్గొన్నారు.

## రాఘవయ్య మాస్టారికి పలువురు కమ్యూనిస్టులు, ప్రజాసంఘాల నాయకుల ఘన నివాళి

పెదకూరపాడు (వి ఎన్ కే వార్త): పెద్దకూరపాడు మండలంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాలుగా పనిచేసి పదవీవిరమణ చేసిన మునునూరు వీరారాఘవయ్య (99) గత నెల 23వతేదీన వయోభారంతో గుంటూరు లో మరణించారు.సోమవారం గుంటూరు లో అమరావతి రోడ్డు ఫీవర్ ఆస్పత్రి వెనుక వీరారాఘవయ్య కుమారుడు, జిల్లా రైతుసంఘం నాయకుడు రమేష్ బాబు స్వగృహంలో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో భారత క మ్యూనిస్టుపార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఘననివాళులు అర్పించారు. ఈ




కార్యక్రమంలో గుంటూరు, పల్నాడు జిల్లాల సీపీఐ కార్యదర్శులు జంగాలా అజయ్ కుమార్, మారుతీ వరప్రసాద్, గుంటూరు నగర సీపీఐ కార్యదర్శి మాల్యాద్రి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. వి.వి. ప్రసాద్, జర్నలిస్టు యూనియన్ నాయకులు నిమ్మరాజు చలపతి రావు,ఏఐటి యుసి నాయకులు వి. రాధాకృష్ణమూర్తి, జి. సురేష్, అంజిబాబు, రేతు సంఘం నాయకులు పచ్చల శివాజీ, రంగారెడ్డి, విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్తలు







వినుకొండ (వీ ఎన్ కే వార్త) వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత ,వాసవి క్లబ్ యూత్ 2025 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం ఆదివారము రాత్రి వినుకొండ పట్టణంలోని బృందావనం ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కజ్జాయం విజయలక్ష్మి జిల్లా గవర్నర్ మునగాల చిరంజీవి అలాగే స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీ వి ఆంజనేయులు విశిష్ట అతిథిగా విచ్చేశారు. ముందుగా కార్యక్రమంలో భాగంగా చిన్నారులచే నృత్య ప్రదర్శనతో కార్యక్రమం ప్రారంభించి అతిథులను వేదికపైకి ఆహ్వానించుకున్నారు. 2025 నూతన సభ్యుల చేత ముఖ్య అతిథి విజయలక్ష్మి గారు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్ష,కార్యదర్శి, కోశాధికారులు చేత జిల్లా గవర్నర్ మునగాల చిరంజీవి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అందజేస్తున్నటువంటి పలు సంక్షేమ పథకాల గురించి అందరికీ వివరంగా తెలియజేశారు. అలాగే ముఖ్యఅతిథి విజయలక్ష్మి మాట్లాడుతూ కొన్ని వందల క్లబ్స్ తో లక్ష మంది సభ్యులతో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయల సేవా కార్యక్రమాలు సమాజానికి అందజేస్తున్నారని అటువంటి సంస్థ లో మనందరం సభ్యులుగా ఉండటం చాలా గర్వించదగిన విషయం అని తెలిపారు. వాసవి క్లబ్స్ వినుకొండ ఆధ్వర్యంలో మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రత్యేకంగా వారికి అభినందనలు తెలియజేశారు. తదనంతరం శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మాట్లాడుతూ వాసవి క్లబ్స్ తరపున సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేయాలని తెలిపారు. దానికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలియజేశారు. ముఖ్యంగా వినుకొండ నియోజకవర్గంలో పేద విద్యార్థినీ విద్యార్థులకు ఒక ఫండ్ తో స్కాలర్షిప్ ఏర్పాటు చేసుకుంటే నా వంతుగా కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా 2025 నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కాసుల వెంకట రవీంద్ర సెక్రెటరీ టంగుటూరి వీరబ్రహ్మం ట్రెజరర్ శిద్ధా నరేష్ వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ గుడిపాటి శేష పద్మజ సెక్రటరీగా బచ్చు లక్ష్మీ హారిక ట్రెజరర్ కాకుమాను శిరీష వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుని గుర్రం బాల సాయికుమార్ సెక్రటరీగా దేసు వెంకట హరికుమార్ ట్రెజరర్ గ్రంధిశిల బ్రహ్మానందం ప్రమాణ స్వీకారం చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఒక పేద ఆర్యవైశ్య విద్యార్థినికి స్కాలర్షిప్ నిమిత్తం నిమ్స్ 24 హాస్పిటల్ అధినేత డాక్టర్ కాసుల లక్ష్మీనారాయణ రావు సౌజన్యంతో 10వేల రూపాయలు మరియు ఇద్దరు పేద ఆర్యవైశ్యులకు జీవనోపాధి నిమిత్తం దాతలు పెండ్యాల బ్రదర్స్ మరియు ఒక డాక్టర్ సహకారంతో 2 వెట్ గ్రైండర్లను అందజేశారు. అలాగే విజయ్ కృష్ణ డాల్ ఇండస్ట్రీస్ అధినేత కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు సౌజన్యంతో ఒక విద్యార్థినికి స్కాలర్షిప్ కింద 7 వేల రూపాయల నగదు అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు కాసుల వెంకట రవీంద్ర మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో ఈ సంవత్సరం మంచి సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి పూర్తి ప్రణాళికలు రూపొందించుకున్నామని అలాగే వినుకొండ పట్టణంలో ఆర్యవైశ్యులకు ఏదైనా సమస్య వస్తే వారికి అండగా నిలబడటానికి తను సిద్ధంగా ఉన్నానని పేద ఆర్యవైశ్య కుటుంబాలకు దాతల సహకారంతో ఉపాధి కల్పిస్తామని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రెటరీ పోతుగంటి వెంకట శివరామకృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ వెల్లంపల్లి కేశవరావు, జిల్లా వైస్ గవర్నర్ గజవల్లి నాగ పవన్ కుమార్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ జీవీఎల్ నాగేశ్వరరావు పొత్తూరి రాము, డిస్టిక్ ఇంచార్జ మండవ వెంకట కిరణ్ కుమార్ జోన్ చైర్మన్ చిలంకూరి కోటేశ్వరరావు, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ మండవవెంకటసత్యనారాయణమరియు అన్ని క్లబ్ పూర్వ అధ్యక్ష కార్యదర్శులకు సీనియర్ నాయకులు వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.


## ఆస్తమా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి...!! డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ



సత్తెనపల్లి (వి.ఎన్.కె వార్త).... ఆస్తమా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలనిప్రముఖ ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ తెలిపారు. సత్తెనపల్లి పట్టణం, నరసరావుపేట రోడ్లో ఉన్న సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రపంచ ఆస్తమా దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ పత్రిక సమావేశం నిర్వహించారు. ప్రపంచంలో రోజు, రోజుకీ పెరుగుతున్న వాయు కాలుష్యం ,ఆహార పదార్థాల్లో వాడే రసాయనాలు కారణంగా ఉబ్బసం వ్యాధి రోగులు ప్రపంచ వ్యాప్తి గా దాదాపు 262 మిలియన్ రోగులు ప్రతి సంవత్సరం ఈ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. ఈ వ్యాధి వల్ల ప్రపంచంలో సంవత్సరానికి 4.5 లక్షల మంది చనిపోతున్నారు. ఈ వ్యాధి గ్రస్థులు భారతదేశం లో ప్రతి సంవత్సరం సుమారు 3.5 కోట్ల మంది నమోదు అవుతుండగా దాదాపు 2 లక్షల మంది చనిపోతున్నారని చెప్పారు. ఈ వ్యాధి లక్షణాలు శ్వాస తీసుకోవడం ఇబ్బంది, ఛాతి బిగుతుగా అవుట, స్లేష్మంతో కూడిన దగ్గు, పిల్లి కూతలు... దుమ్ము, ధూళి, పెంపుడు జంతువులు దగ్గరగా ఉండేవాళ్ళు, పొగ త్రాగే వాళ్ళు, ఘాటు వాసనలు, పుప్పడి రేణువులు మొదలగునవి అస్తమా రోగుల లక్షణాలు తీవ్రతను పెంచుతాయి.. కాబట్టి వీటికి దూరంగా ఉంటే లక్షణాలు వీలైనంతవరకు తీవ్ర రూపం దాల్చకుండా ఉంటాయన్నారు. ముందుగా ఆస్తామా రోగుల్లో ఉన్నటువంటి అపోహలను పోగొట్టాలని ముఖ్య ఉద్దేశంతో జినా (జినా) మార్గదర్శకాలను అనుసిరించాలని ఇన్హాలర్స్ (పీల్చే గొట్టాలు )అందరికి అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా ఆస్తమా రోగులు వారు వాడే ట్రీట్మెంట్ పట్ల ముందుగా అవగాహన కలిగి ఉండాలని, అలాగే క్రమం తప్పకుండా తరచుగా ఊపిరితిత్తులకు సంబంధించిన వైద్యున్ని సంప్రదించి వారి ట్రీట్మెంట్ లో మార్పులు చేర్పులు చేసుకుంటూ అస్తమా వ్యాధి నివారించుకోవాలని వివరించారు. జన్యుపరంగా, ఎలర్జీ లక్షణాలు స్థూలకాయం ఉన్నవారితో పాటు ,ఎక్కువగా గాలి కాలుష్యం బారిన పడేవారు, దుమ్ము దూళి అధికంగా ఉన్న ప్రదేశం లో నివసించేవారు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రతి పదిమంది పిల్లల్లో ఒకరు ఆస్తమా బారిన పడటం వ్యాధి తీవ్రతను చాటుతుందన్నారు. ఈ ఆస్తమా వ్యాధి అనేది పూర్తిగా నియంత్రించుకోవచ్చు... ఎప్పుడు అనగా సరైన వైద్యుని సలహా మేరకు వ్యాధి నిర్ధారణలో ఆలస్యం లేకుండా తదనుగుణంగా సరైన మందులు వాడుకోవడం వల్ల ఈ వ్యాధి నుంచి రక్షణ పొంది మన జీవన ప్రమాణ శైలిని కాపాడుకోవచ్చునని తెలియజేశారు. ఈ అవగాహనా కార్యక్రమం లో మరొక ప్రముఖ జనరల్ ఫిజిషియన్ డా : సింగరాజు విద్య మాట్లాడుతూ... రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరుగుతుందని వడ దెబ్బ తగలకుండా తీసుకోవాలిసిన జాగ్రత్తలు గురించి వివరించారు.

## గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నిరుద్యోగ యువతి, యువకులకు ఉచిత శిక్షణ మరియు ఉద్యోగ కల్పన

క్రోసూరు (వి. ఎ న్. కే. వార్త )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలన కోసం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(%APSSDC%) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రోసూరు నందు ఉచిత శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఆసక్తి కల అభ్యర్థుల నుంచి ఈ నెల 05-05-2025 వ తేది నుండి 20-05-2025 తేదీ వరకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రోసూరు నందు దరఖాస్తులు స్వీకరిస్తున్నార. పెదకూరపాడు నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ 10 పైన చదువుకున్నటు వంటి 15-45 సం.ఎల వయసు గల నిరుద్యోగ యువతి యువకులకు మంచి అవకాశం వినియోగించుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.
ఔత్సాహిక యువతి యువకులు ముందుగా కింద తెలిపిన నంబర్కు సంప్రదించగలరు.
కాంటాక్ట్ డీటెయిల్స్ : బాపతు అంజి రెడ్డి - 7779858789



కోర్స్ వివరములు 1. కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ డొమెస్టిక్ వాయిస్ -60 2. డొమెస్టిక్ %IT% ȓహెల్ప్ డెస్క్ అటెండెంట్ -60 కాల వ్యవధి : 2 నెలలు . తీసుకురావలసిన సర్టిఫికెట్స్ 1 ఆధార్ కార్డు 2 చదువు కున్న మార్క్స్ మెమో 3 పాస్ సైజు ఫొటోస్ -2 నోట్ : పైన తెలిపిన వన్నీ జిరాక్స్ తీసుకురావలెను. ట్రైనింగ్ పూర్తి అయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు.







మంగళగిరి(వి.ఎన్. కె.వార్త)వైసీపీ మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడిపై గ్రీవెన్స్ లో ఫిర్యాదుతమ భూమిని దౌర్జన్యంగా చెరువుగా మార్చారంటూ.బాధితురాలు ఆవేదనతమకు న్యాయం చేయాలంటూ మహబున్నిస్సా విన్నపం వైసీపీ మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తమ్ముడి కొడుకుపై ఫిర్యాదుతమ స్థలాన్ని కబ్జా చేశారంటూ బాధితులు ఆవేదనఅర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్గుంటూరు జిల్లా తాడికొండ మండలానికి చెందిన షేక్ మహబున్నిస్సా నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ లకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామంలో తమ పేరుతో ఉన్న భూమిలో తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా.. ఎటువంటి సమాచారం లేకుండా నాటి వైసీపీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దౌర్జన్యంగా తమ భూమిలో చెరువును తవ్వించాడని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని ఆమె అభ్యర్థించారు.విశాఖ జిల్లా గాజువాక మండలం పెదగంట్యాడ గ్రామంలో తాము కొనుగోలు చేసి రిజిస్ట్రర్ చేయించుకున్న స్థలాలను వైసీపీ మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తమ్ముడు తిప్పల గురుమూర్తి కొడుకు నితీష్ కుమార్ కబ్జా చేశాడని.. తమ స్థలాలను సర్వే చేసి తమకు న్యాయం చేయాలని విజయవాడకు చెందిన పరుచూరి రామ్మోహనరావు, పరుచూరి జయశ్రీ, పిన్నమనేని గోపాలకృష్ణలు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారుఎన్టీఆర్ జిల్లా విసన్నపేట మండలం కోటిపల్లి గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని.. త్వరగా సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.గారపాటి శ్రీనివాస్, అత్తిపట్ల జగన్నాధరావులనే వ్యక్తులు సత్తెనపల్లిలో ఉన్న మరొకరి స్థలాన్ని వారిదిగా చూపి దొంగ రిజిస్ట్రేషన్ చేసి తన నుండి డబ్బులు తీసుకొని మోసం చేశారని.. వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని గుంటూరుకు చెందిన కాటూరి భారతలక్ష్మి








గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి వాపోయారు1950 నుండి తమ స్వాధీనంలో ఉండి తమకు స్వంతమైన భూమిని వైసీపీ పాలనలో పాలెంపల్లి సుబ్బరామిరెడ్డి, ఈశ్వరెడ్డిలు ఆక్రమించుకున్నారని.. దీనిపై హైకోర్టు ఆర్డర్ ఉన్నా.. జాయింట్ కలెక్టర్ ఆదేశించినా ఎమ్మార్వోపట్టించుకోవడంలేదని.. వెంటనే చర్యలు తీసుకొని తమ భూమిని కబ్జా నుండి విడిపించాలని కె.పి. శాంసన్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.గుంటూరు జిల్లా వెంకగళాయపాలెం గ్రామంలో తాను తన బావ కలిసి గతంలో కొన్న భూమి అన్యాక్రాంతమైందని.. దయ చేసి కబ్జాదారుల నుండి తమ భూమిని విడిపించి తమకు న్యాయం చేయాలని హైదరాబాద్ కు చెందిన జి. రమేష్ బాబు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారుకర్నూలు జిల్లా కొసగి మండలం డి. బెలగల్ గ్రామానికి చెందిన గడ్డం గోపాల్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 2019 లో తమగ్రామంలోఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని.వాటికిసంబంధించిన బిల్లులు రూ. 10 లక్షలు నేటికి తమకు రాలేదని.. దయ చేసి బిల్లులు ఇప్పించాలని అభ్యర్థించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ గొల్లపూడికి చెందిన అన్నవరపు వరప్రసాద్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాను వికలాంగుడినని తనకు తల్లిదండ్రులు కూడా లేరని పింఛన్ మీద ఆధారపడిచదువుకుంటున్నానని.. దయ చేసి తనకు మూడు చక్రాల స్కూటీనిఇప్పించాలని అభ్యర్థించాడు. ప్రకాశం జిల్లాయర్రగొండపాలెం మండలం అమానిగుడిపాడు గ్రామానికి చెందిన రైతు వేగినాటి సుబ్బయ్య గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన పొలంలో బోరుకు విద్యుత్ కనెక్షన్ కోసం సొంత డబ్బులతో విద్యుత్ తీగను కొనుగోలు చేశానని.. దానికి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి లైన్ లాగాలని అధికారులను అభ్యర్థించినా పట్టించుకోవడంలేదని.. దయ చేసి విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేలా చూడాలనివిన్నవించుకున్నాడు. బాపట్ల జిల్లా అద్దంకి మున్సిపాలిటీకి చెందిన పుట్టమనిడి తిరుపతమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త ఒళ్లునొప్పుల ట్యాబ్లెట్ల కోసం మందుల షాప్ కు వెళితే మందుల షాప్ వారే ట్రీట్ మెంట్ చేయుడంతో తన భర్త మరణించాడని.. రీపోస్ట్ మార్టం చేసి.. తన భర్త చావుకు కారణమైన మందుల షాప్ వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# గుంటూరు జిల్లా వార్తలు

## ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ 61వ రోజు ప్రజాదర్బార్

**సమస్యలు విన్నవించేందుకు పెద్దఎత్తున తరలివచ్చిన సామాన్య ప్రజానీకం**

**ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్**

**.త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ**












ఉండవల్లి:(వి.ఎన్. కె .వార్త)రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకానికి మొదటి రోజు నుంచి అండగా నిలుస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేడు ఉదయం ఉండవల్లి నివాసంలో 61వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తమ సమస్యలు విన్నవించేందుకు వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున సామాన్యులు ఉండవల్లి నివాసానికి తరలివచ్చారు. పెన్షన్, భూ సంబంధిత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి, వైద్య, ఆర్థికసాయం కోసం పెద్దఎత్తున ప్రజాదర్బార్ కు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా విన్నపాలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పలు అర్జీలపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులువైసీపీ హయాంలో ఇళ్ల స్థలాల పేరుతో భూమిని అన్యాక్రాంతం చేశారు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని అంబేద్కర్ యూనివర్సిటీలో పనిచేస్తుండగా తన భర్త విద్యుత్ షాక్ కు గురై 2020లో మరణించాడని, కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని చిలకపాలెం గ్రామానికి చెందిన డి.రేవతి మంత్రి నారా లోకేష్ ను కలిలి విన్నవించారు.యూనివర్సిటీ యాజామాన్యానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ భారంగా మారిందని, తన ఇద్దరు పిల్లల చదువుల కోసం తనకు ఏదైనా అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. వైసీపీ హయాంలో ఇళ్ల స్థలాల పేరుతో తమ 0.34 ఎకరాల భూమిని అధికారులు అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని పల్నాడు జిల్లా రొంపిచర్ల గ్రామానికి చెందిన పడాల రాములు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. తమకున్న ఏకైనా ఆధారాన్ని రక్షించాలని కోరారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు- రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు సమస్యలుపరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రంథాలయాలు నిరాదరణకుగురయ్యాయని, పుస్తకాల కొనుగోళ్లు నిలిచిపోయాయని, నిర్వహణ సక్రమంగా లేదని, విద్యాసంస్థల్లోనూ గ్రంథాలయాల నిర్వహణ నామమాత్రంగా ఉందని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రంథాలయాల అభివృద్ధికి, పునర్వికాసానికి అవసరమైన సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని సమైక్య యూత్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మూడు దశాబ్దాల నుంచి కొయ్యలగూడెంలో డిగ్రీ కాలేజీ లేక పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. కళాశాల ఏర్పాటునకు ఇప్పటికే శాఖపరమైన పనులు పూర్తయ్యాయని, త్వరితగతిన పరిపాలన అనుమతులు మంజూరు చేసి మూడు దశాబ్దాల కలను నెరవేర్చాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.- బీఎస్సీ నర్సింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఒంగోలు పట్టణం మామిడిపాలెంకు చెందిన ఏ.మౌనిక మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగినచర్యలుతీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.పుట్టుకతో దివ్యాంగుడు అయిన తన కుమారుడికి దివ్యాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని విజయవాడ పోరంకికి చెందిన ఐ.వరప్రసాద్ మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు- గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కవులూరులో తమకు నివేశన స్థలాన్ని మంజూరు చేసి ఇంటి పట్టా కూడా ఇచ్చారని, ఈ రోజు వరకు సదరు స్థలాన్ని చూపించలేదని విజయవాడ జక్కంపూడికి చెందిన అన్నమరాజు ముత్యాలు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమకు మంజూరు చేసిన స్థలం జాడచూపించి, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు- 2017-18 అసిస్టెంట్ ప్రొఫెసర్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్వాలిఫైడ్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు- కడప, రేణిగుంట మధ్య జాతీయ రహదారి -716 విస్తరణలో భాగంగా తన ఇంటిని అధికారులు సేకరించారని, అయితే ఇంటి నిర్మాణానికి మాత్రమే నష్టపరిహారం చెల్లించి.. ఇంటి స్థలానికి నష్టపరిహారం ఇవ్వకుండా వైసీపీ హయాంలోని భూసేకరణ అధికారులు వేధిస్తున్నారని తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడికి చెందిన కె.సుబ్రహ్మణ్యం మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి ఇంటి నిర్మాణం, స్థలానికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# నేడు రాజేశ్వరస్వామి ఆలయం 8వ వార్షిక మహోత్సవం



యడ్లపాడు( వి.ఎన్.కె. వార్త) :మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామం లో భక్తుల నమ్మకానికి నిలయమైన శ్రీ గంగా పార్వతీ సమేత రాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో 8వ వార్షికోత్సవ మహోత్సవం నేడు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మంగళ వారం వేకువ జామునుండే వార్షికోత్సవ వేడుకలు మొదలు అవుతాయని ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. వేడుకల్లో భాగంగా స్వామి వారికి అభిషేకాలు, విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు, పలు రకాల ప్రసాద వినియోగం ఉంటాయన్నారు. సాయంత్రం 6 గంటలకు కంద్రిక, యడ్లపాడు, చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామాలకు చెందిన భజనమండలి నుండి 60 మంది హాజరై ఆలయ ప్రాంగణాణ కోలాట ప్రదర్శన ఇవ్వనున్నారు. 7 గంటలకు శివపార్వతుల శాంతి కల్యాణ వేడుకలు శాస్త్రోక్తంగా, పండితుల కోటప్పకొండకు పండితులు కొండకావూరి అప్పయ్యగురువులు, ప్రసాద్‌శర్మ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు జంధ్యాల శ్రీరామచంద్ర మూర్తి ఆధ్వర్యాన అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర శివ కల్యాణ దర్శనం అనంతరం, రాత్రి 8 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దైవ దర్శనంతో పుణ్యం సముపార్జించుకోవాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు. గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఈ మహోత్సవానికి విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

# సన్నిగండ్ల గ్రామంలో తగలబెట్టారు అని చెప్తున్నా రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న లారీ ఎక్కడ..... గ్రామస్తుల సూటి ప్రశ్న

**పోలీసు వారికి ఫిర్యాదు చేసిన ఆ లారీ ఓనర్ ఎక్కడ?.**

**ఆ లారీ లో ఉన్న రేషన్ బియ్యం ఎక్కడివి.? ఆ బియ్యం ఏమయ్యాయి.?**

**ఇటువంటి విషయాలపై విచారణ చేయవలసిన పోలీస్ శాఖ వారు అనవసర విషయాలపై విచారణ జరపటం ఏమిటి అని...... ప్రశ్నిస్తున్న గ్రామస్తులు.**






కారంపూడి, పల్నాడు జిల్లా, మే 5, వినుకొండ వార్త : – కారంపూడి మండలం సన్నగండ్ల గ్రామంలో శుక్రవారం రాత్రి కొందరు యువకులు, గ్రామస్తులు రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ఏపీ 39 యు ఎన్ 7527 నంబర్ గల లారీని, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగకుండా ఆపిన ఆ లారీ, దానిలోని రేషన్ బియ్యం ఏమయ్యాయని గ్రామస్తులతో పాటు మండల ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారు. లారీ లో ఉన్న రేషన్ బియ్యం ఏ గ్రామాలకు సంబంధించిన వని విచారణ జరపవలసిన మండల స్థాయి అధికారులు ఆ విషయాన్ని వదిలేసి, శుక్రవారం నాటి సంఘటనలో పాల్గొనిన కొంతమంది యువకులను విచారణ నిమిత్తం అని పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లడంతో ఆగ్రహించిన గ్రామ యువత, గ్రామస్తులు ఆదివారం కారంపూడి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చిన చప్పిడి శివ, చప్పిడి తేజ, సుందరం అనువార్లను రేషన్ బియ్యం ఎత్తుకొనుటకు లారీ వస్తున్నదని మీకు ఎవరు ఇన్ఫర్మేషన్ ఇచ్చారని, మీరు ఆ లారీని ఎందుకు అడ్డగించారని పోలీసు వారు విచారణ మొదలుపెట్టడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామస్తులు అడ్డగించిన లారీ విషయంపై కానీ, దానిలో ఉన్న రేషన్ బియ్యం విషయంపై గానీ విచారణ జరపవలసిన అధికారులు, మీరు కూడా ఆ దాడిలో పాల్గొన్నారని, మీకు సమాచారం ఎవరు ఇచ్చారని పోలీస్ శాఖ వారు చాలా గొప్పగా విచారణ చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అయినా మా పిల్లలు రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా ఆపారే గాని, ఇక్కడ సంఘవిద్రోహక చర్యలకు ఏమి పాల్పడలేదని, ఏదో టెర్రరిస్ట్ వారిని విచారణ చేసినట్లు మా పిల్లలను విచారణ చేయటమేమిటిని వారి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మమ్మల్ని కొట్టారని, మా షాపులపై దౌర్జన్యం చేశారని, 70 సంవత్సరాల సీనియర్ సిటిజన్ ని చితక్కొట్టిన ఫిర్యాదులు తీసుకొని కారంపూడి పోలీసు వారు, శుక్రవారం నాటి రాత్రి జరిగిన సంఘటనపై ఎంతో త్వరితగతిన, ఆగమేఘాలపై, విచారణ నిమిత్తం అని సన్నగండ్ల గ్రామం యువకులను పోలీస్టేషన్ తీసుకురావడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు ఘాటుగా విమర్శిస్తున్నారు. భారత దేశ వాహన చట్టం ప్రకారం కాలం తీరిన వాహనంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తుంటే చూస్తూ ఊరుకున్న మండల స్థాయి అధికారులు. ఆ కాల పరిమితి దాటిపోయిన వాహన యజమాని ఎవరో, మా వాహనాన్ని తగలబెట్టారని ఫిర్యాదు చేసిన లారీ యజమాని పేరు గాని చెప్పుటకు పోలీసు వారు నిరాకరించటం విడ్డూరంగా ఉందన్నారు. పేద ప్రజలకు చెందవలసిన రేషన్ బియ్యం, రేషన్ కార్డుదారులకు ఇవ్వకుండా, కార్డుదారులు బియ్యం తీసుకునే కాలపరిమితి ఉన్న, వారికి రేషన్ బియ్యం ఇవ్వకుండా రేషన్ షాప్ యజమానులు అమ్ముకుంటున్నారు. కనుకనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. అసలు కారంపూడి మండలం లో ప్రభుత్వ పాలన ఉన్నదో లేదో అర్థం కావడం లేదని, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో కారంపూడి మండలం మాచర్ల నియోజకవర్గం నుండి విడిపోయి కొత్తగా ఏర్పడే నియోజకవర్గంలో కలుస్తుందని ప్రచారం జరుగుతుంది. అందుకనే నియోజకవర్గస్థాయి నాయకులు కానీ అధికార పార్టీ పెద్దలు కానీ మా మండలాన్ని పట్టించుకోవటం లేదని, అందుకనే ఇక్కడ నాయకులు గానీ, అధికారులు కానీ ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు పెత్తనం చాలా ఇస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ శాఖ వారు, పోలీస్ శాఖ వారు ఆ లారీ ఎక్కడిదని.? ఆ లారీలో ఉన్న బియ్యం ఏ గ్రామాలకు సంబంధించిన వో విచారణ చేసి రేషన్ బియ్యం ఏ ఏ గ్రామాల నుంచి వచ్చాయో తెలుసుకొని వారిపై చర్యలు తీసుకోవలసినదిగాను, సీఎం గారి ఆదేశాలను అనుసరించి రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేయవలసినదిగాను, ఇకనుండి అయినా రేషన్ బియ్యం అక్రమ రవాణాకూ అడ్డుకట్ట చేయవలసినదిగా ఆ గ్రామ ప్రజలు, మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు లో గడిచిన 48 గంటల్లో జరిగిన హత్య కేసులో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి.గ్రీవెన్స్ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన బాజీద్..



వినుకొండ :(వి.ఎన్.. వార్త /)తూర్పుగోదావరి జిల్లా,నిడదవోలు పట్టణం నందు,తెల్లవారుజామున వలి అనే ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ని అత్యంత దారుణంగా హత్య చేయడం దారుణం అన్నారు నియోజకవర్గ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ బాజీద్ ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద వారు మాట్లాడుతూ ఫజర్ నమాజ్ చేసుకుని తిరిగి వస్తుండగా అనిల్ అనే ఇతర సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి దారుణ హత్యకు పాల్పడటం వల్ల ఆ పట్నంలో తీవ్ర ఉద్రిక్తలకు దారి తీయడం జరిగిందివంట మాస్టర్ గా పనిచేసుకునే వలి కుమార్తె ను ప్రేమ పేరుతో వెంబడిస్తున్న అనిల్ అనే యువకుడి పై పోలీసులకు 2022 లోనే ఫిర్యాదు ఇవ్వటంతో సంబంధిత పోలీస్ అధికారులు విచారించి అనిల్ అనే యువకుడి పై ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేయటం జరిగింది.దానిపై కక్షపెంచుకున్న అనిల్ ఆ యువతి తండ్రిని హతమార్చాలి అనే పథకం రచించి ఈ దారుణానికి ఒడిగట్టాడు. కేసు కోర్టు నందు విచారణకు వచ్చి ఉండటం తోవలీతోరాజీచేసుకునేందుకు ప్రయత్నం చేసిన ఆ ఆకతాయి యువకుడు అనిల్ అలియాస్ కిరణ్ ఆ యువతి తండ్రి తన మాట వినలేదని హత్య చేసి ఉంటాడని ప్రాథమికంగా అందరూ అనుమానం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో హత్య అనంతరం అనిల్ అలియాస్ కిరణ్ పోలీసులకు లొంగిపోయాడు.గంజాయి మత్తులో ఉండి ఈ ఘాతకానికి పాల్పడ్డాడని బంధువులు, స్నేహితులు చెబుతున్నారని స్థానిక పోలీస్ అధికారులు తెలియజేశారు.హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి, అదేవిధంగా,బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్నీ విధాలుగా అండగా నిలవాలని, నిందితుడి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటన చేసి న్యాయం చేయాలి అని ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ కరీముల్లా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం మౌలాలి పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్తలు

# అక్రమంగా ప్రభుత్వ భూములను.కబ్జా చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు

**గురజాల.నియోజకవర్గ జనసేన. పార్టీ సమన్వయకర్త కటకం అంకారావు**



మే 5,వినుకొండ వార్త.....కారంపూడిఅక్రమంగా ప్రభుత్వ భూములనులి కబ్జా చేసి రెవెన్యూ రికార్డెడ్ గా ఆన్లైన్ వన్ బి నమోదు చేయించుకుని సొంత భూములగా మార్చుకున్న,ప్రభుత్వ అధికారులపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటకం అంకారావు అన్నారు.పల్నాడు జిల్లాలోని మరి ముఖ్యంగా మాచర్ల గురజాల నియోజకవర్గాల పరిధిలో వీఆర్వో లు పంచాయతీ ఈఓల అక్రమ సంపాదన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.పంచాయతీ స్థలాలను భూములను ఇష్టానుసారంగా కాజేశారన్నారు.కారంపూడికి చెందిన ఒక వీఆర్వో 50 ఎకరాల భూమి ఏవిధంగా సంపాదించారన్నారు.వారి భార్య పిల్లల పేర్లు మీద ఆస్తులు ఏవిధంగా వచ్చాయని ఆయన అన్నారు.ప్రభుత్వాలు మారిన అధికారులను నాయకులను ముడుపులతో తన వైపు తిప్పుకుంటూ ,అతను చేసిన అక్రమాల వల్ల గతంలో ఎన్నోసార్లు బదిలీ అయినప్పటికి,అధికారులని నాయకులను మేనేజ్ చేసుకొని మరల అదే పంచాయతీకి విఆర్ఓగా విధులు నిర్వహించారన్నారు.సంబంధిత విషయాన్ని జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పంచాయతీరాజ్ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని,త్వరలోనే దీనిపై నివేదిక ఇవ్వనున్నామని,ఆయన తెలియజేశారు.ఏసీబీ అధికారుల ద్వారా సమగ్ర విచారణ చేపడతామని ఆయన అన్నారు. పంచాయతీ ఈవోలు బినామీల ద్వారా స్థలాలు పొలాలు కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు. అక్రమ సంపాదన ద్వారా సంపాదించిన స్థలాలు పొలాలను బయట పెడతామని,ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ ఆస్తులను కాపాడుకుంటూ, ప్రజలకు మంచి పరిపాలన అందించటమేనని, ఆయన తెలియజేశారు.

# చోరీలు నియంత్రించేందుకు మోనిటరింగ్ సిస్టం ఏర్పాటు : సి.ఐ. పి సురేష్



క్రోసూరు (వి. ఎ న్. కే. వార్త ) వేసవి కాలంలో జరిగే అధిక దొంగతనాలను దృష్టిలో పెట్టుకొని, పోలీసు వారు పలు సూచనలు, సలహాలు అందించారు. వేసవికాలం పాఠశాల సెలవుల దృష్ట్యా కుటుంబ సమేతంగా దూర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారు మీ ఇళ్ళలో ఎలాంటి విలువైన వస్తువులు ఉంచకుండా మీతో పాటు తీసుకొని వెళ్ళాలని క్రోసూరు సర్కిల్ సి. ఐ. సురేష్ సోమవారం క్రోసూరు లో విలేకరుల సమావేశంలో తెలిపారు. విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్ళే ముందు మీ గ్రామంలో గల మహిళా పోలీసులకు గాని, క్రోసూరు పోలీస్ స్టేషన్లో గాని విషయాన్ని తెలియజేయాలన్నారు. ఎలాచ్ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) ద్వారా నిఘా పెట్టి ఎలాంటి దొంగతనాలు జరగకుండా పోలీస్ వారు జాగ్రత్తలు తీసుకుంటారని సి.ఐ. పి సురేష్ తెలియజేశారు.

**వేసవి వచ్చింది.. తస్మాత్ జాగ్రత్త**

వేసవి వచ్చేసింది. అక్కడక్కడా దొంగతనాలు కూడా జరుగుతున్నాయి. సాధారణంగా వేసవిలో పిల్లలకు స్కూళ్లకు సెలవు ఇవ్వడం వల్ల విహార యాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శనకు కుటుంబ సమేతంగా వెళుతుంటారు. కొందరు ఇళ్లకు తాళాలు వేసి డాబాలపై పడుకుంటూ ఉంటారు. మరికొందరు వేసవి ఉక్క వల్ల ఏసీ వేసుకుని ఒకే గదిలో అందరూ పై పడుకుని ఆదమరిచి నిద్రపోతుంటారు. ఇటువంటి అవకాశాలను ఉపయోగించుకుని దొంగలు ఇళ్లను గుల్ల చేస్తుంటారు. ముఖ్యంగా వేసవి కాలంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దొంగలు పక్కాగా రెక్కీ నిర్వహించి తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్ప
డుతుంటారు. ఈ నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఆయన
ప్రత్యేకంగా చోరీల చర్యలు తెలిపారు.

వేసవిలోనే దొంగతనాలు జరగడానికి ఇవే ముఖ్య కారణాలు సాధారణంగా మిగితాల కాలాలతో పోలిస్తే వేసవిలోనే దొంగతనాలు ఎక్కువగా జరగడానికి అవకాశం ఉంటుంది.

పిల్లలకు స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ఇవ్వడం వల్ల కుటుంబ సమేతంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న బంధువుల ఇళ్లకు వెళ్లడం.’

కొందరు విహార యాత్రలకు, పుణ్యక్షేత్రాల సందర్శన కోసం వెళ్లడం.

వేసవి ఉక్క తీవ్రత వల్ల ఇంట్లో వేడిగా ఉంటుందని తలుపులు దగ్గరా వేసి గడియపెట్టకుండా పడుకోవడం. మెల్లగా నిద్రలోకి జారుకోవడం.

ఎక్కువగా ఇళ్లలో ఏసీ ఉన్న గదిలోనే అందరూ నిద్రపోతుంటారు.

అందరూ ఒకే గదిలో గడియపెట్టుకుని చల్లగా గాఢ నిద్రలో ఉండటం వల్ల ఇంట్లోనే మిగిలిన గదుల్లో ఏమి జరిగినా గుర్తించలేకపోవడం

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

కుటుంబ సభ్యులు అందరూ ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో తమ ఇంటికి కాపలాగా ఎవరినైనా ఉంచాలి.

కుటుంం మొత్తం బయట ప్రాంతాలకు వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇస్తే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం(ఎలాచ్ఎంఎస్)ను ఉచితంగా అందిస్తారు. దీనివల్ల మీరు ఎక్కడ ఉన్నా ఇంటిని గమనిస్తూ ఉండవచ్చు.

ఇంటికి తాళం వేసి వెళ్లేవారు బంగారు ఆభరణాలు, నగదు, విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లో గానీ, బాగా దగ్గర బంధువుల వద్ద గానీ దాచుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో వదిలి వెళ్లకూడదు.

నేరచరిత్ర గల వారికి, అనుమానాస్పదంగా ఉన్నవారికి ఎవరూ తమ ప్రయాణాల
గురించి ఎటువంటి సమాచారం ఇవ్వకూడదు.

చోరీల నివారణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు

గత అనుభవాలను, ప్రస్తుత పరిస్థితులను బేరీజు వేసుకుని చోరీల నివారణకు ముందుజాగ్రత్తగా గస్తీ ముమ్మరం చేశాం.

జైలు నుంచి విడుదలైన పాత నేరుస్తులపై నిఘా పెట్టాం.

దొంగతనాల చరిత్ర కలిగిన వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం.

ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే దొంగల ముఠాలపైనా నిఘా పెట్టాం.

అంతర్రాష్ట్ర దొంగలు, అంతర్ జిల్లాల దొంగల గురించి ఆయా ప్రాంతాల నేర విభాగాల అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు వారి సమాచారం తెలుసుకుంటూ తగిన జాత్రలు తీసుకుంటున్నాం.

రాత్రి వేళ అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను ఆపి మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్(ఎంఎస్సీడీ) ద్వారా వారి వేలి ముద్రలు తీసుకుని ఫింగర్ ప్రింట్స్ విభాగంతో సరిపోల్చి చూసి నేరస్తులను గుర్తిస్తున్నాం.

నేరస్తులు తారసపడితే వెంటనే అదుపులోకి తీసుకుంటున్నాం.

అపార్ట్మెంట్లు, కాలనీల అసోసియేషన్లతో సమావేశాలు ఏర్పాటు చేసి చోరీల నివారణ కోసం తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్రజలు కోరితే లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టం అందిస్తున్నాం. ముందుగా సమాచారం ఇచ్చిన ఇళ్లను రోజూ తనిఖీ చేస్తూ నిఘా పెడుతున్నాం.

ప్రజలకు ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇచ్చి ఈ వేసవిలో నగరంలో చోరీలు, నేరాల నియంత్రణకు సహకారం అందించాలని పోలీసు శాఖ తరపున కోరుతున్నట్లు సి ఐ పి సురేష్ తెలిపారు.

# ప్రభుత్వం రుణాల మంజూరులో దివ్యాంగులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వండి : చిర్రా రాజేష్ కుమార్



అచ్చంపేట వినుకొండ వార్త అచ్చంపేట మండలం లో ప్రభుత్వ రుణాల మంజూరులో దివ్యాంగులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ “కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్” రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిర్రా రాజేష్ కుమార్, అచ్చంపేట మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కొయ్య శ్రీనివాసరావు కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దివ్యాంగుల హక్కుల చట్టం 2016” ప్రకారం ప్రభుత్వం దివ్యాంగులకు ఉపాధి, ఆర్థిక సహాయం తదితర రంగాలలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత కలిగి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగులు రుణాల ద్వారా స్వావలంబనకు దారి తీసే అవకాశాన్ని కల్పించేందుకు వారి కోటాలో మంజూరు చేయాల్సిన నిధులను సమర్థవంతంగా అందించాలని ఆయన కోరారు.అలానే, అన్ని గ్రామీణాభివృద్ధి శాఖ పథకాలలో దివ్యాంగుల హక్కులను పరిగణనలోకి తీసుకుంటూ, ప్రత్యేక మార్గదర్శకాలను అమలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలోపలువురు సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థిని ప్రతిభ పురస్కారానికి ఎంపిక

పెదకూరపాడు (వి ఎన్ కే వార్త ) : పెదకూరపాడులో మండలం 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్.నాగూర్బి గ్రామీణ ప్రాంత పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచనందుకు విద్యార్థి వికాస వాహిని(వి.వి.వి) సంస్థ ఇచ్చే ప్రతిభా పురస్కారానికి ఎంపికైంది.ఈ ప్రతిభ పురస్కారాన్ని విశ్వకవి రవీంద్రుని 165 వ జయంతి రోజైన ఈ నెల 7వ తారీఖు బుధవారం విజయవాడలోని రామమోహన గ్రంథాలయంలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత శాసన సభ్యులు బుద్ధప్రసాద్,ప్రపంచ తెలుగు రచయితల సంఘ అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు,ప్రముఖ



సాహిత్యవేత్త డాక్టర్ జి.వి.పూర్ణచందు, విద్యార్థి వికాస వాహిని సంస్థకి చెందిన వేములపల్లి కేశవరావు,మర్రి శ్రావణి తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తారు.శ్రీమతి జి.రామ రత్నం చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఈ మెరిటోరియస్ అవార్డులను విద్యార్థి వికాస వాహిని సంస్థ వారు అందజేస్తున్నారు.ఈ పురస్కారానికి ఎంపికైన నాగూర్బిని ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి,ఉపాధ్యాయులు,పీసి చైర్మన్ జి.పున్నారావు,గ్రామ పెద్దలు అభినందించారు.

## బెట్టింగ్ యాప్స్ కు బలైన ఈ యువకుడి కుటుంబానికి నా అన్వేషణ అన్వేష్ తరఫున 2 లక్షల రూపాయల ఆర్థిక సాయం

అచ్చంపేట వార్త అచ్చంపేట మండలం చింతపల్లి గ్రామం గ్రామానికి చెందిన షేక్ సలీం అనే 21 ఏళ్ల యువకుడు బెట్టింగ్ యాప్స్ కి అలవాటు పడి చివరికి ఆర్థిక సమస్యల వలన ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇటీవల మరణించాడు అత్యంత నిరుపేదలైన సలీం తల్లిదండ్రుల పరిస్థితిని అచ్చంపేటకు చెందిన సామాజిక కార్యకర్త కమల్ సైదా ప్రపంచయాత్రికుడు నా అన్వేషణ అన్వేష్ దృష్టికి తీసుకెళ్ళి వారి కుటుంబానికి 2 లక్షల ఆర్థిక సాయం అందించారు...ఈ సందర్భంగా అన్వేష్ వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ బెట్టింగ్ యాప్స్ అనేక



కుటుంబాలను రోడ్డున పడేసాయని మీ కుటుంబానికి జరిగిన నష్టానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తన వంతుగా రెండు లక్షల రూపాయలను అందజేస్తున్నానని వారి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కమల్ సైదా మాట్లాడుతూ బెట్టింగ్ యాప్స్ సమాజంలో మద్యపానం డ్రగ్స్ వలె యువతరం ప్రాణాలు తీసుకుంటుందని ప్రభుత్వం చేయాల్సిన చర్యలను ఎక్కడో ఉన్న అన్వేష్ ప్రశ్నిస్తూ అందరిని చైతన్యవంతం చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ..ఈ కార్యక్రమంలో సామాజిక సేవ యువ నాయకుడు కమల్ సైదా,బ్యాటరీ జానీ,చింతపల్లి గ్రామ పెద్దలు రోశయ్య ,కోటా సుభాని తదితరులు పాల్గొన్నారు

## పెనుగొండ లక్ష్మీనారాయణ కి ఘన సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి






వినుకొండ(వి.ఎన్. కె.వార్త)కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, పెనుగొండ లక్ష్మీనారాయణ కి వినుకొండ పట్టణంలోని గుర్రం జాషువా కళా ప్రాంగణంలో ఘన సన్మానంకార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ, పెనుగొండ లక్ష్మీనారాయణ తమ రచనల ద్వారా తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. వారి కవితలు సమాజంలోని అనేక అంశాలను స్పృశిస్తూ, ఆలోచనలు రేకెత్తించే విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందించిన న్యాయవాది డాక్టర్ గోదా రమేష్ కుమార్.

నరసరావుపేట (వి.ఎన్. కే. వార్త).పేదరికాన్ని జయించి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని నరసరావుపేట మండలం పాలపాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి 600 మార్కులకు గాను 552 మార్కులు సాధించి స్కూల్ సెకండ్ స్థానాన్ని సాధించిన దాసరి సిరివెన్నెల మరియు 600 మార్కులకు 540 మార్కులు సాధించిన బిల్లా కావ్య ను సోమవారం నరసరావుపేట లోని కోర్టు లో ప్రముఖ న్యాయవాది,దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా



రమేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని గోదా రమేష్ కుమార్ తో పాటు చేపూరి వెంకట్రావు,పి.రాంబాబు, శ్రీనివాసరెడ్డి తదితర న్యాయవాదులు అభినందించారు.ఇటువంటి మట్టిలో మాణిక్యాలను ప్రోత్సహిస్తే వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించడంఖాయమని వీరి ఉన్నత చదువులకు అండగా ఉంటామని రమేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురామ్ పాల్గొన్నారు.

## రోటూరాక్ట్ క్లబ్ ఆఫ్ నరసరావుపేట ఫీనిక్స్ ఆధ్వర్యంలో ఉచిత కరాటీ క్యాంప్.

నరసరావుపేట (వి.ఎన్. కే. వార్త).నరసరావుపేటలోని బరంపేట పవర్ ఆఫీస్ రోడ్లోని శ్రీ రామకృష్ణ ఓరియంటల్ హై స్కూల్ నందు రోటూరాక్ట్ క్లబ్ ఆఫ్ నరసరావుపేట ఫీనిక్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత కరాటీ క్యాంప్ ప్రారంభించడం జరుగుతుందని జూడో సీనియర్ కోచ్ శివరాత్రి శిరీష ఓ ప్రకటన లో తెలిపారు. ఈ ఉచిత కరాటీ



క్యాంప్ మే 5 నుంచి జూన్ 5వ వరకు, ప్రతి రోజు ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నా రు. అదేవిధంగా ఈ శిక్షణా శిబిరం నందు మొదటి 75 మందికి మాత్రమే అవకాశం కల్పించడం జరుగుతుంది ఆసక్తి కలిగిన అభ్యర్థులు పేర్లు నమోదు కొరకు 8897020595, 9951706583 సంప్రదించాలని తెలిపారు.

## వలి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి

### హంతకుడిని కఠినంగా శిక్షించాలని ఎం హెచ్ ఎస్ నిరసన

నరసరావుపేట (వి.ఎన్. కే వార్త).తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన వలిని అతిదారుణంగా హత్య చేసిన అనిల్ అలియాస్ కిరణ్ ను కఠినంగా శిక్షించి, బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ సోమవారం నరసరావుపేట మార్కెట్ సెంటర్ లో ఎంహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ వలి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మస్తాన్ వలి మాట్లాడుతూ వలి కూతురుని హింసిస్తున్న అనిల్ పై గతంలో పొక్సో కేసు నమోదుచేసి, జైల్లో పెట్టటం జరిగిందన్నారు. ఆ కేసులో రాజీకి రాకపోవటంతో మజీద్ కు వెళ్లి వస్తున్న వలీని హత్య చేయటం దారుణమన్నారు.



ఆడపిల్ల తండ్రికి ఇంత అన్యాయం జరిగితే ఏ రాజకీయ నాయకుడు ఖండించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కమిషన్ చైర్మన్ స్పంధించి వారి కుటుంబానికి రక్షణ కల్పించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే హంతకుడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమం లో, ఎంహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాబు, జిల్లా కార్యదర్శి, ఖాసీం పీరా, ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మౌలాలి, వలి మేస్త్రి, మాబు శారీఫ్ సైదా, మౌలాలి, అబ్దుల్ కరీం, ఇమ్మంషా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్తలు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించక పోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం...!!

### ఏపీటీఎఫ్ నిరసన ప్రదర్శన...!




సత్తెనపల్లి (వి.ఎన్.కె వార్త)....ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధ విధానాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సత్తెనపల్లి తాలూకా కేంద్రంలో ఏపీటీఎఫ్ పలనాడు జిల్లా కార్యదర్శి షేక్ మహమ్మద్ ఇబ్రహీం అధ్యక్షతన నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగినది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ... సంస్కరణల పేరుతో గత ప్రభుత్వం 3, 4, 5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలలో చేర్చి విద్యారంగాన్ని ధ్వంసం చేస్తే, నేటి ప్రభుత్వం జీఓ 117 రద్దు చేసి ఉన్నత పాఠశాలల నుండి 3,4,5 తరగతులు వెనక్కి తీసుకువస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోగా, నేడు అదనంగా1,2 తరగతులు కూడా ఉన్నత పాఠశాలలోకి కలపడం మోసం చేయడమేనన్నారు. గత ప్రభుత్వం 6 రకాల పాఠశాలలను ఏర్పాటు చేస్తే నేటి కూటమి ప్రభుత్వం 9 రకాల పాఠశాలలను ఏర్పాటుకు పూనుకోవడం ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేయటమే అవుతుందన్నారు. పాలకులు మారినా వారి విధానాలు మారడం లేదని ఆరోపించారు. ప్రపంచ బ్యాంకు వత్తిడులకు తలొగ్గి ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ ను విధ్వంసం చేసే పనులే కొనసాగించడం అంటే పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వ విద్యను దూరం చేయడమే అవుతుందన్నారు. యువగళం పాదయాత్రలో విద్యాశాఖామంత్రి లోకేష్ ఇచ్చిన హామీ మేరకు 1నుండి 5 తరగతులు ప్రాథమిక పాఠశాలలోను, 6 నుండి 10 లేక 12 తరగతులు ఉన్నత పాఠశాలల్లో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీఓ 117కి పూర్వం మాదిరి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలే ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ విద్య సహజ మరణం పొందే విధంగా తయారయిందన్నారు. కేవలం1,2 తరగతులతో నడిచే ఫౌండేషన్ పాఠశాలల ఏర్పాటు సరైనది కాదన్నారు. విద్యార్థుల సంఖ్యతో సంబ%శీ%ద%శీ% లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులని ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ ఉపాధ్యాయులను అదనంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలో ఒకే రీతిలో ఉపాధ్యాయుల కేటాయింపులు ఉండాలే తప్ప ఒక్కో పాఠశాలలో ఒక్కో రీతిలో ఉండకూడదన్నారు. ఉన్నత పాఠశాలలో 45మంది విద్యార్థులు మించితే రెండవ సెక్షన్ ఇవ్వాలని కోరారు. ప్రతి ఉన్నత పాఠశాలకు గ్రేడ్2 ప్రధానోపాధ్యాయుని పోస్ట్, పీఈటీ పోస్టును ఇవ్వాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేయాలన్నారు. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించక పోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డీఎస్సీ- 2003 ఉపాధ్యాయులకు మెమో నంబర్ 57 వెంటనే అమలు చేయాలన్నారు. అసంబద్ధ నిర్ణయాలే కొనసాగిస్తే ఈనెల 9వ తేదీ అన్నిజిల్లా కలెక్టర్ కార్యాలయం ల ఎదుట ధర్నాలు నివాహిస్తామని, అప్పటికీ పరిష్కారం కాకపోతే ఈనెల 14వ తేదీన విజయవాడలో పెద్ద ఎత్తున మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి ఇబ్రహీం మాట్లాడుతూ...12వ పీఆర్సీ కమిషన్ నియమించి, కరువు భత్యం 30%ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డి ఎ లు ప్రకటించి, మొత్తం బకాయిలు ను విడుదల చేయాలన్నారు. ఉన్నత పాఠశాలలో తెలుగు మాధ్యమాన్ని సమాంతరంగా ప్రవేశపెట్టాలని, మైనర్ మీడియా ఉర్దూ, ఇతర భాషా మద్యమాలను కొనసాగించడం ద్వారా బాషాభివృద్ధికి కృషి చేయాలన్నారు. నిరసన ప్రదర్శన అనంతరం తహశీల్దార్ వారికి మెమోరాండం సమర్పించారు. ఏపీటీఎఫ్ నిరసన ప్రదర్శనకు సంఘీభావంగా ఏపీ ఎన్జీవో సత్తెనపల్లి యూనిట్ సెక్రటరీ అంబేద్కర్, ట్రెజరీ అసోసియేషన్ నాయకులు ఇబ్రహీం పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి డి. శ్రీనివాసరావు, తాలూకా పరిధిలోని వివిధ మండలాల ఏపీటీఎఫ్ నాయకులు ధర్మారావు, హఫీజ్ , ఐతమరాజు, అత్తరున్నీస, తులసి, భావనాఋషి, చంద్రం,పి యం.రమేష్, ఫిరోజ్, రవికుమార్, ఉదయ్ కిరణ్, అక్బర్, సమద్, ఖాన్, ఇలియాస్, వెంకటేశ్వర్లు, భాస్కర్, మదన్మోహన్, వెంకట్ నారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డాక్టర్ జాస్తి వీరాంజనేయులుకు ఉగాది పురస్కారం, దేశ్ రత్న అవార్డు రావడం అభినందనీయం



అమరావతి వి ఎన్ కే వార్త : డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఉగాది పురస్కారం, దేశ్ రత్న అవార్డు రావడం అభినందనీయమని సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల గోపి కుమార్, మిరియాల ప్రసాద్ లు అన్నారు . గుంటూరు నగరంలోని భారత్ పేట లోని సేవాసదన్ లో మిరియాల గోపి, మిరియాల ప్రసాద్ ల ఆధ్వర్యం లో సోమవారం అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కు ఘన సన్మానం చేశారు.పల్నాడు జిల్లా అమరావతి మండలం పెద్దమద్దూరు గ్రామానికి చెందిన డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కు ఇటీవల ఉగాది పురస్కారం, దేశ్ రత్న అవార్డు రావడం పట్ల గుంటూరు నగర సంగీత మరియు సాంస్కృతిక కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జాస్తి వీరాంజనేయులు కు ఘనంగా సన్మానం చేసి మెమంటో ను బహుకరించారు. జాస్తి జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో చేసిన సామజిక సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిరియాల ప్రసాదరావు, మిరియాల గోపి కుమార్ ,జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, గాదే రత్నారెడ్డి, అదనపు సంచాలకులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ రాసంశెట్టి నరసింహారావు, కంబాల బాబురావు, పెళ్లూరు కృష్ణారావు ,అబ్దుల్ ఖాదర్ ,కొల్లూరు శివప్రసాద్, బిఎస్ పోతురాజు ,ఆర్పిఎల్ నరసింహారావు, కుమార శేకర్ ,జమదగ్ని, కందుల సైదియా , మధులాల్ ,కిషోర్, దేగల వెంకటేశ్వరరావు, బండి రామ ప్రభు, శెట్టి సాంబయ్య ఆచారి, చిష్టి,ఇస్మాయిల్, అయూబ్ ఖాన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నరసరావుపేటలో నియంత పాలన కొనసాగుతుంది

### నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట (వి.ఎన్. కే. వార్త) నా సొంత గ్రామమైన బుచ్చిపాపన్నపాలెం గ్రామంలోని ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు కూడా ఇవ్వకుండా కూటమి నాయకులు అధికారులు నియంతలా పాలన సాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. మండు వేసవిలో మంచినీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్న బుచ్చిపాపన పాలెం గ్రామస్తులను ఆదుకోవాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం డాక్టర్ గోపిరెడ్డి విలేకరులతో మాట్లాడారు. రొంపిచర్ల మండలం బుచ్చి పాపనపాలెం గ్రామం కేవలం నా సొంత గ్రామమైనందునే వేసవికాలంలో గుక్కెడు మంచినీళ్లు సైతం ఇవ్వకుండా ఈ కూటమి ప్రభుత్వ పెద్దలు ఇబ్బందులు పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. గత నాలుగు నెలల నుంచి బుచ్చి పాపన్నపాలెం గ్రామంలో ప్రజలకు మంచినీళ్లు ఇవ్వకుండా, శానిటేషన్ చేయకుండా, రాత్రివేళ కనీసం కరెంటు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. గతంలో శానిటేషన్ వర్క్ చేయటానికి గ్రీన్ అంబాసిడర్లను పంచాయతీల్లో, ఇప్పుడు వాళ్ళని తీసేసి వేరే గ్రామస్తుల ద్వారా పనులు చేయిస్తామని చెబుతున్నారని, నాలుగు నెలల నుంచి అది కూడా చేయడం లేదన్నారు ఆ గ్రామంలో మంచినీరు ఇవ్వటానికి ఎటువంటి ఇబ్బంది లేదని, ఆరు ఎకరాల మంచినీటి చెరువు ఉందన్నారు. గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ఉందని, పైప్ లైన్లు కూడా ఉన్నాయని, కేవలం బటన్ వేస్తే నీళ్లు వస్తాయని, కానీ ఉద్దేశపూర్వకంగా నా సొంత గ్రామమైనందువల్లనే అధికార పార్టీ నాయకులు కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తూన్నారని తెలిపారు. గ్రామంలోని పంచాయతీ కార్యదర్శిని ప్రజా సమస్యలపై వెళ్లి సర్పంచ్, ఎంపీటీసీ అడిగితే మీ గ్రామానికి ఏమీ చేయటానికి వీలు లేదని, మీకు ఏమి పనులు చేయవద్దని మాకు పైనుంచి ఉత్తర్వులు ఉన్నాయని ఆ అధికారి చెబుతున్నారని అన్నారు. మీ గ్రామానికి సంబంధించిన పనులు వేరే వాళ్ళు చేస్తారు మీరు మాత్రం మేము ఎక్కడ సంతకాలు పెట్టమంటే అక్కడ సంతకాలు పెట్టండి, మేము డబ్బులు డ్రా చేసుకుంటామని పంచాయతీ కార్యదర్శి దబాయిస్తున్నాడని చెప్పారు. ఈ పంచాయతీ కార్యదర్శి గతంలో ఎక్కడ పని చేస్తే అక్కడ అనేక అవకతవకలు, ఆరోపణలు, ఇటువంటి పంచాయతీ కార్యదర్శిని





మా గ్రామానికి కావాలని తీసుకొొచ్చి మా మీద పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపించారు. గ్రామ సర్పంచ్ బీసీ కులానికి చెందిన వ్యక్తిఅని, పంచాయతీ సర్పంచ్లకు, ఎంపీటీసీలకు ఇంకా పదవి కాలం ఉన్నదని, కేవలం వైసీపీకి ఏకపక్షకంగా చేసిన గ్రామము, మాజీ శాసనసభ్యుడి సొంత గ్రామం అయినందువల్లే ఈ రకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రజాస్వామిక పద్ధతిలో ఎన్నికైన సర్పంచ్, ఎంపీటీసీలను ఇబ్బందులు పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. గ్రామ ప్రజలను వేసవికాలంలో మంచినీళ్లకు ఇబ్బంది పెట్టటం మంచి పద్ధతి కాదని ఈ విషయంపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేయాలని కలెక్టర్, డిపిఆర్ఓ లను కలిసి వెంటనే ఈ విషయాలపై దర్యాప్తు చేయించమని అడిగామన్నారు. కలెక్టర్ స్పందించి తక్షణమే గ్రామానికి అధికారులను పంపి విచారణ చేయిస్తామని అన్నారని తెలిపారు. కార్యక్రమంలో బుచ్చి పాపన్నపాలెం ఎంపిటిసి, గ్రామ సర్పంచ్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వేసవి తాపానికిచల్లని మజ్జిగ ఎంతో ఉపశమనం

### పురపాలక సంఘ మేనేజర్ కే. శ్రీనివాసరావు





నరసరావుపేట (వి.ఎన్. కే. వార్త).రోజురోజుకు ఎండ తీవ్రతలు ఎక్కువ అవటంతో వేసవి తాపానికి గురవుతున్నారని, వేసవి తాపానికి చల్లని మజ్జిగ ఎంతో ఉపశమనమని పురపాలక సంఘ మేనేజర్ కే శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పురపాలక సంఘం కార్యాలయంలో కార్మికులకు శ్రామికులకు అధికారులకు, సిబ్బందికి ఒక్కరోజైనా వేసవి తాపాన్ని తీర్చేందుకు చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ పల్నాడు జిల్లా సభ్యులు కీర్తిశేషులు తిరుమలశెట్టి గురుమూర్తి, రిటైర్డ్ ఎంఈఓ జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మేనేజర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి అధికారులకు కార్మికులకు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిపోయే ప్రజలకు యూనియన్ సంఘ సభ్యులు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. వేసవి రోజులలో మండుటెండని లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వేసవి తాపాన్ని తీర్చే మంచినీటి చలివేంద్రాలు, చల్లటి మజ్జిగ వంటి మంచి కార్యక్రమాలతో ముందుకు వస్తున్న దాతలకు యూనియన్ సభ్యులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పురపాలక సంఘ మేనేజర్ కే శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రమాదేవి, ఆర్ఐ బెయిలీ బాబు, టిడిపి అధికార ప్రతినిధి వాసిరెడ్డి రవి, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ కదం నాగజ్యోతి, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ, ప్రధాన కార్యదర్శి పొన్నేకంటి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, కోశాధికారి నాగెండ్ల వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శి వెంకటేశ్వర్లు నాయక్, ఈ సీ మెంబర్లు డి.అక్కయ్య, ఓ.రమాదేవి, సీనియర్ జర్నలిస్ట్ కే కిరణ్ కుమార్, జిలాని మాలిక్‌హొతదితరులు పాల్గొన్నారు.

# కిశోరి వికాసంపై పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

### యుక్త వయస్సు బాలికల కొరకు వేసవి శిక్షణా కార్యక్రమం



నరసరావుపేట (వి.ఎన్. కే.వార్త).కౌమార బాలికల సాధికారిత లక్ష్యంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో రూపొందించిన కిశోరీ వికాశంపై గోడ పత్రికను స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 2 నుంచి జూన్ 10 వరకు వివిధ శిక్షణా కార్యక్రమాలను ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక వేసవి శిబిరాలు ఏర్పాటు చేసి యుక్తవయస్సు బాలికలకు కిషోరీ వికాసం కార్యక్రమం అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా యుక్తవయస్సులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్ కు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడు తుందని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పేర్కొన్నారు. వీటిని సద్విని యోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ప్రత్యేకంగా వేసవి శిబిరాలు గ్రామ, వార్డు స్థాయిలో ఏర్పాటు చేసి కిశోరీ బాలికల సాధికారత కొరకు ఆరు అంశాలను చర్చిస్తూ ముందుకు సాగే విధంగా పుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా యుక్తవయస్సు బాలికలకు విద్య ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శనం, రక్షణ అంశాలు, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ భద్రత, పోక్సో చట్టం వంటి అంశాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలల సంరక్షణకు అవసరం అయిన టోల్ ఫ్రీ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం, నిర్ణయాధికారం, లింగ వివక్ష, పునరుత్పత్తి ఆరోగ్యం, శారీరక వ్యాయా మం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడీ, సచివాలయ కేంద్ర పరిధిలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గ్రామ/వార్డు స్థాయి వనరుల బృందం, అంటే మహిళా పోలీసు, అంగన్వాడీ కార్యకర్త, ఏ.ఎన్.ఎం, వి.ఓ నాయకురాలు/సభ్యురాలు, సి.ఆర్పి లేదా విద్యా కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం నిర్దేశిత బోధన ఆయా అంశాల మీద సంబంధిత రిసోర్స్ పర్సన్ ద్వారా అవగాహనా తరగతులు (గ్రూపు చర్చలు) నిర్వహిస్తారన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు

తమ నియంత్రణలో పని చేసే ఫీల్డ్ స్థాయి సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేయాలన్నారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ, వార్డు స్థాయి బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావేశాలు అన్ని సచివాలయాల్లో తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి మహిళా పోలీసులు సదరు కమిటికి మెంబర్ కన్వీనర్ గా ప్రధాన భూమిక పోషిస్తారని తెలిపారు. ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమాలను ఈ సాధన పోర్టల్ లో అప్లోడ్ చేయాలి, ఈ వేసవి కార్యక్రమం మొత్తం విజ్ఞానవంతంగా, ఆనందోత్సాహంగా ఉండాలని దీనిలో ప్రతీ కిశోర బాలిక పాల్గొనేలా చూడాలనీ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాలు జారీ చేశారు.

# కమ్యూనిటీ హెల్త్ అధికారులను తక్షణమే రెగ్యులర్ చేయాలి

### సమ్మె శిబిరాన్ని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి.



నరసరావుపేట (వి.ఎన్. కె. వార్త).ఆరు సంవత్సరాలు సర్వీసు చేసుకున్న కమ్యూనిటీ హెల్త్ అధికారులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ అండ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని గాంధీ పార్కు వద్ద గత ఎనిమిది రోజుల నుండి సమ్మె చేస్తూ తమ నిరసన తెలియజేస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారుల సమ్మె శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం సందర్శించి వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో గోపిరెడ్డి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ తరపున విలేజ్ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారులు తమ న్యాయమైన కోరికల సాధన కొరకు సమ్మె చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కానీ ఈ కూటమి ప్రభుత్వం తరపున కనీస స్పందన కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హెల్త్ అధికారుల న్యాయబద్ధమైన కోరికలు తీర్చమని అడుగుతుంటే ఈ కూటమి ప్రభుత్వంలో వినే నాథుడు కూడా లేడన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా వీరికి జీతాలు పెంచలేదని కనీసం పిఎఫ్ సైతం కూడ కట్టించుకోవట్లేదని పేర్కొన్నారు. పే రివిజన్ ఇంతవరకు జరగలేదని తెలుపుతూ రెండు రోజుల క్రితం వీరి బాధలు చెప్పుకోవడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిస్తే మీకు మేము ఏ పని చేయమని మీకు దిక్కున చోట చెప్పుకోండని సమాధానం చెప్పటం చాలా బాధాకరమైన విషయమన్నారు. విలేజ్ హెల్త్ సెంటర్లలో పనిచేస్తూ అన్ని గ్రామాలకు వెళ్లి ఎనిమిది సంవత్సరాల నుంచి ప్రజలకు సేవ చేస్తుంటే వీరిని ప్రభుత్వం కనీసం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని చెప్పారు. వీరు ఇప్పటికీ కూడా కాంట్రాక్టు పద్ధతిలోనే పనిచేస్తున్నారని తెలిపారు. వీరు ఔట్సోర్సింగ్ లో నియమితులైన వారు కాదని సెలక్షన్ ప్యానల్ ద్వారా అన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియమింపబడ్డారని తెలియజేశారు. వీరందరూ బీఎస్సీ, ఎం.ఎస్.సి నర్సింగ్ కోర్సులు పూర్తి చేసి సెలక్షన్ ప్యానల్ కమిటీ ద్వారా రిక్రూట్ అయ్యారని తెలిపారు. వీరిని తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నిబంధనల ప్రకారం ఆరు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న వారందరిని తక్షణమే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు అన్నం పున్నారెడ్డి, మాజీ ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న శేషయ్యకు నివాళులర్పించిన చదలవాడ

నరసరావుపేట (వి.ఎన్. కే వార్త).నరసరావుపేట మండలంలోని పాలపాడు గ్రామంలో టీడీపి కార్యకర్త కొమ్ముల చిన్న శేషయ్య కన్నుమూశారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చిన్న శేషయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి, భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పులిమి వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్తలు

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన డాక్టర్ శివరామ్



నరసరావుపేట (వి.ఎన్. కే. వార్త).ఉండవల్లిలోని రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నివాసంలో సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కు యువనేత డాక్టర్ కోడెల శివరామ్ పుష్ప గుచ్ఛం అందజేసి కొద్ది సేపు ముచ్చటించారు.

## ప్రజల నుంచి 291 అర్జీల స్వీకరించిన పల్నాడు కలెక్టర్

నరసరావుపేట (వి.ఎన్. కే. వార్త).ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ప్రజలనుంచి స్వీకరించే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పాల్గొని ప్రజల నుంచి 291 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి



అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.

## నీరు ఇంకింది.. ఇసుక ఆగింది

కర్నూలు : తుంగభద్రలో ఇసుక నిల్వలు ఖాళీ అయ్యాయి.. సుంకేసుల జలాశయంలో నీటిమట్టం తగ్గడంతో డీసిల్టింగ్ పాయింట్లలో తవ్వకాలు నిలిపేశారు. ప్రస్తుతం 1,500 టన్నులు అందుబాటులో ఉంది ఉదయానికి ఖాళీ కానుంది. సి.బెళగల్ మండలం కొత్తకోట, కె.సింగవరం, పల్దొడ్డి, ముడుమాల, ఈర్లదిన్నె గ్రామాల పరిధిలో ఐదు డీసిల్టింగ్ పాయింట్లున్నాయి. సుంకేసుల జలాశయం వెనుక ప్రాంతంలో.. తుంగభద్ర నదిలో నీరు ఉంటేనే డ్రెడ్జింగ్ చేసి బోట్ల సాయంతో ఇసుక తవ్వకాలు చేపడతారు. ప్రస్తుతం ఎగువ నుంచి నీరు రావడం లేదు.. జలాశయంలో 0.750 టీఎంసీ ఉన్నా బోట్ల ద్వారా వెళ్లి ఇసుక తవ్వకాలు జరిపేందుకు వీలవుతుంది. ప్రస్తుతం 0.5 టీఎంసీ మాత్రమే ఉండటంతో తవ్వకాలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఎగువ నుంచి నీరు రాకపోతే డీసిల్టింగ్ పాయింట్లు మూతపడే పరిస్థితి నెలకొంది.

**అనుమతులకు నిరీక్షణ**

మరళి-1లో మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలకు అనుమతి ఉన్నప్పటికీ కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ఇక మరళి-2 ఇసుక రీచ్‌లో సెమీ మెకనైజ్డ్ యంత్రాలతో ఇసుక తవ్వకాలకు అనుమతులున్నాయి. రీచ్ వరకు ఇసుక రవాణా చేసేందుకు రోడ్డు వేయాల్సి ఉంది. ఈ రెండు రీచ్‌లలో అనుమతులు వచ్చేందుకు, రహదారి నిర్మాణానికి 10-15 రోజుల సమయం పడుతుంది. ఈ రెండు రీచ్‌ల నుంచి 50 వేల టన్నుల ఇసుక లభ్యత ఉంది.

**అక్కడికెళ్లాలంటే తడిసిమోపెడు**

కర్నూలు నగర ప్రజలు ఇసుక కోసం కౌతాళం మండలం నదిచాగి, గుడికంబాలి ఇసుక రీచ్‌లపై ఆధారపడాల్సి వస్తోంది. కౌతాళం మండలం గుడికంబాలి, నదిచాగి ఇసుక రీచ్‌ల్లో ప్రస్తుతం 3 లక్షల టన్నుల నిల్వలున్నాయి. గుడికంబాలిలో ఒక టన్ను రూ.39, నదిచాగిలిలో రూ.40 మాత్రమే.


కర్నూలు నగరవాసులకు ఇసుక కావాలంటే 150 కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకోవాలి.

డీసిల్టింగ్ పాయింట్ల నుంచి నంద్యాలకు నిత్యం సుమారు 2 వేల టన్నుల ఇసుక తరలిస్తున్నారు. బుధవారం నుంచి పూర్తిగా ఆగిపోనుంది. కౌతాళం మండలం నదిచాగి, గుడికంబాలి నుంచి నంద్యాలకు 18 టన్నుల ఇసుక లోడు లారీకి రవాణా ఛార్జీలతో కలిసి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు రవాణా భారం పడనుంది.

డీసిల్టింగ్ పాయింట్ల నుంచి కర్నూలుకు 18 టన్నుల ఇసుక లారీ వచ్చేందుకు రూ.10 వేలు ఖర్చవుతుంటే.. అదే కౌతాళం మండలంలోని ఇసుక రీచ్‌ల నుంచి కర్నూలుకు ఇసుక రవాణా చేసేందుకు ఒక లారీకి రూ.10 వేల వరకు అదనపు భారం పడుతుంది.

## ఎన్ఈసి అధ్యాపకులకు శిక్షణా తరగతులు

నరసరావుపేట (వి.ఎన్. కే వార్త).నరసరావుపేట సమీపంలోని ఎన్ఈసి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఐసీటీ అకాడమీ మరియు ఆటోడెస్క్ సహకారంతో ఆటోకాడ్ అనే సాఫ్ట్వేర్ ప్యాకేజ్ పై వారం రోజుల ఉపాధ్యాయ శిక్షణా తరగతులు ప్రారంభమైనట్లు మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ బి. వేంకట శివ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీటీ అకాడమీ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, ఎన్ఈసీ తో పాటు వివిధ కళాశాలల నుండి వచ్చిన 36 మంది అధ్యాపకులు పాల్గొన్నారని అన్నారు. శిక్షకులుగా కుమార్ మయాంక్ ప్రియదర్శి వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ శిక్షణ శిబిరంలో ఆటోక్యాడ్ లోని డ్రాఫ్టింగ్ లోని డ్రా టూల్ బార్స్,



మోడిఫై, ఆనోటాషన్, లేయర్స్ బ్లాక్ మరియు ఇన్సర్ట్, ఐసోమెట్రిక్ డ్రాయింగ్స్ తదితర అంశాలు, అలాగే 3డి మోడలింగ్ లోని మోడలింగ్ టూల్స్, మోడిఫై, సాలిడ్ ఎడిటింగ్ అనే అంశాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వర రావు, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, పిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, వైస్ పిన్సిపాల్ డాక్టర్ డి. సునీల్, నిర్వాహకులను మరియు సమన్వయకర్త ఎం. వెంకన్న బాబు పాల్గొన్నారు.

## రైతు శాస్త్రవేత్తల శిక్షణ తరగతులు

నరసరావుపేట (వి.ఎన్. కే. వార్త).నరసరావుపేట పట్టణంలోని బృందావన్ మీటింగ్ హాల్లో పల్నాడు జిల్లా రైతు శాస్త్రవేత్తల శిక్షణ తరగతులు విజయవంతమాయ్యాయని డిపిఎం అమలాకుమారి తెలిపారు. నరసరావుపేటలోని బృందావన్ మీటింగ్ హాల్లో రైతు శాస్త్రవేత్తల కోసం నాలుగు సంవత్సరాల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సెమిస్టర్ 2 మరియు 4 విద్యార్థులకు సోమవారం తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపిఎం కె. అమలకుమారి రైతు శాస్త్రవేత్తల పొలాలను మరియు వారు అమలు





చేస్తున్న వివిధ నమూనాలను క్షుణ్ణంగా సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రైతులు ఎండాకాలంలో పొలాలను బీడుగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని సూచించారు. అలాగే, వారి తోటలు మరియు ఇతర పంట పొలాలలో ఎల్-ఆకారపు కట్టలు వేయడం యొక్క ప్రాముఖ్యతను మెంటర్‌లకు మరియు రైతు శాస్త్రవేత్తలకు వివరించారు. కార్యక్రమంలో టిపిపి కిరణ్‌మయి, డిపిపి భవాని రాజు, శ్రీనివాస్ మరియు పలువురు మెంటర్‌లు, రైతు శాస్త్రవేత్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టిన ఏఐటియుసి.

నరసరావుపేట (వి.ఎన్. కే వార్త).కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కార్మిక ఉద్యోగుల కనీస వేతనాలు రూ.35 వేలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం నిత్యవసర సరుకులు విపరీతంగా పెరిగాయన్నారు. న్యాయమైన సబబైన అంశాలన్నింటిని







8వ వేతన సవరణ కమీషన్ లెక్కలోనికి తీసుకొని కనీస వేతనాలు నిర్ణయించాలన్నారు. తద్వారా కార్మికులకు గౌరవ ప్రధమైన జీవనానికి భరోసా కల్పించాలని కోరారు. అనంతరం ఏఐటీయూసీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబుకు మెమోరడం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, సిహెచ్. సత్యనారాయణ రాజు, దాసరి వరహాలు, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ కుడి కాలువ మరమ్మతులు చేపట్టాలి

### కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా.




నరసరావుపేట (వి.ఎన్. కే. వార్త).పల్నాడు జిల్లాలో ఉన్న నాగార్జునసాగర్ కుడి కాలువ ఏర్పడి 50 సంవత్సరాలు దాటినా గానీ నేటికీ కాలువలు పూడిక తీయక, కాలవలు గట్లు తెగటం, ముళ్ళ కంపతో కాలవలు నిండిపోవడం, కాలువలపై తిరగటానికి రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే కాలువలకు మరమ్మతులు చేపట్టాలని రైతులు, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కుడి కాల్వ సూపరిడెంట్ ఆఫ్ ఇంజనీర్ దగ్గర నుండి స్థానిక అధికారుల వరకు రైతులను దృష్టిలో పెట్టుకొని త్వరగా బడ్జెట్ కేటాయించి వర్షాలు పడక ముందే కాలువల మరమ్మతులు పూర్తి చేయాల్సి ఉండగా అదిగో ఇదిగో అని కాల యాపన చేయడానికి అధికారులు అలవాటు పడ్డారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ శాఖపై సరైన దృష్టి పెట్టకపోవడం వలన ఇక్కడ పనులు సరిగా జరగట%శీ% లేదని, రైతులు అధికారులకు ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా, ఎంత మొరపెట్టుకున్నా గానీ ఆలకించేవాడే లేడని, కొంతమంది అధికారులు రైతులుకి అందుబాటులో ఉండట%శీ%లేదని, కాలువలపై అధికారుల పర్యవేక్షణ లేదని, అనేక కాలవులు ఆక్రమణకు గురవుతున్న మాకు సంబంధం లేదన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని, రైతులు ఇచ్చే అర్జీలకు కనీసం విలువ ఇవ్వటం లేదన్నారు. ముఖ్యంగా వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి, విఠంరాజుపల్లి ఎన్ఎస్పి మైనర్ ఇరిగేషన్ కాలవ మరమ్మతులు చేయాలని రైతులు అనేక సార్లు అర్జీలు ఇచ్చిన బడ్జెట్ అంచనా వేసి పైకి పంపామని, ఆమోదం పొంది రావాలని ఎప్పటికప్పుడు కాలయాపన చేస్తున్నారన్నారు. నాగార్జునసాగర్ కుడికాలువ పరిధిలో ప్రస్తుతం ఉన్న సూపరిన్టెంట్ ఆఫ్ ఇంజనీర్ ద్వారా కలెక్టర్ అన్ని కాలవలు మరమ్మతులు వెంటనే చేయించాలని కోరారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అరుణ్ బాబు పంట కాలవల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎన్ఎస్పి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడిఎమ్ సీని యర్ నాయకులు వై వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి కోట నాయక్, పిడిఎమ్ జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, పిడియం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, షేక్ మస్తాన్వలి, ఎంహెచ్పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి, బీసీ నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, దళిత నాయకులు థామస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి పీతల సుజాత ప్రెస్ నోట్ మంగళగిరి (వీ ఎన్ కే వార్త)పోలవరం నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబుగత ఐదేళ్ల పోలవరం పనుల్లో నిర్లక్ష్యం... నేడు పరుగులు పెడుతున్న పనులుగత ఐదేళ్ల వైసీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన పోలవరం ప్రాజెక్ట్ పనులునేడు చంద్రన్న పరుగులు పెట్టిస్తున్న వైనంకూటమి ప్రభుత్వం వచ్చిన 11 నెలల్లో మూడు సార్లు పోలవరం సందర్శనపనులపైఅధికారులతో సమీక్షలునిర్వాసితులకు అభయ హస్తం2027 గోదావరి పుష్కరాల కంటే ముందే ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అవ్వాలని చూస్తున్నారూ 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్ల మాజీ మంత్రి పీతల సుజాతముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్నారని మాజీ మంత్రి పీతల సుజాత పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పీతల సుజాత మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు దేశానికే ఒక ఆదర్శమైన ప్రాజెక్టు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పోలవరం ప్రాజెక్టు ఒక కలగానే మిగిలిపోతూ వస్తోంది. సీఎం చంద్రబాబు ఒక సంకల్ప బలంతో పోలవరం ప్రాజెక్టు పనులను వేగంతంగా ముందుకు తీసుకెళ్లున్నారు. త్వరగా ఈ ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేయాలన్నదే చంద్రబాబు ఆకాంక్ష. పోలవరం ద్వారా వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నీరు చివరి ఆయకట్టు వరకు చేరాలన్నదే ఆయన ఆశయం. పోలవరం రాష్ట్రాన్ని కరవు నుండి కాపాడే ఒక సంజీవని వంటిది. చిత్తశుద్ధి గల నాయకుడితోనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమవుతుంది. ఆ చిత్తశుద్ధి గల నాయకుడే చంద్రబాబు.గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పట్ల చాలా నిర్లక్ష్యం వహించింది. వైసీపీ హయాంలో పోలవరం నిర్మాణానికి కేటాయించిన నిధుల్ని దారి మళ్లించారు. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.25 వేల కోట్ల వ్యయ భారాన్ని మోపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడంతో నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. జగన్ నిర్లక్ష్యం వల్లనే దయాఫ్రంవాల్ కొట్టుకుపోయింది. చంద్రబాబు అధికారంలోకి రాగానే నూతన దయాఫ్రం వాల్ పనులు రూ.990 కోట్లతో చేపట్టారు. వైసీపీ నిర్లక్ష్యం కారణంగా గత ఐదేళ్ల కాలంలో రూ.45 వేల కోట్ల పంటల్ని రైతులు నష్టపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలవరం నిర్మాణ పనులు అత్యంత నాణ్యతతో చేయిస్తోంది. చంద్రబాబు రాత్రింబవళ్లు పోలవరం పనులపై సమీక్షలు చేస్తున్నారు. పనులు జడ్ స్పీడ్ తో పరుగులు పెట్టిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 11 నెలల్లోనే కేంద్రం రూ.12,157 కోట్లు ఇచ్చేలా చంద్రబాబు ఒప్పించారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా నష్టపోయిన నిర్వాసిత గ్రామాల ప్రజలకు చంద్రబాబు అండగా నిలిచారు. వారికి దగ్గరుండి 26 కాలనీలు నిర్మించేలా చేశారు. వేల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాం. వారి అకౌంట్లలో పారదర్శకంగా నిధులు జమ చేయడం జరిగింది. వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది. జగన్ హయాంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. అరకొరగా మిగిలి ఉన్న నిర్వాసితులకు ఇటీవల సంక్రాంతికి రూ.1000 కోట్లు విడుదల చేయడం జరిగింది. మార్చి నెలలో చంద్రబాబు నిర్వాసితులతో సమావేశం నిర్వహించి వారికి భరోసా కల్పించారు. పోలవరం ఎడమ కాలువకు సంబంధించి రూ.1000 కోట్లతో 8 దశల్లో పనులు ఇప్పటికే జరుగుతున్నాయి. తాజాగా అంతర్జాతీయ నిపుణులు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు సందర్శించి దిశా నిర్దేశం చేశారు. చంద్రబాబు చొరవతో నిర్మాణ పనులు పరుగులు పెడుతున్నాయి. ఇదంతా చంద్రబాబు కృషి, పట్టుదల, చిత్తశుద్ధి, సంకల్ప బలంతోనే సాధ్యమైంది. 2027 గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం శ్రమిస్తోంది.-1

# పేరుకే పెద్దాసుపత్రి!



రాయచోటి: జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అరకొర వైద్యసేవలందుతున్నాయి. గత తెదేపా ప్రభుత్వ హయాంలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు 50 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించారు. గత వైకాపా ప్రభుత్వంలో ఆసుపత్రిలో చేపట్టిన అభివృద్ధి పనులకు గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల ముందు వైకాపా నాయకులు ఆ పార్టీ రంగులద్ది అరకొర వసతులతోనే ప్రారంభించారు. రోగులకు మెరుగైన వసతులు కల్పించకపోవడంతో చాలా మంది ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. వంద పడకలుగా ఉన్నతీకరించిన ఆసుపత్రిలో భవనాల నిర్మాణం పూర్తి కాకుండానే గుత్తేదారుపై వైకాపా నేతలు ఒత్తిడి తెచ్చి ప్రారంభించారు. కేవలం గదుల నిర్మాణం పూర్తికాగా, లిఫ్ట్ ఏర్పాటు పనులు చేపట్టలేదు. - ఆధునిక వసతులతో ఏర్పాటు చేయాల్సిన శస్త్రచికిత్స గది పనులు నేటికీ పూర్తికాలేదు. పాత గదిలోనే అరకొర వసతుల మధ్య శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. - మురుగునీటి పారుదల వ్యవస్థ పూర్తి చేయకపోవడంతో రోగుల గదుల నుంచి వచ్చే మురుగు నీరు దుర్వాసన వెదజల్లుతోంది. - దాత ఏర్పాటు చేసిన శుద్ధి జలం యూనిట్ తరచూ మరమ్మతులకు గురవ్వడంతో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - రోగుల సహాయకులు అవసరమైన వసతులు లేకపోవడంతో ఆసుపత్రి ఆవరణలోనే నేలపై దోమల మధ్య విశ్రాంతి తీసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

ఆసుపత్రికి రాయచోటి, రాజంపేట, పీలేరుతోపాటు శ్రీసత్యసాయి జిల్లా నుంచి రోజు 700 మంది వరకు వస్తుంటారు. అందుకు తగ్గట్టుగా వసతుల్లేకపోవడంతో రోగులకు సరైన వైద్య సేవలందడంలేదు. ఇక్కడ వివిధ వైద్య విభాగాలకు 24 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా 21 మంది పనిచేస్తున్నారు. వీరిలో సగం మందికి ప్రైవేటు ఆసుపత్రులున్నాయి. వీరు రోగులను తమ ఆసుపత్రులకు రెఫర్ చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. మరోపక్క మందుల కొరత పీడిస్తోంది. వైద్యులు రాసిన మందుల్లో చాలా వరకు లేవని సిబ్బంది చెప్పి వెనక్కి పంపుతుండడం గమనార్హం.

నా పేరు ఖాదర్‌వలీ. మాది మాధవరం. ఇంటి వద్ద కాలువపై రాయి పెడుతుండగా ప్రమాదవశాత్తు పడడంతో కాలికి తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వస్తే పారిశుద్ధ్య సిబ్బందేగాయానికి కట్టుకట్టి కడపకు వెళ్లమన్నారు.

నా పేరు రాజేంద్ర. మాది సుండుపల్లి మండలం బెస్తపల్లి. తలకు గాయం కావడంతో ఆసుపత్రికి వస్తే సిబ్బంది కట్టుకట్టి కడపకు వెళ్లమని పంపించేశారు. కనీసం మందులు కూడా ఇవ్వ లేదు. కడపకు వెళ్లే పరిస్థితి లేక వైద్యుని కోసం వేచి ఉండాల్సి వచ్చింది.మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం

ఆసుపత్రిలో వసతుల కల్పన, సమస్యలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లాం. అత్యవసర పరిస్థితుల్లోనే రోగులను రెఫర్ చేస్తున్నాం.

# పల్నాడు జిల్లా వార్తలు

## ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానేపనుల కోసం ప్రజలు కార్యాలయాలకు వచ్చేపరిస్థితికల్పించకూడదువాట్సాప్ గవర్నెన్స్ వినియోగిత పెరగాలి

### వర్క్‌ఫ్రం హెూం ఉద్యోగాల కల్పన వేగవంతం చేయాలి

### -ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు






అమరావతిమే5 (వి.ఎన్. కె .వార్త)పజ్రలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండకూడదని, ప్రభుత్వ సేవలన్నీ పౌరులకు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కార్యకలాపాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే ప్రజలు ప్రభుత్వం నుంచి అన్ని సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ గురించి ప్రజల్లో అవగాహన పెంచేలా విస్తృతంగా దీని గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం అన్ని సేవలు కూడా ప్రజలు ఎలాంటి అవరోధాలు లేకుండా ఆన్‌లైన్‌లో పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ కూడా ఈ దిశగా తమ కార్యకలాపాలను మెరుగుపరచుకోవాలన్నారు. డేటా లేక్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. డ్రోన్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు కల్పించాలని, ప్రజలు డ్రోన్ సేవలు విరివిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రోన్‌ల ద్వారా ఎన్ని యూస్ కేసెస్ అందించగలమనేది ప్రజలకు వివరించి వారు ఆయా సేవలు పొందగలిగే ఏర్పాట్లు చేయాలన్నారు. యూస్ కేసెస్ అందించే సంస్థలు, ప్రభుత్వ విభాగాలతో ఒక వర్క్‌షాపు పెట్టి ప్రభుత్వ శాఖలు, అధికారులకు కూడా దీనిపైన అవగాహన పెరిగేలా చేయాలని సూచించారు. దోమల నివారణకు పురపాలక శాఖ, ప్రజారోగ్య శాఖలు డ్రోన్‌లను ఎక్కువగా వినియోగించాలని సీఎం ఆయా శాఖల అధికారులకు సూచించారు. వర్క్‌ఫ్రం హెూం కార్యక్రమం కూడా వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీన్ని నిరంతరం ప్రమోట్ చేస్తూ ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. రాబోయేమూడుసంవత్సరంలో ఎన్ని ఉద్యోగాలు అందుబాటులోకి రాగలవు, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించగలం, వారికి ఎలాంటి నైపుణ్యాలు అవసరమనేదానిపై సమగ్ర కసరత్తు చేయాలన్నారు. అవసరమైతే ఒక కన్సల్టెన్సీ కూడా నియమించుకోవాలని సూచించారు. వర్క్‌ఫ్రం హెూం చేయడానికి అందుబాటులో ఉన్న మానవ వనరులకు నైపుణ శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఆర్టీజీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని మాట్లాడుతూ డేటా లేక్ పనులు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 273 రకాల సేవలు అందిస్తున్నామని, జూన్ 12వ తేదీలోపు 370 నుంచి 380 సేవలను అందిస్తామని చెప్పారు. ఆర్టీజీఎస్‌లో అవేర్ హబ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను అధ్యయనం చేసి సేవలు అందజేస్తామని తెలిపారు. పిడుగులు, వర్షాలు, ఉష్ణోగ్రత, ఎండలు తదితర వాతావరణ పరిస్థితులు ఆయా ప్రాంతాల్లో ఎలాఉన్నాయోఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. పిడుగుల గురించి ఒక గంట ముందే పౌరుల మొబైల్ ఫోన్లకు ఐవీఆర్ఎస్ వెళ్లేలా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించుకోబోతున్నట్లు చెప్పారు. పౌరులు ఫోన్ ఎత్తగానే ఏఐ ఆధారిత ఐవీఆర్ఎస్ హెచ్చరిక వారికి వెళుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎం కార్యదర్శులు ముద్దాడ రవిచంద్ర, పీఎస్ ప్రద్యుమ్న, సమాచారశాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రెవెన్యూ శాఖ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.

# నేడుసాయంత్రంలోగా రైతులకు పరిహారం

### అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం పిడుగుపడి మృతి చెందిన వారికీ సాయంరైతుల నుంచి ధాన్యంకొనుగోలుచేయాలి...కొనడంలేదనే మాట రాకూడదువిపత్తుల సమయంలో అధికారులు మానవత్వంతో వ్యవహరించా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు

**జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్...మరో రెండు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని సూచన2,224 హెక్టార్లలో వరి, 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టంప్రాథమిక నివేదిక అందించిన అధికారులులి**



అమరావతి(వి.ఎన్. కె.వార్త)అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు రేపు సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సీఎంకు కలెక్టర్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుమాట్లాడుతూ..రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పిడుగుల పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగాసచివాలయాల్లోని సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాల్లో పరిస్థితులను బట్టి కిందిస్థాయి అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 2,224 హెక్టార్లలో వరిపంట నష్టంఅకాల వర్షాలతో రాష్ట్రంలో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ మేరకు ప్రాథమిక అంచనాల నివేదికను సీఎంకు అందజేశారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. నంద్యాల జిల్లాలో 641 హెక్టార్లలో, కాకినాడ జిల్లాలో 530 హెక్టార్లలో, సత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని అధికారులు వివరించారు. **138 హెక్టార్లలలో ఉద్యాన పంటలకు నష్టం**

అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న హార్టికల్చర్ పంటల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. అరటి, బొప్పాయి, మామిడి, తదితర ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ఎక్కువగా అరటి, మామిడి పంటలకు నష్ట వాటిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లోఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు.ధాన్యం కొనలేదనే మాట రాకూడదురబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కూడా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ....రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రావాల్సిన పంటకంటే అదనంగా వస్తే అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారుఅధికారులు మాణవీయ కోణంతో పనిచేయాలివిపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు యంత్రాంగం మాణవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలన్నారు. గతంలో హుద్ హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన తీరును ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. జిల్లా కలెక్టర్లందరూదీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగావినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్టనివారణఅంతసమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలీకాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలనుపర్యవేక్షించాలన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులకు అభినందనలిఅకాల వర్షాలకు ఆయా జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను తక్షణం పునరుద్ధరించడంలో కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు.

# హిందూపురం నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తాను

**స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ**

**బడుగులకు, అల్ప సంఖ్య వర్గాలకు తెలుగుదేశం ప్రభుత్వం అగ్ర తాంబూలం ఇస్తూనే ఉన్నది**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్**

**హిందూపురం పట్టణంలో 237 ఇంటి పట్టాలకు పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరిగింది.**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**







హిందూపురం, మే 5:(వి.ఎన్. కె.వార్త/హిందూపూర్ నియోజకవర్గంలో సోమవారం నాడు స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ తో కలిసి పలు అభివృద్ధి కార్య్రకమాల్లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రెవిన్యూ శాఖ,ఆధ్వర్యంలోహిందూపురంలోని మున్సిపాలిటీ పరిధిలో కొట్టునూరు గ్రామం కొల్లకుంట కాలనీలో 237 ఇంటి పట్టాలకు పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లోముఖ్య అతిథిగా, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, శ్రీమతి వసుంధర, స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ టీడీపీ...అటువంటి టీడీపీకి బడుగు, బలహీన వర్గాల నియోజకవర్గమైన హిందూపురం ఎల్లప్పుడూ అండగా ఉందన్న మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో వెయ్యి కోట్ల రూపాయాల విలువైన ఇళ్ల స్థలాల స్వాధీన పత్రాలను 3 వేల మందికి పంపిణీ చేశారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకునే ప్రభుత్వం మాది. సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. వచ్చే నెల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలు చేయబోతున్నాం. అమరావతి నిర్మాణానికి ప్రధాని మోదీ అశీస్సులు మెండుగా ఉన్నాయి. అమరావతితోపాటు రాజధాని కలుపుతూ జరిగే అన్ని రహదారుల నిర్మాణం అన్ని త్వరగా జరగాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి నా వంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నారు. 237 ఇంటి పట్టాల కు %Possession% సర్టిఫికెట్ పంపిణి చేయడం జరిగిందిప్రభుత్వం మంజూరు చేసిన పట్టాల కు సర్వ హక్కులు కల్పించాలనే ఉద్దేశ్యం తో హిందుపుర్ పట్టణం kotnuru% గ్రామం కొల్లకుంట కాలని లో %position% ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారుఈ సర్టిఫికెట్ తో మీరు బ్యాంకు ల ద్వారా లోన్ తీసుకొని జీవనోపాధి కోసం మగ్గాలు ఏర్పాటు చేసుకోవడం లేదా వేరే స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన సంవత్సరం లోపే %NREGS% నిధులు సుమారు 50 కోట్ల రూపాయల తో ప్రతి గ్రామానికి తారు రోడ్డు. సౌకర్యం, %CC% రహదారులు, డ్రైనేజీ లు ఏర్పాటు చేసాము.మున్సిపాలిటి లో 38 వార్డులలో %CC% రహదారులు, డ్రైనేజ్ లు ఏర్పాటు చేయడానికి %CM% తో మాట్లాడి 92.5 కోట్ల రూపాయలు మంజూరు చేయడం. జరిగింది. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. హిందూపురం పట్టణం లో తాగునీటి సమస్య శాశ్వత. పరిస్కారం కోసం అంతర్గత పైప్ లైన్ నిర్మాణం కోసం 136 కోట్ల తో ప్రతిపాదనలు పంపించాం, ఈ నిధులు కూడాత్వరలో మంజూరు 53 పనులు ప్రారంభం చేస్తామని తెలిపారు సభా ముఖంగా తెలియచేస్తున్నాము.

వినాయక నిమజ్జనం చేసి గుడ్డంకోనేరుమరమ్మాతులకు %AHUDA% నుండి 1 కోటి యాభై లక్షల రూపాయలు మంజూరు చేయడంజరిగింది %Handlooms and Textiles% మరియు జిల్లా %Skill Development% వారి అద్వర్యం లో మహిళ లకు ఉపాది కల్పించాలని, వారికి స్వయం ఉపాధి కలిగించడానికి. వారు ఆర్థికంగా ముందడుగు వేయడానికి ప్రభుత్వం 60 మంది మహిళలకు ఉచితంగా 60 రోజులు శిక్షణ ఇచ్చి, విలువైన కుట్టు మెషిన్ లను పంపిణీ చేస్తుంది.ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం చాలా. కార్యక్రమాలు అమలు. చేస్తుంది, మహిళా సంఘాలకు విరివిగా %loans% మంజూరు చేస్తూ ఆర్థికంగా, సామజికంగా ఎదగడానికి %BC welfare% వారి ఆధ్వర్యంలో హిందూపురం నియోజకవర్గం లో సుమారు 2000 మందికి టైలరింగ్ లో 3 నెలలు శిక్షణ ఇచ్చి కుట్టు మెషిన్ లను అందించడం జరుగుతుంది.నియోజకవర్గం మొత్తం 20 కేంద్రాలు గుర్తించము, ఇప్పటికే 5 కేంద్రాలలో శిక్షణ కార్యక్రమాలుజరుగుతున్నాయి తెలిపారు . అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు 237 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయుచున్నాము. తర్వాత ఈ పత్రాలను రిజిస్ట్రేషన్చేయించుకోవాలని, పొదుపు, మెప్మా మహిళా సంఘాలు రుణం కొరకు ఎలాంటిపద్ధతులుఅవలంబిస్తున్నారు. అలాంటి పద్ధతుల్లోని రుణం కొరకు ఆన్లైన్ నందు నమోదు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో టేకులోడు, తుమ్మ కుంట ప్రాంతాలలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇక్కడే ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అనంతరం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అంతకు మునుపు 9 మందికి పట్టాలు పంపిణీ చేశారు, రాధమ్మ, లక్ష్మీదేవి, పద్మ, వనజ మంజుల, జయమ్మ, దేవరాజులు, ఇతరులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్,మున్సిపల్ చైర్మన్ %D E% రమేశ్ పి డి హౌసింగ్ మరియు స్పెషల్ ఆఫీసర్,హిందూపూర్ శ్రీ వెంకటనారాయణ మున్సిపల్ కమిషనర్ శ్రీ సంఘం శ్రీనివాసులు వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్శ్రీ మల్లికార్జున్ గౌడ్ . స్థానిక మొదటి వార్డ్ %TDP% పార్టీ చంద్ర శేఖర్ సత్యసాయి జిల్లా %TDP% పార్టీ అధ్యక్షులు శ్రీ %ఎ% అంజినప్ప . జిల్లా %TDP% పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు శ్రీ శివశంకర్ న్యాయవాదిఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి %ఖ% పరిమళ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్శ్రీ ఎమ్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

# పేద రోగుల పెన్నిధి



అనకాపల్లి : వ్యాధి నిర్ధారణ అయితే వైద్యం చేయడం సులభం. దీనికి ల్యాబ్‌లో పరీక్షలు అవసరం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల రక్త, మూత్ర పరీక్షలు చేయడానికి వీలు లేకపోవడంతో పేద రోగులకు ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వ హయాంలో జిల్లా ఆసుపత్రుల్లో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ను నెలకొల్పాలని నిర్ణయించారు.

జిల్లా ఆసుపత్రిలో జనరల్ ల్యాబ్, మైక్రోబయాలజీ, ఐసీటీసీ, పీపీటీసీటీ, సీబీనాట్ ల్యాబ్‌ల్లో పరీక్షలు చేస్తున్నారు. దీంటో పాటు క్యాన్సర్ పరీక్షలు చేస్తున్నారు. జనరల్ ల్యాబ్‌లో ఇటీవల సీబీసీ ఫుల్లీ ఆటోమెటిక్ మిషన్ అందుబాటులోకొచ్చింది. ఒకేసారి 100 నమూనాలను ఇందులో పరీక్ష చేయొచ్చు. రోజుకు 600 నుంచి 800 రకాల పరీక్షలను చేస్తున్నారు. సెమీ ఆటోమెటిక్ సీబీసీ మిషన్ ఇదివరకు ఉండేది. ఇప్పుడు ఫుల్లీ ఆటోమెటిక్ మిషన్‌ను అందుబాటులోకి తెచ్చారు. థైరాయిడ్ పరికరంతో పరీక్షలు చేస్తున్నారు.

**మైక్రోబయాలజీలో..** జనరల్ ల్యాబ్‌లో మూత్ర, రక్తపరీక్షలు కలిపి 63 వరకు జరుగుతున్నా యి. మైక్రోబయాలజీకి సంబంధించి 10 పరీక్షలు చేస్తున్నారు. గుండెకు సంబంధించి ట్రాఫిక్ఐ, ట్రాఫినటీ పరీక్షలతో పాటు థైరాయిడ్ పరీక్ష చేస్తున్నారు. హెచ్‌బీఏఐసీలో మూడునెలలకు సంబంధించి రోగి శరీరంలో చక్కెరకు సంబంధించిన పరీక్ష ఇక్కడ జరగడం లేదు. ఇది బయట చేయించుకోవాల్సి వస్తోంది. 'జిల్లా ఆసుపత్రిలో ఇంటిగ్రెటెడ్ ల్యాబ్‌ను పెట్టాలని ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయించారు. దీంట్లో భాగంగా అనకాపల్లి ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు చేసే ల్యాబ్ అందుబాటులోకి రానుంద'ని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చెప్పారు.

# నట్టేట ముంచిన నాసిరకం నార



ముదిగుబ్బ: మిరపలో ఓ వైపు తెగుళ్లు వ్యాపించి నష్టం కలిగిస్తుంటే.. మరోవైపు వ్యాపారులు విక్రయించే నాసిరకం విత్తనాలతో తీవ్రంగా నష్టపోతున్నారు. ముదిగుబ్బ మండలంలో మిరప సాగు చేసిన రైతులు దిగుబడి సక్రమంగా రాకపోగా కాయ రంగు మారడంతో లోపం ఉన్నట్లు గుర్తించారు. నార విక్రయించిన నర్సరీ యజమానిని ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వకపోవడంతో మోసపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఆశలతో రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టి సాగుచేస్తే చివరికి దిగుబడి లేక ఆశలు అడియాశలయ్యాయి. ఆరుగాలం కష్టపడే రైతన్నలకు నాసిరకం విత్తనాలు శాపంగా మారడంతో నష్టాల్లో కూరుకుపోతున్నారు.

ధర్మవరం నియోజకవర్గంలో అధికారుల లెక్కల ప్రకారం మిరప పంట 65 ఎకరాల్లో సాగైంది. ముదిగుబ్బ మండలంలో ప్రధానంగా సంకేపల్లి, గాండ్లవారిపల్లి గ్రామాల్లో సాగు చేసిన మిరప కాయలు పసుపు రంగులోకి మారడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. సంకేపల్లికి చెందిన పుల్లయ్య నార్పల మండలంలోని అనంతపురం రోడ్డులో ఉన్న ఓ నర్సరీలో ఆర్‌షాట్‌వన్ రకానికి చెందిన ఒక్కో మొక్క రూ.1తో 38 వేల మొక్కలు కొనుగోలు చేశారు. గత జనవరిలో ఒక ఎకరా విస్తీర్ణంలో మిరప సాగుచేయగా 70 రోజులకు కోతకొచ్చింది. కాయ చిన్నసైజు రావడంతోపాటు సగానికిపైగా పసుపు రంగులోకి మారాయి. మార్కెట్‌కు తరలించినా ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో పారబోశాడు. రూ.లక్షలు పెట్టుబడి పెడితే రూ.20వేలు మాత్రమే వచ్చిందని ఆవేదన చెందారు. నాసిరకం నార కొనుగోలు చేసి మోసపోయిన రైతులు చాలామంది ఉన్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు.

**జోరుగా విక్రయాలు..**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మిరప నాసిరకం విత్తనాలు, నార విక్రయాల జోరు పెరిగింది. ప్రధానంగా అనంతపురం, నార్పల, ముదిగుబ్బ, బత్తలపల్లి, తనకల్లు, నల్లచెరువు, పులివెందుల నర్సరీల నుంచి కొనుగోలు చేసిన మొక్కల్లో నాసిరకం ఎక్కువగా ఉంటున్నాయి. మొలకలు సక్రమంగా రాకపోవడం, పూత దశలో ఎండిపోవడం, కాయ చిన్నసైజు రావడం, దిగుబడి లేకపోవడంతో రైతులు నష్టాల పాలవుతున్నారు. విత్తనాలు విక్రయించే దుకాణాలు, నర్సరీ యజమానులు నిబంధనలు పాటించడం లేదు.

**మోసపోయాం..– శివప్రసాద్, గాండ్లవారిపల్లి**

ఒక ఎకరాలో రూ.లక్షల పెట్టుబడి పెట్టి మిరప పంట సాగు చేశా. కోతకొచ్చే సమయానికి కాయలు పసుపు రంగులోకి మారడంతో మార్కెట్‌లో అమ్ముడుపోవడం లేదు. నర్సరీ యజమానికి అడిగితే సమాధానం ఇవ్వలేదు. అధికారులు నాసిరకం నార అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలి.

**రసీదులు తప్పనిసరి– అమరేశ్వరి, ఉద్యానశాఖ అధికారిణి**

నర్సరీల్లో మొక్కలు కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలి. అవి ఉంటే నష్టపోయిన వారికి పరిహారం అందించేందుకు వీలుంటుంది. నాసిరకం నార విక్రయించే నర్సరీలను గుర్తించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం.

# ఖాళీ జాగాయేగా.. కాజేద్దాం!



కడప : దక్షిణాన కేసీ కాలువ...ఉత్తరాన పాతకడప చెరువు, తూర్పున మత్స్యశాఖకు చెందిన భూమి, పడమరన నీటిమునక ప్రాంతం ...ఈ నాలుగు దిక్కుల మధ్యన గల భూమి మాదేనని కొందరు పెద్దలు మట్టితో చదును పనులు చేశారు. 1927లో ఈ భూమిలోని కొంత భాగాన్ని అక్షరాల రూ.48లకు, 1942లో మరికొంత భాగాన్ని అక్షరాలా రూ.830లకు క్రయవిక్రయాలు జరిగినట్లు పత్రాలను సిద్ధం చేశారు. నిన్నటివరకు చెరువులా కనిపించిన భూమిని చదును చేయడానికి టిప్పర్లతో వందల ట్రిప్పుల మట్టిని పోశారు. యంత్రాలతో భూమిని చదునుచేయడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కబ్జా చేస్తున్నారని పాతకడప చెరువు నీటి సంఘం నాయకులు, రైతులు గుర్తించి అడ్డుకున్నారు. తహసీల్దారుతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చదును పనులు చేస్తున్న వాహనాలను అధికారులు తహసీల్దారు కార్యాలయానికి తరలించారు.

**మత్స్యశాఖ అమ్ముడుపోయిందా?**

పాత కడప చెరువుగా రైతులు పేర్కొంటున్న భూమిలోకి వాహనాలు వెళ్లడానికి ఎలాంటి మార్గం లేకపోగా, భారీ వాహనాలు వెళ్లడానికి మత్స్యశాఖాధికారులు దారి చూపించారు! దేవుని కడప రోడ్డులోని మత్స్యశాఖ కార్యాలయంలోకి ప్రైవేటు వాహనాలను అనుమతించరు. అలాంటిది టిప్పర్లు, జేసీబీలు వెళుతుంటే ఆ శాఖ అధికారులు ఏం చేస్తున్నట్టు ? ఆ శాఖకు చెందిన అధికారులను కొనేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్కడ భూమిని పూర్తిగా చదును చేసి ప్లాట్లుగా మారిస్తే అక్కడకు రాకపోకలు సాగించడానికి కూడా ఈ దారిని ఇచ్చేస్తారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారులకు కనిపించలేదా?**

కేసీ కాలువ–పాతకడప చెరువు మధ్య గల ఈ భూమిలో గత పది పది రోజులుగా మట్టితో చదును పనులు చేస్తుంటే నీటిపారుదల, రెవెన్యూ శాఖలతోపాటు కడప నగరపాలక సంస్థ అధికారులు ఎందుకు ఊరుకున్నారు ? కేసీ కాలువకు పక్కన బండ్లబాటతోపాటు కొంత బఫర్ జోన్ ఉంది. దీనిని సైతం మట్టితో పూడ్చేస్తున్నా కేసీ కాలువ అధికారులు ఎందుకు ఇటువైపు చూడలేదు? కడప నగరపాలక సంస్థ పరిధిలోని అతిపెద్ద జలవనరు వద్ద ప్లాట్లు వేయడానికి సన్నాహాలు చేస్తుంటే నగరపాలక సంస్థ ప్రణాళిక విభాగం ఏం చేస్తున్నట్లు ? ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో అప్పటి నగర నాయకులకు అత్యంత సన్నిహితులైనవారు చెరువును కబ్జా చేసి ప్లాట్లు వేశారన్న అరోపణలున్నాయి. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రణాళిక విభాగం అధికారులు పరిశీలించి నిషేధిత లేఅవుట్ జాబితాలో చేర్చారు. దీనికి కొనసాగింపుగా తాజాగా పాతపత్రాల పేరుతో పాత కడప చెరువు ప్రాంతంలో మట్టితో చదును పనులు చేయడం కలకలం రేపుతోంది.

**పంటలు సాగు చేయొచ్చు గానీ... –** నిమ్మకాయల నారాయణరెడ్డి, పాతకడప చెరువు నీటి సంఘం అధ్యక్షుడుపాత కడప చెరువు విస్తీర్ణం 465 ఎకరాలు. గత ఐదేళ్లుగా ఈ విస్తీర్ణంలోని భూమిలో లేఅవుట్ వేయడం, ప్లాట్లు ఏర్పాటు చేయడం, ఇళ్లు కట్టడం చేస్తున్నారు. కేసీ కాలువకు పాతకడప చెరువుకు మధ్య పట్టా భూమి ఎవరిదైనా ఉన్నా ఆ భూమిలో పంటలు సాగు చేసుకోవాలే తప్ప నివాస ప్రాంతాలుగా మార్చకూడదు. పాతకడప చెరువు పరీవాహక ప్రాంతాన్ని నివాస స్థలాలుగా మారుస్తున్న వైనంపై పూర్తి స్థాయిలో విచారణ చేయించాలని అధికారులను కోరుతున్నాం. సమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం.

# పోలీసు శాఖలో ప్రక్షాళన

చిత్తూరు : జిల్లాలో భారీగా పోలీసుల బదిలీలు జరిగాయి. పుంగనూరు మండలం కృష్ణాపురంలో తెదేపా కార్యకర్త రామకృష్ణ హత్యపై పలమనేరు ఎమ్మెల్యే పోలీసు శాఖపై తీవ్ర స్థాయిలో మండిపడిన విషయం విదితమే. అన్ని పోలీస్‌స్టేషన్‌లలో వైకాపాకు ఒత్తాసు పలికే పోలీసులే విధులు నిర్వహిస్తున్నారని.. ప్రతి విషయాన్ని పార్టీకి చేరవేస్తున్నారని, వారి ద్వారా అక్రమ వ్యాపారాలన్నీ సాగుతున్నాయని ఆరోపించారు. ఇలా పోలీసు శాఖపై ఒక్కసారిగా ఆరోపణలు రావడంతో ఎస్పీ అప్రమత్తమయ్యారు. బదిలీ ప్రక్రియ ప్రారంభించారు. 45 మంది ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుళ్లు, 219 కానిస్టేబుళ్లను బదిలీ చేశారు. పుంగనూరు నియోజకవర్గం పరిధిలో పనిచేసే వారే సుమారు 25 మంది ఉన్నారు. అందులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు కూడా ఉన్నారు.

**అసంతృప్తి సెగలు** పోలీసు శాఖపై విమర్శలు వస్తుండడంతో ఎస్పీ బదిలీల ప్రక్రియ ప్రారంభించినా.. అందులోనూ విమర్శలు మూటగట్టుకుంటున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని అడగకుండా బదిలీ చేసినా పర్వాలేదు కాని.. ఎలాంటి ఆరోపణలు లేని వారిని కూడా అడగకుండా బదిలీ చేయడంతో పోలీసు శాఖలోనే అసంతృప్తి సెగలు వస్తున్నాయి. 4–5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరిని బదిలీ చేయాల్సి ఉంది. దీని కోసం ఒక్కొక్కరి నుంచి మూడు ఆప్షన్‌లు తీసుకుని బదిలీ చేస్తుంటారు. 219 మందిని బదిలీ చేయాల్సి ఉండగా.. రాత్రే అందరి బదిలీలు పూర్తి చేశారు. 219 మందికి ఎలాంటి కౌన్సెలింగ్ లేదు. **ఉనికి చాటుకోవడానికేనా?** 'పోలీసు శాఖలో ఎవరి మాట వినను. రాజకీయ నాయకుల సిఫార్సులొస్తే తిప్పికొడతా..' అని చెప్పిన ఎస్పీ విమర్శలు మూటగట్టుకున్న అనంతరం శాంతించారు. మొదట్లో సీఐలు, ఎస్సైలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకుని.. జూద స్థావరాలు, లాటరీ వ్యాపారాలు, మద్యం అక్రమ రవాణా, ఇతర అక్రమ వ్యాపారాలపై ఆకస్మిక దాడులు చేశారు. రాజకీయ నాయకులు ఒత్తిడి తెచ్చినా మొండిగానే వ్యవహరించారు. అయితే ఏం జరిగిందో ఏమో కానీ ఒక్క సారిగా ప్రత్యేక బృందాల దాడులు ఆగిపోయాయి. అక్రమ వ్యాపారాలన్నీ ఒకొక్కటిగా ప్రారంభమయ్యాయి. ప్రస్తుత బదిలీలు కూడా తన ఉనికి చాటుకోవడానికే అని పలువురు పేర్కొంటున్నారు.

# భూముల్లో తీగలు.. ఉండవిక బాధలు

గురుద్వారా : విపత్తుల సమయంలో విద్యుత్తు వ్యవస్థ చిన్నాభిన్నమై సరఫరాకు అంతరాయం ఏర్పడటమే గాక ఏపీఈపీడీసీఎ ల్‌కు తీవ్ర ఆస్తినష్టం వాటిల్లుతోంది. ఈ సమస్య అధిగమించేలా భూగర్భ విద్యుత్తు తీగల వ్యవస్థ ఏర్పాటుకు ప్రపంచ బ్యాంకు నిధులతో రూపకల్పన చేశారు. తొలి విడతగా నగరంలో ఇదివరకు రూ.800 కోట్లతో జోన్–1 పరిధిలో వన్‌టౌన్ మొదలుకొని రుషికొండ వరకు సముద్రతీర ప్రాంతంలో పనులు చేశారు. పలు కారణాల రీత్యా కొన్నేళ్లుగా పనులు నిలిపివేశారు. ప్రస్తుతం ఆర్‌డీఎస్ఎస్(రీవేంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం) కింద రెండో విడత పనులు పునఃప్రారం భించారు. వీటికోసం రూ.973.44 కోట్లు కేటాయించారు. జీవీఎంసీ పరిధిలో కూర్మన్నపాలెం నుంచి ఆనందపురం వరకు ఈ పనులు చేపడుతున్నారు. గతంలో ఇంటి నుంచి విద్యుత్తు స్తంభాలకు వెళ్లే తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకి సరఫరా చేసే హెచ్‌టీ తీగలు అంతా కలిపి భూగర్భంలోనే వేశారు. దీనివల్ల ఆర్థికభారం అధికమవ్వడంతో ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో స్వల్ప మార్పులు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి సబ్‌స్టేషన్‌కు సరఫరా అయ్యే 33, 11కేవీ విద్యుత్ తీగలు మాత్రమే భూగర్భంలోకి వెళ్లేలా ప్రణాళిక రూపొందించారు.. 33కేవీకి సంబంధించి రూ.340 కోట్లతో 547 కిలోమీటర్ల వరకు, రూ.633 కోట్లతో 11కేవీ తీగలు 1740 కిలోమీటర్ల వరకు వేస్తున్నారు. ఆటోనగర్‌లో జరుగుతున్న పనులను ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ వెళ్లి పరిశీలించారు. రానున్న రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు.




హైదరాబాద్: బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ ఫ్యామిలీ అమెరికా వెళ్లేందుకు సిద్ధమవుతోంది. వివిధ పనుల మీద వాళ్లు అమెరికా వెళ్లనున్నారు. హిమాన్షు గ్రాడ్యుయేషన్ డే కోసం గులాబీ బాస్ అమెరికా వెళ్లారని తెలుస్తోంది.

ఇందుకోసం కేసీఆర్, తన సతీమణి శోభతో కలిసి ఈ ఏడాది ఫిబ్రవరిలో సికింద్రాబాద్ పాస్ పోర్టు కార్యాలయానికి వెళ్లారు. డిప్లమాట్ పాస్ పోర్టును జనరల్ కేటగిరీకి మార్చుకున్నారు. ఆతర్వాత ఇటీవలే గచ్చిబౌలిలోని అమెరికా కాన్సులేట్ కు వెళ్లి వీసా కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. కేటీఆర్ కుమారుడు హిమాన్షు, కుమార్తె అలేఖ్య ప్రస్తుతం అమెరికాలోనే విద్యాభ్యాసం చేస్తున్నారు. వాళ్లను చూసేందుకు, కొద్ది రోజుల పాటు గడిపేందుకు కేసీఆర్ తన సతీమణి శోభతో కలిసి అమెరికా వెళ్తారని ప్రచారం జరుగుతోంది. అయితే హిమాన్షు గ్రాడ్యుయేషన్ డేకు వెళ్లారని ఓ వైపు ప్రచారం జరుగుతుండగా.. అది సరికాదని హిమాన్షు గ్రాడ్యుయేషన్ పూర్తయ్యేందుకు ఇంకా సమయం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో కేసీఆర్ అమెరికా టూర్ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**22 తర్వాత కేటీఆర్...** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఈ నెల 22వ తేదీ తర్వాత అమెరికా వెళ్లబోతున్నారు. ఇందుకు సంబంధించిన ప్రాసెస్ దాదాపు పూర్తయింది. ఇటీవలే జిమ్ లో వర్కవుట్ చేస్తూ స్వల్పంగా గాయపడ్డ కేటీఆర్ ప్రస్తుతం రెస్టు లో ఉన్నారు. జూన్ 2వ తేదీన అమెరికాలో ప్రవాస తెలంగాణ వాసులు నిర్వహించే రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో ఆయన పాల్గొంటారు.

**16న ఎమ్మెల్సీ కవిత...** ఈ నెల 16న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు వెళ్లనున్నారు. తమ కుమారుని గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి కవిత దంపతులు హాజరుకానున్నారు. విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి ఇవ్వడంతో? ఆమె ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. లిక్కర్ స్కాం కేసులో నిందితురాలిగా ఉన్న కవిత విదేశీ పర్యటన కోసం ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు నుంచి అనుమతి కూడా తీసుకున్నారు.

## కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీని పెంచడమే మోదీ సర్కార్ లక్ష్యం: కిషన్‌రెడ్డి

కాగజ్‌నగర్: కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రూ.3,900 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమానికి కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. “జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 టెక్స్‌టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది. రూ. 6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశాం. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోంది” అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారా? అని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. “ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా? సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం.” అని రేవంత్‌రెడ్డి అన్నారు. సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

## యూరియా అధికంగా వాడి.. పోషించే భూతల్లిని నాశనం చేయొద్దు: మంత్రి తుమ్మల




హైదరాబాద్: వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వికారాబాద్ జిల్లా ధరూర్‌లో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలన్నారు. పురుగు మందులు, యూరియా వాడకం బాగా తగ్గించాలని సూచించారు. యూరియా అధికంగా వాడి.. మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని పేర్కొన్నారు. “ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయి” అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## మే 7న ఆర్టీసీ సమ్మె..హైదరాబాద్‌లో భారీ కవాతు




హైదరాబాద్: ఈ నెల 7న సమ్మెకు పిలుపునిచ్చిన తెలంగాణ ఆర్టీసీ జేఏసీ.. సమ్మె సన్నద్ధతలో భాగంగా భారీ ఎత్తున కార్మికులతో కవాతు నిర్వహిస్తోంది. ఆర్టీసీ కళాభవన్ నుంచి ప్రారంభమైన కవాతు.. బస్ భవన్ వరకు కొనసాగనుంది. తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, విధిలేని పరిస్థితుల్లో సమ్మె నోటీసులు కూడా ఇచ్చామని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. అయినప్పటికి యాజమాన్యం చర్చలకు ఆహ్వానించకపోవడంతో సమ్మె సన్నద్ధతలో భాగంగా కవాతు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికుల కవాతు దృష్ట్యా పోలీసులను భారీగా మోహరించారు.

## మద్యం తాగుతూ ఫుల్ స్పీడ్‌తో రైడ్..

హైదరాబాద్, మే 5: భాగ్యనగరంలో మందు బాబులు రెచ్చిపోతున్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని పోలీసులు ఎన్ని సార్లు చెప్పినప్పటికీ మందుబాబులు తమ పందాను వీడటం లేదు. మరింతగా రెచ్చిపోయి మద్యం తాగి రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న పరిస్థితి. ఎప్పటికప్పుడు పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేసిన వారిని పట్టుకోవడం.. చలానా వేయడం.. అవసరమైతే శిక్ష వేయడం కూడా జరుగుతోంది. అయినప్పటికీ మేం ఇంతే అన్నట్లుగా మందు బాబులు పెట్రేగిపోతున్నారు. పోలీసులు ఉంటారన్న భయం లేకుండా మందు తాగేసి విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్నారు. వీరి వల్ల ప్రజలు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. మద్యం సేవించి వాహనం నడపడమే కాకుండా రోడ్డు ప్రమాదాలకు కూడా వీరు కారకులుగా నిలుస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. మద్యం సేవిస్తూ యదేచ్ఛగా వాహనాన్ని నడిపాడు ఓ వ్యక్తి. ఇతగాడికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ ఏం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం. టోలీచౌకి ఫ్లై ఓవర్‌పై ఓ వ్యక్తి ఫుల్‌గా మద్యం సేవించి హల్‌చల్ చేశాడు. అర్ధరాత్రి 1:45 గంటల ప్రాంతంలో మద్యం సేవిస్తూ యదేచ్ఛగా వాహనాన్ని నడిపాడు ఆ మందుబాబు.కారు నడపడం కూడా మామూలుగా కాదండయో.. అత్యంత వేగంగా వాహనాన్ని నడిపాడు. ఇతగాడు మద్యం సేవిస్తూ వాహనాన్ని నడుపటాన్ని ఓ బైకర్ వీడియో తీశాడు. దాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. ఇలా మద్యం సేవించి అడ్డదిడ్డంగా వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి పట్ల నెటిజన్లు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా చేసి ఎంత మంది ప్రాణాలను బలితీసుకుంటారని మండిపడుతున్నారు.




పహల్గాం ఉగ్రదాడి మృతుడి భార్యను నెట్టింట్లో ట్రోల్ చేస్తున్నారు. దీనిపై జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఆమె సైద్ధాంతిక వ్యక్తీకరణను తప్పుపడుతూ ట్రోల్ చేయడం సరికాదని ఆ ట్రోలింగ్‌ను ఖండించింది.

ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి ఘటనలో మృతి చెందినవారిలో నేవీ అధికారి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఒక వర్గం వారిని టార్గెట్ చేసేలా వ్యాఖ్యలు చేయొద్దంటూ ఆయన సతీమణి హిమాన్షి విజ్ఞప్తి చేశారు. ఇది కొందరు నెటిజన్లకు రుచించలేదు. దాంతో ఆమెను విమర్శిస్తూ ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. ఆమెను ఉద్దేశించి కామెంట్లు చేయడం ఏమాత్రం తగదని, దీనిపై కేంద్రం స్పందించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ తరుణంలోనే మహిళా కమిషన్ నుంచి స్పందన వచ్చింది. “పహల్గాం ఉగ్రదాడిలో ఎన్నో కుటుంబాలకు తీరనిలోటు ఏర్పడింది. లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్‌ను కూడా మతం పేరు అడిగి, ప్రాణాలు తీశారు. ఉగ్రఘటనపై దేశం మొత్తం ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో ఆయన భార్య హిమాన్షి నర్వాల్ వ్యక్తంచేసిన అభిప్రాయంపై సోషల్ మీడియాలో వస్తోన్న విమర్శలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఆమె వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం పూర్తిగా ఖండించదగినది. ఏదైనా కామెంట్ చేసేటప్పుడు మర్యాదగా, రాజ్యాంగ సరిహద్దులకు లోబడి వ్యవహరించాలి. జాతీయ కమిషన్ ప్రతి మహిళ గౌరవాన్ని కాపాడే దిశగా చర్యలు తీసుకునేందుకు కట్టుబడి ఉంది” అని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. హరియాణాకు చెందిన వినయ్–హిమాన్షి వివాహం ఏప్రిల్ 16న జరిగింది. 19న విందు నిర్వహించారు. అనంతరం భార్యను తీసుకొని జమ్మూకశ్మీర్‌కు హనీమూన్‌కు వెళ్లారు. తొలుత హనీమూన్ కోసం యూరప్ వెళ్లాలని నిర్ణయించుకున్న ఈ నవ జంట.. తమ వీసాలు రిజెక్ట్ కావడంతో జమ్మూకశ్మీర్‌కు వచ్చింది. ఉగ్రదాడితో ఆమె కలలన్నీ కల్లలయ్యాయి. పెళ్లై వారం కూడా గడవక ముందే.. తన కళ్ల ముందే జీవచ్ఛవంలా మారిన భర్తను చూసి హతాశురాలైంది. అంత్యక్రియల సమయంలో భర్తకు సెల్యూట్ చేస్తూ ఆమె రోదించిన తీరు ప్రతిఒక్కరిని బాధించింది.




హైదరాబాద్: ఆర్టీసీ సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు మంత్రిని కలిసి తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సమస్యలను వినడానికి సీఎంతో పాటు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమంతో పాటు ప్రయాణికుల సౌకర్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సంస్థ ఇప్పుడిప్పుడే నష్టాల నుంచి కోలుకుంటోందని, సమస్యలు తగ్గుతున్నాయని వివరించారు. ఈ దశలో సమ్మె చేయవద్దని కార్మిక సంఘాల నేతలకు సూచించారు. “సిబ్బంది సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఆర్టీసీని నిర్వీర్యం చేసింది. కొత్తగా ఒక్క బస్సు కొనలేదు.. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. ఉద్యోగుల సీసీఎస్, పీఎఫ్ డబ్బులు వాడుకున్నారు. కాంగ్రెస్ హయాంలో సంస్థ ఉద్యోగులకు బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించాం. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ రూ.1039 కోట్లు చెల్లించాం. సీసీఎస్ బకాయిలు రూ.345 కోట్లు చెల్లించాం. 1500 మందికి కారుణ్య నియామకాలు పూర్తి చేశాం. ఆర్టీసీలో కొత్తగా 3,038 మంది నియామకానికి అనుమతి ఇచ్చాం.” అని పొన్నం ప్రభాకర్ వారికి వివరించారు.

## కాంగ్రెస్‌వి ఓటు బ్యాంకు రాజకీయాలు



నిజామాబాద్: కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటేనని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలు ఒకే కంపెనీకి చెందిన డైరెక్టర్లలాంటి వారని విమర్శలు చేశారు. ఇవాళ(సోమవారం) జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్‌లో పసుపు పరిశ్రమను ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవింద్ మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు కేంద్రంప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. రైతులు సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు ఇస్తామని ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. దేశంలోనే నిజామాబాద్ ప్రాంతంలో ప్రగతిశీల రైతులు ఉన్నారని అన్నారు. ప్రతి పంటపై అవగాహన కలిగి ఉన్నారని చెప్పారు. కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఏర్పడే పరిశ్రమలకు ఇందూరు ప్రాంతం ఎంతో అనుకూలమని తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు లక్ష కోట్ల నిధులు మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణలో ఉన్న పాకిస్తానీయులను వెంటనే పంపించి వేయాలని ప్రభుత్వాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారు. బోధన్ రోహింగ్యాలకు అడ్డాగా మారిందని ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మనదేశానికి జగద్గురువు అని అభివర్ణించారు. వచ్చే 2029 ఎన్నికల్లో ఇందూరు సెగ్మెంట్‌లో బీజేపీకి 70 శాతం ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఏనాడైనా ముస్లింలు బీజేపీకి ఓట్లు వేస్తారా అని ప్రశ్నించారు. హిందూ ప్రాణాలకు లెక్కేలేదని చెప్పారు. తెలంగాణలో పాకిస్తానీయులు ఒక్కరూ కూడా ఉండవద్దని అన్నారు. హిందూ రాష్ట్ర స్థాపనకు ఇందూరు నుంచే పునాది పడుతోందని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

## అవి సాధారణ మరణాలు కావు.. ప్రభుత్వ హత్యలే..




సిద్దిపేట జిల్లా: బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి హరీష్ రావు సోమవారం సిద్ధిపేట మార్కెట్ యార్డ్‌లో పర్యటించారు తడిచిన దాన్యాన్ని పరిశీలించారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిచిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం, పది రోజుల నుంచి కొనుగోలు ప్రక్రియ జరగడం లేదని విమర్శించారు.

**ఐదుగురు రైతులు మృతి..** మార్కెట్లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉన్నాయని, వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని హరీష్ రావు అన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ధాన్యపు కుప్పల మీదనే ప్రాణాలు వదిలారన్నారు. ఇవి సాధారణ మరణాలు కావని, ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి రైతుల మీద లేదని విమర్శించారు. అందాల పోటీలపై సీఎం రివ్యూల మీద రివ్యూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అందాల పోటీలు అన్నం పెడతాయా అని ప్రశ్నించారు. ధాన్యం ఐదు కిలోల తరుగు తీస్తున్నారని.. దీనిపై యాక్షన్ ఏదని అన్నారు. తాలు, తరుగు పేరిట కోతలు పెడుతున్నారని.. ప్రభుత్వం నుంచి రైతులకు ధైర్యం చెప్పే మాటలు రావడం లేదన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఓట్టు పెట్టి మాట తప్పిన ఫలితమేమో ఈ అకాల నష్టం అనిపిస్తుందన్నారు. సీఎం మాట తప్పడం వల్లే ప్రకృతి పగ పట్టినట్లు కనిపిస్తోందన్నారు.

## శ్రీతేజ్‌ను పరామర్శించి అల్లు అరవింద్, బన్నీ వాసు




సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను కిమ్స్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినా సంగతి తెలిసిందే. అక్కడి నుంచి ఏషియన్ ట్రాన్స్‌కేర్ రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించారు. అక్కడ ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న శ్రీతేజ్‌ను సోమవారం ఉదయం నిర్మాత అల్లు అరవింద్, బన్నీ వాసు పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శ్రీతేజ్ హాస్పిటల్‌లో ఉన్నప్పటి నుంచి అతని యోగ క్షేమాలను అల్లు అర్జున్, అల్లు అరవింద్, బన్నీ వాసు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూనే ఉన్నారు. అతని హాస్పిటల్ ఖర్చులతో పాటు, అతని కుటుంబానికి హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, మైత్రీ మూవీస్ నిర్మాతలు నవీన్ ఎర్నేని, యలమంచలి రవిశంకర్‌లు ఆర్థికంగా సహాయం చేసిన సంగతి తెలిసిందే. శ్రీతేజ్ మళ్లీ ఎప్పటిలానే సాధారణ స్థితికి వచ్చి, అందరితో కలిసి స్కూల్‌కు వెళ్లే వరకు, అలాగే భవిష్యత్‌లో అతనికి ఏ అవసరం వచ్చినా అతనికి, అతని ఫ్యామిలీకి అండగా ఉండేందుకు అల్లు అర్జున్ సైతం కమిటై ఉన్నారు.




## నెవ్వర్ బిఫోర్ అనేలా స్టై పాప గ్లామర్ ఎటాక్..

తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ ఐశ్వర్య మెనన్ సోషల్ మీడియాలో మళ్లీ హాట్ టాపిక్ అవుతోంది. తెల్లటి టాప్, షార్ట్ ప్యాంట్‌లో స్టన్నింగ్ లుక్‌తో పోజులిచ్చిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. 'గ్రేస్ ఇన్ ఎవరీ గ్లాన్స్, పీస్ ఇన్ ఎవరీ బ్రీత్' అనే క్యాప్షన్‌తో షేర్ చేసిన ఈ స్టిల్స్‌కి అభిమానుల నుంచి భారీ రెస్పాన్స్ వస్తోంది. ఐశ్వర్య మెనన్ కెరీర్ విషయానికి వస్తే.. 2012లో తమిళ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన ఆమె తరువాత కేవలం గ్లామర్‌కు పరిమితం కాకుండా, ప్రామాణికమైన పాత్రలతోనూ మెప్పిస్తోంది. కన్నడ తెలుగులో నటించి ఆకట్టుకుంది. తెలుగులో ఆమధ్య స్పై, భజే వాయు వేగం వంటి సినిమాలలో మంచి పాత్రలు



చేసింది. అయితే ఆమెకు భారీ మార్కెట్ ఉండకపోయినా, తన సొగసుతో, హావభావాలతో యువతలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తాజాగా షేర్ చేసిన ఫోటోల్లో ఆమె చూపించిన స్టైలింగ్, హేర్‌స్టైల్, ఎక్స్‌ప్రెషన్స్ అన్నీ పర్‌ఫెక్ట్‌గా ఉండటమే కాకుండా, యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. తెల్లటి కాస్ట్యూమ్‌లో ఆమె చూపించిన క్యాషువల్ యెట్ గ్లామరస్ లుక్‌కి వావ్ అంటున్నారు నెటిజన్లు. నేచురల్ లైటింగ్‌లో తీసిన ఈ ఫోటోలు ఐశ్వర్య మెనన్ అందాన్ని మరో లెవెల్‌లో చూపిస్తున్నాయనడం అతిశయోక్తి కాదు. ప్రస్తుతం ఆమె తమిళ, తెలుగు చిత్రాలతో పాటు ఓ వెబ్ సిరీస్ ప్రాజెక్ట్‌లోనూ బిజీగా ఉంది. కొంతకాలంగా సరైన హిట్ లేక పోయినా.. సోషల్ మీడియా పాపులారిటీతో మళ్లీ అవకాశాలు అందుకుంటోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె పోస్ట్ చేసిన ప్రతి ఫోటోకి వేల సంఖ్యలో లైక్స్, కామెంట్లు రావడం గమనించదగ్గ విషయం. ఐశ్వర్య మెనన్ కెరీర్ పుంజుకోవడం కోసం మంచి స్క్రిప్ట్ కోసం ఎదురుచూస్తోంది. ఇక ఫ్యాషన్, ఫోటోషూట్‌లతో యూత్‌ను కట్టిపడేస్తోంది.

## అప్పటికీ ఇప్పటికీ అమ్మడు అదే డిమాండ్..!

వారానికో సినిమా రిలీజ్ అవుతుంది. అందులో నటించేందుకు హీరోయిన్స్ వస్తున్నారు. కానీ వారిలో సక్సెస్ అయ్యే హీరోయిన్స్ మాత్రం చాలా తక్కువ. అలాంటి పరిశ్రమలో తమకంటూ ఒక స్టార్ స్టేటస్ తెచ్చుకుని మెప్పించడం అంటే మామూలు విషయం కాదు. అంతేకాదు ఆ స్టార్ డం ని దశాబ్దాలుగా కొనసాగించడం మరీ కష్టం. అలా స్టార్స్ కి ఏమాత్రం తగ్గని విధంగా తన సత్తా చాటుతూ హీరోయిన్స్ లో చాలా ప్రత్యేకంగా ఉంటుంది కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార. ఓ పక్క కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే మరోపక్క ఫిమేల్ సెంట్రిక్ సినిమాలతో అదరగొట్టేస్తుంది. కోలీవుడ్ లో ఒకదశలో నయనతార సినిమా వస్తుంది అంటే స్టార్ హీరోలు కూడా భయపడే పరిస్థితి వచ్చింది. ఐతే తమిళ్ తో పాటు తెలుగులో కూడా నయనతార సినిమాలు చేస్తూ వచ్చింది. తెలుగులో స్టార్ హీరోలతో నటిస్తూ అదరగొట్టేస్తుంది. ఐతే కొన్నాళ్లుగా తమిళ



సినిమాలకే పరిమితమైంది నయనతార. ఈమధ్యనే బాలీవుడ్ లో కూడా తన మార్క్ చూపించే ప్రయత్నం చేసింది. షారుఖ్ ఖాన్ జవాన్ లో నటించి బీ టౌన్ ఆడియన్స్ ని మెప్పించింది నయనతార. ఇక ఈమధ్యలోనే ఒక తెలుగు సినిమా కోసం నయనతారని కలిశారట మేకర్స్. అనిల్ రావిపూడి డైరెక్షన్ లో చిరంజీవి చేస్తున్న సినిమాలో హీరోయిన్ గా నయన్ ని తీసుకునే ప్లాన్ లో ఉన్నారట. చిరుతో ఆల్రెడీ సైరా నరసింహా రెడ్డి, గాడ్ ఫాదర్ సినిమాల్లో నటించింది నయనతార. ఇప్పుడు అనిల్ తో చేసే సినిమాలో కూడా నయన్ నటిస్తుందని టాక్. ఐతే ఈ సినిమాలో నటించేందుకు గాను అమ్మడు 18 కోట్ల దాకా డిమాండ్ చేస్తుందని తెలుస్తుంది. రెమ్యునరేషన్ విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ అవ్వని నయన్ అంత ఇస్తేనే సినిమా చేస్తానని అంటుందట. ఐతే నయన్ ఉంటే సినిమాకు మంచి బజ్ వస్తుందని ఆమెతో చర్చిస్తున్నారని తెలుస్తుంది. మెగా మూవీలో నయన్ కన్ఫర్మ్ అయితే తప్పకుండా సినిమాకు ప్లస్ అవుతుందని చెప్పొచ్చు. చిరుతో నయనతార నటించడం గురించి త్వరలోనే అఫీషియల్ అప్డేట్ వస్తుంది. ఈ సినిమాను 2026 సంక్రాంతికి రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తో 300 కోట్లు కొట్టిన అనిల్ రావిపూడి డైరెక్షన్ లో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఈ సినిమా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

# అమెరికాలో 'కన్నప్ప' బిగ్ ప్లాన్!




పౌరాణిక నేపథ్యంతో తెరకెక్కిన సినిమాలకు తెలుగు ప్రేక్షకుల్లో ఎప్పుడూ మంచి ఆదరణ ఉంటుంది. ఈసారి అలాంటి ఓ మైథలాజికల్ ఎపిక్‌గా 'కన్నప్ప' మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న 'కన్నప్ప'ను జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం సిద్ధమవుతోంది. ఈ చిత్రాన్ని ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. మోహన్‌బాబు స్వయంగా నిర్మాణ బాధ్యతలు వహించగా, మంచు విష్ణు కథ, స్క్రీన్‌ప్లేను అందించారు. దాదాపు 100 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా విజువల్స్, గ్రాఫిక్స్ పరంగా కొత్త స్థాయిలో ప్రేక్షకులకు అనుభూతి అందించనుంది. ఇక సినిమా ప్రమోషన్ పనులలో కూడా స్పీడ్ పెంచారు. లేటెస్ట్ గా మంచు విష్ణు వేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారం, మొదటి దశ ప్రచార కార్యక్రమాల్ని అమెరికాలో నిర్వహించబోతున్నారు. మే 8 నుంచి అమెరికాలో వరుసగా ఈవెంట్లు, రోడ్ షోలు ప్లాన్ చేశారు. న్యూజెర్సీలో మొదలుపెట్టి, డల్లాస్, లాస్ ఏంజిల్స్ వంటి ప్రధాన నగరాల్లో 'కన్నప్ప' స్పెషల్ ప్రమోషన్స్ జరుగనున్నాయి. అమెరికాలో తెలుగు సినిమాలకు మంచి మార్కెట్ పెరిగిన నేపథ్యంలో, అక్కడ ప్రత్యేకంగా ఫ్యాన్స్‌ని టార్గెట్ చేసే ప్రయత్నం జరుగుతోంది. ఇక మే నెలలో అమెరికాలో ప్రమోషన్ కార్యక్రమాల్ని పూర్తి చేసి, తిరిగి భారత్‌కు వచ్చి, ఇక్కడ దేశవ్యాప్తంగా మిగిలిన ఈవెంట్లు చేయబోతున్నారు. జూన్ 27 విడుదల తేది వరకు నెల రోజుల పాటు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు జరుగనున్నాయి. ముఖ్యంగా భారతీయ ప్రధాన నగరాల్లో, ప్రత్యేకమైన ఈవెంట్లు, మీడియా ఇంటర్వ్యూలు కూడా ప్లాన్ చేస్తున్నారు. విదేశీ ప్రచారానికి మద్దతుగా అక్కడి తెలుగు సంఘాలతో కలిసి కార్యక్రమాలు కూడా నిర్వహించేలా సన్నాహాలు సాగుతున్నాయి. 'కన్నప్ప' సినిమాలో నటీనటుల లిస్టు కూడా భారీగానే ఉంది. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం వంటి టాప్ యాక్టర్స్ కీలక పాత్రలు పోషించారు. అంతేకాదు, ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్, అక్షయ్ కుమార్ వంటి స్టార్ సెలబ్రిటీస్ గెస్ట్ రోల్స్‌లో కనిపించనున్నారు. వీరి హైప్ సినిమాకు భారీ ఓపెనింగ్స్ తీసుకురాబోతోంది. ఇది తెలుగు ఇండస్ట్రీలో విభిన్నమైన స్థాయిలో ప్లాన్ చేసిన పాన్ ఇండియా ఎఫర్ట్ అని చెప్పొచ్చు.

# ఫ్యాక్ట్ చెక్ : శ్రీలీల మూడో దత్త కూతురు కాదు





అందంతో పాటు మంచి మనసున్న హీరోయిన్ శ్రీలీల. ఈమె ఇప్పటికే ఇద్దరు పిల్లలను దత్తత తీసుకున్న విషయం తెల్సిందే. వారి సంరక్షణ బాధ్యతలు చూసుకుంటూ, వారితో ఉన్న ఫోటోలను అప్పుడప్పుడు షేర్ చేస్తూ ఉండే శ్రీలీల ఇటీవల ఒక చిన్న పాపతో ఉన్న ఫోటోను షేర్ చేసింది. ఈ పాప రాకతో తమ ఫ్యామిలీ మరింత పెరిగింది. మా కుటుంబంలోకి కొత్త వ్యక్తి వచ్చింది అంటూ శ్రీలీల సోషల్ మీడియా ద్వారా లవ్ ఈమోజీలను షేర్ చేసి మరీ పోస్ట్ చేసింది. దాంతో చాలా మంది శ్రీలీల మరో పాపను దత్తత తీసుకుంది అనుకున్నారు. పలు మీడియా సంస్థలు కూడా అదే విషయాన్ని ధృవీకరించాయి. ఇండస్ట్రీకి చెందిన వారు కూడా సోషల్ మీడియా ద్వారా శ్రీలీల మూడో దత్త కూతురు అన్నట్లుగా ప్రచారం చేశారు. సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం అంతా ఇంతా కాదు. శ్రీలీల గొప్పతనం గురించి మరోసారి, ఆమె మంచితనం గురించి మరోసారి ప్రముఖంగా చర్చ జరిగింది. శ్రీలీల ఇటీవల షేర్ చేసిన పాప ఫోటోల గురించి ఫ్యాక్ట్ చెక్ చేసిన సమయంలో అసలు విషయం బయటకు వచ్చింది. శ్రీలీల ఇటీవల షేర్ చేసిన ఫోటోలో ఉన్న పాప ఎవరో కాదు తన సోదరి కూతురు. అంతే తప్ప ఆ పాపను శ్రీలీల దత్తత తీసుకోలేదు. తన సోదరి కూతురు రాకతో పిన్నిగా శ్రీలీల చాలా సంతోషంగా ఉందట. అందుకే తమ ఫ్యామిలీ పెరిగింది, మా ఆనందానికి అవధులు లేవు అన్నట్లుగా కాస్త భారమైన, బలమైన పదాలతో శ్రీలీల తన సంతోషంను వ్యక్తం చేసింది. శ్రీలీల ఇప్పటికే ఇద్దరు పిల్లలను దత్తత తీసుకుని వారి బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెల్సిందే. ఇప్పుడు మరో పాపను దత్తత తీసుకోవడం అంటే నిజంగా గొప్ప విషయం అని అంతా అనుకున్నారు. కానీ ఆమె దత్తత తీసుకోలేదు. ఆమె సినిమాలతో చాలా బిజీగా ఉండటం వల్ల ఆమె ఎక్కువ సమయం కేటాయించే పరిస్థితి లేదు. అందుకే ఆమె ఈ సమయంలో దత్తత ఆలోచన చేయక పోవచ్చు. ప్రస్తుతం తన ఆధ్వర్యంలో ఉన్న ఇద్దరు పిల్లలను సాధ్యం అయినంత వరకు ఆనందంగా చూసుకునేందుకు ప్రయత్నింస్తూ ఉంటుంది. శ్రీలీల ఆ ఇద్దరు పిల్లలను దత్తత తీసుకోవడం కూడా చిన్న విషయం ఏమీ కాదు. కోట్ల పారితోషికాలు తీసుకునే వారు చిన్న సాయం చేసేందుకు ముందుకు రారు. అలాంటిది శ్రీలీల ఇద్దరు పిల్లలను దత్తత తీసుకోవడం గొప్ప విషయం. ఇక శ్రీలీల సినిమాల విషయానికి వస్తే పుష్ప 2 సినిమాలో కిస్సిక్ అంటూ ఐటెం సాంగ్ చేయడంతో ఒక్కసారిగా పాన్ ఇండియా రేంజ్ పాపులారిటీని సొంతం చేసుకుంది. దాంతో హిందీ సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. కేవలం హిందీ సినిమా మాత్రమే కాకుండా తమిళ్ సినిమాలోనూ ఈమెకు నటించే అవకాశం దక్కింది. ఇక తెలుగులో ఈమె జోరు కంటిన్యూ అవుతోంది. రవితేజ తో ధమాకా సినిమా తర్వాత మరో సినిమాను చేసేందుకు ఈమె రెడీ అయింది. త్వరలోనే ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. మరో వైపు కన్నడ సినిమా ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఆఫర్‌లను కూడా ఈమె తిరస్కరించకుండా ఓకే చెప్పేందుకు రెడీగా ఉంది. ఒక్క భాషలో అని కాకుండా అన్ని భాషల్లోనూ ఈ అమ్మడు నటిస్తూ దూసుకు పోతుంది.

## ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో

తెలుగు అమ్మాయిలు టాలీవుడ్‌లో హీరోయిన్స్‌గా రాణించడం సాధ్యం కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారు. నిజంగానే తెలుగు మాట్లాడే హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాల్లో నటించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అయితే కొద్ది మంది అమ్మాయిలు మాత్రం ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసి పోకుండా అందంగా కనిపించడంతో పాటు, స్కిన్ షో చేయడం ద్వారా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకుంటారు. ఏపీకి చెందిన డింపుల్ హయతి టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. రవితేజతో కలిసి 'ఖిలాడీ' సినిమాలో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాల్లో నటించిన డింపుల్ తమిళ్ సినిమాల్లోనూ నటించి మెప్పించేందుకు ప్రయత్నించింది. 19 ఏళ్ల వయసులోనే 'గల్ఫ్' అనే సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. 2017లో విడుదల అయిన ఆ సినిమా డింపుల్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. 2019లో ఈమె నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేష్ సినిమాలో చేసిన ఐటెం సాంగ్‌తో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. జర్రా



జర్రా... అంటూ సాగే ఆ పాటకు మంచి రెస్పాన్స్ దక్కింది. దాంతో డింపుల్ హయతి కెరీర్ స్పీడ్ అందుకుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఈమె అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్ సింపుల్ అండ్ గ్లామర్ ఔట్ ఫిట్‌ను ధరించింది. చూపు తిప్పుకోనివ్వకుండా హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అందమైన ఈ ఖిలాడీ బ్యూటీని ఈ ఫోటోల్లో చూస్తూ ఉంటే గుండె జారి గల్లంతవుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో చేస్తున్నా కూడా టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. డీ గ్లామర్ పాత్రలతో పాటు, గ్లామర్ పాత్రలకు రెడీ అంటూ అన్ని రకాలుగా నటించేందుకు సిద్ధ పడే ఈ అమ్మడు ముందు ముందు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తమిళ తండ్రి, తెలుగు తల్లికి 1998లో ఆగస్టు 21న డింపుల్ హయతి జన్మించింది. పుట్టడం ఏపీలో అయినా పెరగడం మాత్రం హైదరాబాద్‌లోనే జరిగింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టడం కోసం కొన్ని జాతకాలు, ఇతర విషయాల ను పరిగణలోకి తీసుకుని తన పేరుకు ముందు హయతిని జత చేసుకుంది. టాలీవుడ్‌లో ఈమెకు చాలా ప్రయత్నాల తర్వాత అవకాశం దక్కింది. మొదటి సినిమా విజయం దక్కించుకోక పోవడంతో ఆఫర్ల కోసం ఎక్కువ రోజులు వెయిట్ చేయాల్సి వచ్చింది. ఐటెం సాంగ్స్‌కి, వెబ్ సిరీస్‌లకు ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్‌గా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాస్త సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తే తమిళనాట ఈ అమ్మడికి వరుస ఆఫర్లు దక్కవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## రష్మిక మందన్న రిప్లైకి అర్థం అదేనా?

వెండితెరపై కొన్ని జంటలకున్న క్రేజ్ మరే జంటకూ ఉండదు. కారణం వారిద్దరి మధ్య కనిపించే కెమిస్ట్రీనే. ఆ కెమిస్ట్రీ కారణంగానే ప్రేక్షకులు హిట్ పెయిర్ మళ్లీ మళ్లీ కలిసి నటిస్తే చూడాలని ముచ్చటపడుతుంటారు. ఇప్పుడు అలాంటి ఓ క్రేజీ జోడీ కలిసి నటించే చూడాలని అభిమానులు, సినీలవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ జోడీ మరెవరో కాదు రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న. వీరిద్దరు కలిసి 'గీత గోవిందం'లో తొలిసారి నటించారు. వీరి కెమిస్ట్రీ వర్కవుట్ కావడంతో సినిమా వంద కోట్ల క్లబ్‌లో చేరి రికార్డు సృష్టించింది. ఇక ఆ తరువాత కలిసి చేసిన మూవీ 'డియర్ కామ్రేడ్'. ఇది కేవలం రష్మిక కోసమే విజయ్ చేసినట్టుగా ఉంటుంది. 'గీత గోవిందం' అంత కాకపోయినా ఆడియన్స్‌ని మాత్రం విశేషంగా ఆకట్టుకుని ఈ జంటకు హిట్ పెయిర్ అనే ముద్ర వేసింది. 2019లో ఈ మూవీ విడుదలైంది. ఆ తరువాత నుంచి వీరిద్దరు కలిసి మరో సినిమాలో నటించలేదు. మళ్లీ ఇన్నేళ్లకు వీరిద్దరు కలిసి నటించబోతున్నారనే వార్తలు తాజాగా వినిపిస్తున్నాయి. తాజాగా మైత్రీ మూవీమేకర్స్ వారు పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రిప్లై



ఇవ్వడంతో ఆ వార్తలు నిజమేనని క్లారిటీ వచ్చేసింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో రూపొందుతున్న 'కింగ్‌డమ్'లో నటిస్తున్న విషయం తెలిసిందే. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమాని ఈ నెల 30న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. దీని తరువాత రాహుల్ సంక్రీత్యన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న పీరియాడిక్ డ్రామాలో నటించనున్నాడు. దీన్ని మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మించబోతున్నారు. ఈ భారీ మూవీ వచ్చే నెల హైదరాబాద్‌లో ప్రారంభం కాబోతోంది. ఇందులో విజయ్‌కి జోడీగా రష్మిక నటించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై నిర్మాణ సంస్థ తాజాగా 'వేచి చూద్దాం' అని అర్థం వచ్చేలా ఓ పోస్ట్ పెట్టింది. దానికి రష్మికను ట్యాగ్ చేసింది. దీనికి రష్మిక రిప్లైగా 'ఓకె' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేసింది. దీంతో చాలా గ్యాప్ తరువాత రౌడీ, రష్మికల జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. రష్మిక ఇదే విషయాన్ని తాజాగా కన్ఫర్మ్ చేసిందని చెబుతున్నారు. ఇదే నిజమైతే మరో సారి క్రేజీ జోడీ స్క్రీన్‌పై సందడి చేయడం ఇక లాంఛనమే.

Printed by Yendluri Srinivasa Rao, Published by Yendluri Srinivasa Rao, Owned by Yendluri Srinivasa Rao, Printed at Sri Kanaka Bhargav Offset Printers, D.No.3-1514/1, Anjaneya Colony, Reddypalem, Guntur -1, Published at D.No. 30-679, Opp. Keerthi Deluxe, Enugupalem Road, Vinukonda, Guntur Dist., Cell:94407 29604, Editor: Yendluri Srinivasa Rao, RNI Registration No.: APBIL/2018/76841